సంపుటము – X
నెం. 4

7 డిశంబరు, 1995
గురువారము,
(శక సం. 1917,
మార్గశిర – 16.)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
అధికార నివేదిక
విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము ..	329
2.	ప్రశ్నలు–వాగ్రూపు సమాధానములు ..	341
3.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము–1) ..	420
4.	జీరో అవర్ ..	390
5.	రూలు–304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయము: ప్రయివేటు వైద్య కాళాశాలలను ప్రారంభించుటను గూర్చి ..	375
6.	ముఖ్యమంత్రిగారి ప్రకటనలు:– ..	413
	1) ఫల్సీపోలియో ఇమ్యునైజేషను కార్యక్రమాన్ని అమలు పరచు విషయంపై.	
	2) మహిళలకు రిజర్వేషను కల్పించు విషయంపై.	414
7.	సభాసమక్షంలో ఉంచిన పత్రములు ..	418
8.	ప్రభుత్వ బిల్లులు:	
	1. 1995, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (రెండవ సవరణ) బిల్లు: (ప్రతిపాదించబడినది) ..	419

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రాణలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1995.

ఆంధ్రప్రదేశ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉపసభాపతి	:	శ్రీ మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి శ్రీ ఎం. రాజయ్య శ్రీమతి వై. సీతాదేవి శ్రీ జి. అప్పల సూర్యనారాయణ శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేషన్
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి శ్రీ ఎన్. స్నేలాస్
ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు శ్రీ ఎస్.డి. కమలాకర్ శ్రీ బి.వి. శర్మ శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ కె. తుల్జానందసింగ్ శ్రీ అహమద్ అతావుల్లా శ్రీమతి టి. అంజనిబాయి శ్రీ టి.వి. సత్యనారాయణ శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ శ్రీ ఎన్. సువర్ణరాజు శ్రీ ఖాజామొయినుద్దీన్ శ్రీ ఆర్. భాస్కరన్ శ్రీ ఖైకూర్ రెహమాన్ అన్సారి శ్రీ ఆర్. అంజయ్య
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ వి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఐదవ సమావేశము : నాల్గవ రోజు)

గురువారము, డిశంబరు 7, 1995.

సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు):- అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు అసెంబ్లీ సమావేశం ముగిసేముందు చౌకధర దుకాణాలను క్యాన్సిల్ చేసి మహిళలకు ఇవ్వడం గురించి...

Mr. Speaker:- I have received notice of one Adjournment Motion from Sri P. Janardhan Reddy and others regading "Failure of the Government to protect the interests of the existing fair price shop dealers due to recent decision of the Government in alloting all fair price shops dealership to ladies" It has been disallowed.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఘుమారు 39,000 మంది ఉన్నారు. దాని గురించి చర్చించాలి. ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేస్తే ఎలా?

Mr. Speaker:- If you want to discuss, bring the same in another form. I will allow it and we will have a discussion on that. Please resume your seats now.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఇంకా ఏ ఫారంలో రమ్మంటారు?

Mr. Speaker:- That is after Question Hour. Please allow me to take up the Question Hour first. After Question Hour you can raise it.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఇదంత ఎలక్షన్స్ కోసం నాటకం అడడం· నిన్న ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద డిస్కషన్‌కి అలౌ చేయండి· ఇప్పుడు అలౌ చేయండి·

Mr. Speaker:- Please let me take up the Question Hour First.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు వేరే ఫారంలో రండి, అప్పుడు తప్పకుండా డిస్కషన్‌కి ఎలౌ చేస్తాను·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– 4 రోజులలో ఒక్కటి కూడా షార్ట్ డిస్కషన్‌కి రాలేదు·

(ఇంటర్‌ప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నౌ క్వశ్చన్ అవర్, క్వశ్చన్ నం· 1474, మినిస్టర్ ఫర్ ఎండోమెంట్స్··

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– నేను ఒక్క నిమిషం సజెషన్ ఇస్తాను·

Mr. Speaker:- Today we have to cover a lengthy Agenda. So, we are not supposed to waste time. Please take your seats. Three Short Discussions are there to be covered in addition to already existing 304s. This is the Agenda decided by all of you. So, please co-operate with the Chair to transact the business.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు· షుమారు 38,990 రేషన్ షాప్స్ ఉన్నాయి· అవన్నీ ఎగ్జిస్టింగ్ వారందరినీ తీసివేసి మహిళలకు ఇస్తామన్నారు· ముఖ్యమంత్రి రాజ్యాంగపరంగా తప్పుడు నిర్ణయాలు చేస్తున్నారు· ఓట్ల కోసం చేస్తున్నారు· ఇది తప్పు పద్ధతి· ఇందులో వచ్చేవి వారికి ఇవ్వేమనండి··· కాని···

Mr. Speaker:- As far as the House is concerned, you can bring in any form you like. I will allow it and we will certainly have a discussion on that.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- వేరే ఫారంలో రమ్మంటే ఏమిటి? దాదాపు 39,000 మంది డీలర్‌షిప్ తీసివేస్తే వారి బ్రతుకు ఎలా? వారి కుటుంబాలకు అన్యాయం చేస్తే ఎలా? ఇప్పుడు డీలర్‌షిప్ ఉన్నవారికి ఇవ్వమనండి·

(అంతరాయం)

Mr. Speaker:- Please resume your seats.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు ఇవ్వమని చెప్పారు· ఇదేమీ కొత్త పద్ధతి కాదు· ఇప్పుడు ఉన్నవారిని తీసివేస్తే ఎలా?

(అంతరాయం)

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- నేను ఫ్లోర్ లీడర్స్‌కి మనవిచేయదలచాను· మన అసెంబ్లీ రూల్స్ వినమనండి· మనందరం కూడా ఈ శాసనసభ రూల్స్ ప్రకారం···

(అంతరాయం)

శాసనసభలో అడ్జర్న్‌మెంట్ మోషన్ చాలా అరుదయిన సందర్భాలలో మనము వినియోగించుకోవాలి· ఆ హుందాతనాన్ని కాపాడుకోవాలి· ప్రతీదానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే ఎలా?

(అంతరాయం)

Mr. Speaker:- Today we have got a very lengthy Agenda. Lot of important things are going to be discussed. Yesterday and day before yesterday we had not transacted any business. Today we have to cover many discussions. So, please resume your seats. You can raise the same fater the Question Hour.

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్ష, తమ ద్వారా ఒక సబ్‌మిషన్· వీరు రెయిజ్ చేసిన సబ్జక్ట్ అత్యంత ప్రభావమయినది· ముఖ్యమంత్రి ఒక పెద్ద పాలసీ స్టేట్‌మెంట్ చేశారు· ఇప్పుడు ఇంకా ఏదో చేస్తామని చెబుతున్నారు· దాదాపు 39,000 మంది నిరుద్యోగులుగా అయ్యే పరిస్థితి ఏర్పడింది· దానికి సిన్న ఏదో హామి ఇచ్చారు·

వారి కుటుంబంలోని అడవారికి ఇస్తామని అన్నారు· ఇది ముఖ్యమయిన అంశం· Therefore, my submission to the Hon'ble House through you is. you told that you are taking it up after Question Hour. క్వశ్చన్ అవర్ తరువాతఅని అన్నారు· This is an important issue and it has to be discussed. ఇప్పుడు అడవారు బయటకు వెళ్లి డి·డి·లు కట్టాలి· ప్రాక్టికల్‌గా ప్రాబ్లమ్·

Your Civil Supplies people and Revenue People will not deliver the goods on the same day. The dealers have to wait at the headquarters for one or two days. బహుశా ఇది అందరికీ తెలిసే ఉంటుంది· వారు ప్రయాణాలు చేయవలసి వస్తుంది· ఎన్నో పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుంది· డి·డి· కట్టడమనేదేకాకుండా మిగతావి ఆలోచన చేయాలి· కాబట్టి ఈ ఇష్యూని క్వశ్చన్ అవర్ తరువాత వెంటనే తీసుకోండి·

Mr. Speaker:- This can be discussed after Question Hour.

శ్రీ ఏ· నాగేశ్వరరావు:- నా ఒక్క పాయింట్ ఏమిటంటే క్వశ్చన్ అవర్ తీసుకోవాలి· దీనిని ఎలా చేయాలి·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- దీనిని డిస్‌కస్ చేయాలి·

(అంతరాయం)

Mr. Speaker:- After Question Hour I will permit you to raise it. Now, you please resume your seat.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నెక్కకల్):- క్వశ్చన్ అవర్ తరువాత డిస్‌కషన్‌కి పెట్టండి·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- ఫ్లోర్ లీడర్స్ అందరూ చెబుతున్నాకూడా వినకుండా ఉంటే ఎలా? మొన్న మీ ఇంటి మీద ఎటాక్ అయితే అందరము చెప్పాము· ఇప్పుడు ఇలా చేస్తే ఎలా?

(అంతరాయం)

Mr. Speaker:- After Question Hour, I will allow discussion. Please resume your seat.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– క్వశ్చన్ అవర్ తరువాత వెంటనే తీసుకోండి·

Mr. Speaker:- We have to take up three Short Discussions. This item also I will allow it for short discussion.

8·40 ఉ· శ్రీ కె· బాపిరాజు (అత్తిలి):– క్వశ్చన్ అవర్ అయిన తరువాత వెంటనే ఈ ఇష్యూ తీసుకుంటారు గదా?

మిస్టర్ స్పీకర్:– ఈ ఇష్యూను ఈ రోజే తీసుకుంటాను· దయచేసి కూర్చోండి·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఇది ముఖ్యమైన ఇష్యూ సర్· క్వశ్చన్ అవర్‌ను పక్కకు పెట్టి చర్చ చేయండి·

(ఇంటర్‌ప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఈ రోజే తీసుకుంటాను· దయచేసి కూర్చోండి· I will take it up today itself. Please take your seat. I request the Members to have confidence in the Chair.

శ్రీ ఎం· కోదండ రెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, ఈ 5 రోజులు అత్యవసరమైన విషయాల మీద మేము అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము· తమరు ప్రతి దానిని రేపటికి, రేపటికి, క్వశ్చన్ అవర్ తరువాత అని అంటున్నారు· నిన్న ఇ·టి·వి· విషయంలో కూడా మేము వాయిదా తీర్మానం ఇచ్చాము· వాస్తవంగా నిన్ననే చర్చించుకోవాలి· దాని విషయం పెండింగ్‌లో వున్నది· మరొక రూపకంగా రమ్మన్నారు· 304 క్రింద ఇచ్చాము· అది చర్చకు రానే రాలేదు· షార్ట్ డిస్కషన్స్ డ్రింకింగ్ వాటర్, ప్రజల వద్దకు పరిపాలన మరియు పవర్ వున్నది· రేపు సమావేశాలకు ఆఖరు రోజు· ఇప్పుడు ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ· దాదాపు 40 వేల మంది రోడ్డు మీద పడతారు· ముఖ్యమంత్రిగారి ప్రకటనలో రెండు అర్థాలు వున్నాయి·

(అంతరాయం)

Mr. Speaker:- Please try to understand. What you have decided the same was posted in the Agenda of today.

శ్రీ ఎం· కోదండరెడ్డి:– ఆ ప్రకటనలో నిగూఢమైన అర్థం వున్నది· ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ· 40 వేల మంది రోడ్డు మీద పడతారు· క్వశ్చన్ అవర్ అయిన వెంటనే ఈ ఇష్యూను టేకప్ చేస్తామనే మాట

Mr. Speaker:- Let us not waste the time. I will assure you that the subject will be discussed today itself. Have confidence in the Chair. Please resume your seat.

శ్రీ ఎం· కోదండరెడ్డి:- తమరు మా రెస్పూకు రాకపోతే ఎలా?

Mr. Speaker:- That is what I am assuring. I will see to it that it will be discussed today itself. Please take your seat.

శ్రీ సివిచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- గౌరవనీయ కోదండరెడ్డిగారు ఇప్పుడు శాసన స సభలో క్వశ్చన్ అవర్‌లో ఈ విధంగా పట్టు పట్టకూడదు· అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎవ్వరమయినా ఇవ్వవచ్చు· చౌక ధరల దుకాణాలకు సంబంధించిన అంశం మీద ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టమైన ప్రకటన చేశారని మా అందరితోబాటు వాళ్ళందరు కూడా ధన్యవాదాలు తెలిపారు· చౌక ధరల దుకాణాలు మహిళలకు ఇచ్చే సందర్భంలో సివిల్ సప్లయి డిపార్టమెంట నుంచి జరిగే దాడుల మీద ప్రికాషన్స్ తీసుకోవాలి, వాళ్ళు జైలుకు వెళ్ళకుండా చూడాలని ధన్యవాదాలు తెలిపిన తరువాత తెలుగుదేశం పార్టీ నుంచే అభ్యంతరం వచ్చింది· రెండవది ఆ కుటుంబాలకు సంబంధించిన మహిళలకే ఇవ్వండి అంటే ముఖ్యమంత్రిగారు ఔను అన్నారు· ఇక దాని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమిటి? అందరం ఇప్పుకున్నాము· It is a very important issue. We can meet the Hon'ble Chief Minister and discuss about this matter. నేను కోదండరెడ్డిగారిని గౌరవ ప్రదంగా అడుగుతున్నాను· అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే ఏమిటి? దేని కోసం అడ్జర్న్‌మెంట్ మోషన్?

Why should there be Adjournment Motion on this? It is agreed and known thing.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, my submission to the Hone'ble Chair is....

(Interruptions)

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- ఇది అత్యవసరమైన విషయం· దీనిని ఇప్పుడే బేకప్ చేయాలి· విద్యాసాగరరావుగారు ఒప్పుకున్నాము అని అంటున్నారు· ఎవరు ఇప్పుకున్నారు? ఎవరు ధన్యవాదాలు చెప్పారు? ఇది ప్రాముఖ్యత గల విషయం·

Mr. Speaker:- I request all the Members to take their seats. I am not allowing any one.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, my submission to the Hon'ble Chair is, If I would be given permission, I want to go on record.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా···

(Interruptions)

శ్రీ పి· అశోకగజపతి రాజు:- నేను చెప్పడానికి కూడా కొంచెము అవకాశం యివ్వండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- వారు అభ్యంతరం పెడుతున్నారు· నేను జనార్ధన రెడ్డిగారికి మనవిచేస్తున్నాను· ఇందులో చిక్కు ఏమీ లేదు· ఎవరు ఒప్పుకున్నారు, ఎవరు ధన్యవాదాలు చెప్పారని జనార్ధన్ రెడ్డిగారు ప్రశ్నిస్తున్నారు తమరు రికార్డులు పరిశీలించండి·

(అంతరాయం)

Mr. Speaker:- Please save time. I request all the Members to take their seats.

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):- మేము 304 ఇచ్చాము సర్·

Mr. Speaker:- Please resume your seats.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker Sir, there are rules, procedures and conventions to discuss as to how a Government is functioning. Through you, I want to submit the same to the Hon'ble Members of the House, cutting across the party lines. Sir, an Adjournment Motion is placed in our rules for specific purpose i.e., to discuss the most important and urgent matters. But if issues are raised like this and discussion starts, the House would naturally go into pandemonium and the entire exercise would serve no purpose.

Sir, that rule is just like an army. Just because we have any army, we do not declare war on everybody. It must be used very sparingly, Myself and the Hon'ble Member are Members of this House, from 1978, and he is aware of it. In fact, on two Adjournment Motions were discussed on the Floor of this House. It is used so sparingly. Unfortunately, in the recent past, everybody is giving two or three Adjournment Motion. Notice every day. What I mean to say is, this Government will not go back and will answer everything. The Government is here to implement its policies. If you feel that anything is wrong, please tell us. We may agree or disagree with you. We are entitled to do that. I request all the Hon'ble Members to co-operate withus in running the Government.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు మాట్లాడుటకు ప్రయత్నించారు.)

Mr. Speaker:- I am assuring you that today itself I will allow discussion on this subject. I, therefore, request all the Members to resume their seats.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి అశోకగజపతిరాజు గారి సలహాలు విద్యాసాగరరావుగారి సలహాలు తీసుకుని నడవాలని లేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే ఏమిటనేది కోదండరెడ్డిగారికి కానీ, కాంగ్రెస్ పార్టీ వారికి గానీ తెలుసు. అందుచేతనే ప్రజలు మమ్ములను ఎలెక్ట్ చేసి పంపిస్తున్నారు. మొన్న తమరి ఇంటిపైన జరిగిన ఇన్సిడెంట్ విషయంలో మా అంతట మేమే మొదట అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. అది తమరు ఎలా చేశారు. మేము ఇచ్చేది తప్పు అయితే తమరు ఎలా చేసే వారు కాదు. చౌక ధరల దుకాణాల విషయంలో మా పార్టీ తరపున ఒప్పుకుని ముఖ్యమంత్రిగారిని అభినందించామని విద్యాసాగరరావుగారు చెప్పడం జరిగింది. నిన్న ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ పూర్తిగా మిస్‌లీడింగ్‌గా ఉంది.

Mr. Speaker:- Please do not go into the subject.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- వినండి సర్. స్త్రీలకు చౌక ధరల దుకాణాలు ఇస్తాము అన్నారు. మా సభ్యుడు నాగేందర్‌గారు క్రొత్తగా శాసన సభకు ఎన్నిక అయ్యారు. అతనికి...

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా····

(ఇంటర్‌ప్షన్స్)

Mr. Speaker:- Please resume your seats.

(Interruptions)

Mr. Speaker:- I am not allowing anything. I request all the Members to take their seats.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఉన్న షాపులు మహిళలకు ఇస్తున్నారంటే కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో వున్నప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని వారు ఇంప్లిమెంట్ చేస్తున్నందుకు అభినందిస్తున్నామని చెప్పడం జరిగింది కానీ ఆయనను క్రొత్తగా అభినందించడం లేదు· ఇది చాలా ప్రాముఖ్యత గల విషయం· సుమారు 40 వేల మంది చౌక ధరల దుకాణాల డీలర్స్ వున్నారు· ఇప్పుడున్న వాళ్లను తీసి వేసి మరల క్రొత్తగా మహిళలకు ఇస్తాము అంటున్నారు· అలాగాకుండా మహిళలకు యివ్వాలనే పాలసీ తీసుకున్నప్పుడు ఇప్పుడు పురుషులు నడుపుతున్న చౌక ధరల దుకాణాలను వారి భార్యల పేరు మీదనో, అక్క చెల్లెండ్ల పేరు మీదనో ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– దయచేసి సబ్జక్ట్‌లోకి వెళ్లవద్దు·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఇది చాలా ముఖ్యమైన విషయం సర్· ముఖ్యమంత్రిగారు చదివేది ఒకటి, చెప్పేది ఒకటి· రాష్ట్రమంతా తిరుగుతూ వాగ్దానాలు చేస్తూ వున్నారు·

Mr. Speaker:- I am not allowing.

8·50 ఉ· శ్రీ ఎన్· వంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను మిస్‌లీడ్ చేయడం లేదు· నిన్న అందరు దీనిని సపోర్టు చేశారు· అప్రిషియేట్ చేశారు·

(అంతరాయం)

శ్రీ డి· నాగేందర్:– ఆ కుటుంబంలోని మహిళలకు యివ్వమని అంటున్నాము·

Mr. Speaker:- Please resume your seat. The Chief Minister is on his legs.

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- నేను ఎవ్వరినీ మిస్‌లీడ్ చేయడం లేదు· నేను రాష్ట్రం మొత్తం పర్యటించినప్పుడు పాలసీ క్రింద ఈ విషయం చెప్పాను· ఇక్కడ హైదరాబాద్‌లో చెప్పడం కాదు· రికార్డు కూడా వున్నది· పేపర్ కూడా తిరగేయండి· మొత్తం చౌక ధరల దుకాణాలను మహిళలకు ఇస్తున్నామని పాలసీ స్టేట్‌మెంట ఇచ్చానని, కూడా రాష్ట్రం మొత్తం పర్యటించినప్పుడు చెప్పానని తెలియజేస్తున్నాను· కాబట్టి వారు దయచేసి ఆ వర్డ్‌ను విత్‌డ్రా చేసుకోవాలి· దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను· అది మా పాలసీ· తెలుగుదేశం పార్టీ పాలసీ క్రింద రాష్ట్రి మొత్తం తిరిగినప్పుడు అన్ని చౌక ధరల దుకాణాలు మహిళలకు ఇస్తున్నామని చెప్పాను· ఇంకా కొన్ని పాలసీ డెసిషన్స్ ఎనౌన్స్ చేయబోతున్నాను· అది మా పాలసీ క్రింద తీసుకున్నాము· వారికి డిఫరెన్స్ అఫ్ ఒపీనియన్ వుంటే చెప్పవచ్చు కానీ ఇది మిస్‌లీడ్ చేశారని చెప్పడం మంచిది కాదు· నిన్న ఇదే హౌస్‌లో అందరు సభ్యులు అప్రిషియేట్ చేశారు, బాగుందన్నారు· మొత్తం రికార్డు చూడండి· నేను పేర్లు చెప్పవలసిన అవసరం లేదు· అందరు ఇక్కడ బాగుందని చెప్పి రాత్రి మరల అభిప్రాయం మార్చుకుని, తెల్లవారిన తరువాత వచ్చి మేము మిస్‌లీడ్ చేశామని చెప్పడం కూడా కరెక్ట్ కాదు· ఇది మంచి పద్ధతి కాదు· వాస్తవాలు చెప్పాలి· మీకు వేరు, వేరు అభిప్రాయాలు వుంటే విభేదించవచ్చు· మీ వ్యూస్ చెప్పండి·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- హౌస్‌ను అడ్జర్న్ చేయండి· రికార్డులు చూడండి· ముఖ్యమంత్రిగారు మిస్‌లీడ్ చేస్తున్నారు· మేము అప్రిషియేట్ చేశామని చెప్పి తప్పుతోవ పట్టిస్తున్నాయి· ప్రజలను కూడా తప్పుతోవ పట్టిస్తున్నారు·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:- స్పీకర్ సర్, రికార్డులు చూడండి·

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రి లేచి నిలబడి మాట్లాడుతున్నప్పుడు డిస్టర్బ్ చేయడం మంచి పద్ధతి కాదు· రాజేశ్వరరావుగారు మాట్లాడండి·

శ్రీ సిహెచ్· రాజేశ్వర రావు (సిరిసిల్ల):- స్పీకర్ సర్, వాస్తవం ఏమిటో తెలిస్తే మనం అనవసర చర్చను కానీ, అవాయిడబుల్ చర్చను కానీ తొలగించుకోవచ్చు· గౌరవనీయ ముఖ్యమంత్రిగారు మొత్తం రాష్ట్రి వ్యాప్తంగా చౌక ధరల దుకాణాలను మహిళలకే ఇస్తామనే పాలసీని ప్రకటించారు· అందరు అభినందించారు· ఎవరి పరిమితులలో వారు నిస్సందేహంగా అభినందించాము·

(అధికార పక్షం నుంచి చప్పట్లు)

ఇప్పటికి కూడా అభినందనీయమే· ఏమీ మార్పు లేదు· కానీ నిన్న ఒక సందేహాన్ని నేను వెలిబుచ్చాను· దయచేసి ముఖ్యమంత్రిగారు గమనించి తమ సమాధానంలో క్లారిఫికేషన్ అని చెబుతారేమో అనుకున్నాము· కానీ వారు చెప్పక దానిని వదిలిపెట్టారు· బహుశ వారు అర్థం చేసుకున్నారో లేక తరువాత చెబుదామనుకున్నారో తెలియదు· వేలాది దుకాణాలు ఇప్పటికే పురుషుల చేతులలో వున్నాయి· వాళ్ళు అర్హత గల వాళ్లే సుమా· అనర్హులు వుంటే ఇప్పటికయినా మార్చుకోవచ్చు·

మిస్టర్ స్పీకర్:– రాజేశ్వర రావుగారు····

శ్రీ సిపెచ్· రాజేశ్వర రావు:– దయచేసి అపవద్దు· వినండి· తమరేమో సబ్జక్ట్ వద్దు అంటున్నారు· సబ్జక్ట్‌లోకి ముఖ్యమంత్రిగారు వెళ్లరు·

మిస్టర్ స్పీకర్:– ఆయన పాలసీ ఎనౌన్స్ చేశారు అని చెప్పాను·

శ్రీ సిపెచ్· రాజేశ్వర రావు:– నేను వారినే క్లారిఫై చేయమన్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అదే కుటుంబంలోని మహిళలకు యివ్వమని చెప్పాము·

శ్రీ సిపెచ్· రాజేశ్వర రావు:– దయచేసి ముఖ్యమంత్రిగారు వినాలి· ఇదే ఉపాధి మీద ఆధారపడిన పురుషులు వున్నప్పుడు వారిని తొలగించడం వలన నిరుద్యోగ సమస్య పెరుగుతుంది కాబట్టి అలా చేయకుండా ఆ కుటుంబంలోనే అర్హత కలిగిన మహిళలకు యివ్వండని, దానిని స్పష్టీకరణ చేయమని కోరాము· దాని గురించి వారి పాలసీని చెప్పమనండి· ఒక వేళ వాళ్లందరిని తొలగించినట్లయితే క్రొత్తగా నిరుద్యోగ సమస్య వస్తుంది కాబట్టి దానిపైన వివరణ యివ్వండి· మేము మా అభిప్రాయాలను సందర్భం వచ్చినప్పుడు చెబుతాము·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వారు చర్చ చేస్తామంటే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు· తమరు పర్మిషన్ ఇస్తే నేను సమాధానం చెబుతాను· లేదు క్వశ్చన్ అవర్‌ను పక్కకు పెట్టి దీనిని టేకప్ చేస్తామన్నా నాకు అభ్యంతరం లేదు· నేను మా పాలసీని క్లియర్‌గా చెబుతున్నాను· దాని మీద వారి అభిప్రాయాలను చెప్పమనండి· వీలయితే చేస్తాను, లేకపోతే లేదు·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– నిన్న మేము హర్షామోదాలు తెలుపుతూ ఈ విషయం చెప్పాము· ఎందుకంటే ఈ 40 వేల మందిని తొలగించి పంచాయతీ పెట్టుకునే దానికన్నా అదే కుటుంబంలో అర్హత గల మహిళలు వుంటే వారికి యివ్వండని మేము కూడా తెలియజేయడం జరిగింది· దాని మీద ముఖ్యమంత్రిగారు ఏమీ చెప్పలేదు· దీనితో అంగీకరించారనే అభిప్రాయం కలిగింది· కాదని కానీ, అవునని కానీ చెప్పలేదు· షార్ట్ డిస్కషన్ పెట్టండి· సమస్య తీరిపోతుంది·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ తరువాత ఎలా చేస్తాను·

9·00 | శ్రీ ఎం· కోదండ రెడ్డి:– అధ్యక్షా, ఒక్క మాట· ఇంతకు ముందు అందరూ
ఉ· | మాట్లాడినదేమంటే – మరీ ప్రత్యేకంగా విద్యాసాగర రావుగారు మాట్లాడుతూ అభియోగం చేశారు· రికార్డు చూడండి· గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ ఏమన్నారంటే మహిళలకు ఇవ్వడం మేము అభినందిస్తున్నాము అన్నారు·

Mr. Speaker:- Please save time. Already half an hour is over.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· కోదండ రెడ్డి:– మా మీద వారు అభియోగం చేశారు· రికార్డుకి రాకపోతే ఎట్లా?

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, డిస్కషన్ ఎలవ్ చేశారా?

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు కాదు·

శ్రీ ఎం· కోదండ రెడ్డి:– మహిళలకు ఇవ్వడాన్ని మేము అభినందిస్తున్నాము· ఈ పాలసీ విజయభాస్కర రెడ్డిగారు ఉన్నప్పుడే తీసుకున్నారు· మనకు 40 వేల రేషన్ షాప్స్ ఉన్నాయి·

మిస్టర్ స్పీకర్:– డిస్కషన్ వస్తుంది· దానిలో చెప్పండి·

శ్రీ ఎం· కోదండ రెడ్డి:– ఇక నుంచి ఇచ్చేవి స్త్రీలకు ఇస్తారా? గతంలో ఉన్నవాటిని కూడా ఇస్తారా? ముఖ్యమంత్రిగారి ప్రకటన విషయంలో మొదటే చెప్పారు· బయట కూడా దానిని చెప్పారు·

మిస్టర్ స్పీకర్:– డిస్కషన్ టైంలో చెప్పండి·

శ్రీ ఎం· కోదండ రెడ్డి:– మా మీద అభియోగం చెయ్యడం సమంజసం కాదు· వాయిదా తీర్మానం గురించి అన్నారు· విద్యాసాగరరావుగారి కంటే మాకు ఎక్కువ తెలుసు· వాయిదా తీర్మానం ఎప్పుడు తీసుకోవాలి, దానిలో లోతుపాతులేమిటి మొదల్నెన వాటిలో వారికంటే ఎక్కువగా మాకు తెలుసు· మాటమాటకి వాయిదా తీర్మానాలిచ్చి సభను ఇబ్బంది పెట్టే తత్వం మాది కాదు·

మిస్టర్ స్పీకర్:- తరువాత మాట్లాడవచ్చు· క్వశ్చన్ అవర్ లూట్ అవుతున్నారు· అల్‌రెడీ 30 నిమిషాలు అయింది· క్వశ్చన్ అవర్‌కి వెడదాము·

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- మాకు అవకాశం ఇవ్వండి·

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Mr. Speaker:- We have already lost half an hour. Please save time. There is lot of business to be transacted. I will only allow half an hour discussion after Question Hour.

(Interruptions)

It is already 9-00 A.M. In addition to 304s, we have three more Short Discussions. All these have to be completed today.

Now Question No. 1474.

ప్రశ్నలు - వాగ్రూపు సమాధానములు

సింహాచలం దేవస్థానపు వ్యవసాయ భూముల అక్రమ ఆక్రమణ

31-

*1474 - సర్వశ్రీ పి· నాగేశ్వరరావు, ఎం· అంజనేయులు (పెందుర్తి), జి·వెంకయ్య (అల్లూరు), పి· రామయ్య (సిడమోలు), కె· రాములు (ఇబ్రాహింపట్నం), ఎన్· రాఘవ రెడ్డి, ఎన్· నరసింహారెడ్డి (నల్గొండ):- దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సింహాచలం దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములను అక్రమంగా ఆక్రమించి, సాగు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆక్రమించబడిన భూమి విస్తీర్ణం ఎంత;

(ఇ) ఆక్రమణదారులను తొలగించడానికి ఇంతవరకు తీసుకొన్న చర్యలేమి?

దేవాదాయ శాఖమంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణ:- (అ) (ఆ) లేదండీ. అయితే, సింహాచలంలోని శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంకు చెందినటువంటి మొత్తం 2210 ఎకరాల 4 సెంట్ల వ్యవసాయ భూములు 489 మంది అనుభోగంలో వున్నాయి. ఈ వ్యక్తులు ఎస్టేట్లు రద్దు చట్టానికి ముందు విజయనగరం మహారాజులు ఈ భూములను తమకు కౌలుకు ఇచ్చారన్న కారణంగా అనుభోగ హక్కులను క్లెయిం చేస్తున్నారు.

(ఇ) 1956, ఆంధ్రప్రదేశ్ ఇనాం రద్దు చట్టాన్ని ప్రవేశ పెట్టిన తరువాత, ఎస్టేట్ల క్రింద వున్న భూములను ఇనాందారుకు ఇవ్వాలి. ఈ కేసులో దేవస్థానం ఇనాందారుగా వుంది. ఇది భారీ విస్తీర్ణంతో కూడుకొనివున్న ప్రాంతంగా వున్నందున, సరిహద్దులను నిర్ణయించడంగాని, పట్టాదారు దేవస్థానం పేరిట పట్టాలు ఇవ్వడం గానీ జరుగలేదు. పట్టాలను ఇస్తే తప్ప, భూమి స్వాధీనాన్ని కలిగివున్న వ్యక్తులపై చర్య తీసుకోవడానికి వీలుపడదు. ఈ భూమి సర్వేను చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, సర్వే, సెటిల్‌మెంట్లు, భూమి రికార్డులు డైరెక్టరుకు దేవాదాయ కమీషనరు లేఖ వ్రాశారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ ఎం. అంజనేయులు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వాస్తవానికి చాలా దూరంగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. నామినల్ రేటు మీద ఎకరానికి రు. 1 నుంచి రు. 10 వరకు కూడా 10 సంవత్సరాలకు , 20 సంవత్సరాలకు, చివరకు 99 సంవత్సరాలకు కూడా దేవస్థానం వారు కొందరికి కౌలుకి ఇచ్చారా లేదా? ఇది క్లారిఫై చేస్తే బాగుంటుంది. రెండవ విషయం దేవస్థానం వారు మాకే ఇంకా రెవిన్యూ రాలేదు. అంటున్నారు. వ్యవసాయం చేసుకుంటారని కొన్ని భూములను లీజుకి ఇచ్చారు దేవస్థానం వారు. ఇనాందార్లు కొందరు వాటిని కమర్షియల్ పర్పస్ కోసం అని సినిమా హాల్స్, దుకాణాలు కట్టి, వాటిని ఉపయోగించుకుంటున్నారా, లేదా? వ్యవసాయేతర భూములు కూడా సింహాచలం దేవస్థానం క్రింద ఉన్నాయి. వాటిని ప్లాట్స్ వేసుకుని అమ్ముతున్నారు. ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందా, లేదా? ఆక్రమణకు గూర్చిన ఈ స్థలాలు మాకు సెటిల్‌మెంట్ కాలేదు. అంటున్నారు. వాటిలో ఇళ్లు కట్టారా? లేదా? సుమారు వేల సంఖ్యల్లో ఇళ్ల నిర్మాణం జరిగిందా లేదా? రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి, సింహాచలం దెవస్థానానికి మధ్య ఎంత భూమి విస్తీర్ణానికి సంబంధించి కేసులు ఉన్నాయి? ఇది గోదాలో లాలుచీ కుస్తీలాగా జరుగుతోంది. వీరు పోట్లాడుకుంటూ ఉంటారు. మా భూమి, మా భూమి అని పోట్లాడుకుంటూ ఉంటే థర్డ్ పార్టీ వారు....

మిస్టర్ స్పీకర్:- పార్ట్ ఆఫ్ క్వొశ్చన్ అడగండి.

శ్రీ పి· నాగేశ్వర రావు:– అధ్యక్షా, వారు క్వశ్చన్ అడుగుతున్నారు· ఎంతో స్పష్టంగా అడుగుతున్నారు· మీరు కూడా స్పందిస్తారనుకున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఎర్లియర్ క్వశ్చన్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి· ఇప్పుడు డిస్కషన్ ప్రారంభించబోతున్నారు·

శ్రీ ఎం· అంజనేయులు:– కాదండీ· థర్డ్ పార్టీ అనుభవిస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందా, లేదా? వివరకు సొసైటీకి ఇళ్లు నిర్మించుకోడానికి ఇచ్చిందా లేదా? ఇంకా పట్టాలు కాలేదంటున్నారు· కొన్ని సొసైటీలకు గృహ నిర్మాణానికి అనుమతి ఇచ్చారా లేదా? ఎంత భూమి ఈ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల మద్దతుతో ఆక్రమణకు గురి అవుతోంది? ఎంత భూమి రెవెన్యూ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు కలసి లాలూచి పడి కబ్జా చేయించారు? వివరాలు చెప్పాలి·

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:– అధ్యక్షా, కౌలుకి ఇచ్చారన్నారు· వారు అడిగే ప్రశ్న నాకు తెలుసు· అప్పల నరసింహంగారు 1964లో 3 ఎకరాలు ఆక్షన్‌లో వాడారు· రు· 10 కే ఆక్షన్‌లో పాడుకున్నారు·

శ్రీ ఎం· అంజనేయులు:– నేను వారిని గురించి అడగలేదు·

మిస్టర్ స్పీకర్:– మీరు అడగకపోయినా మంత్రిగారు చెబుతున్నారు·

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:– 1964లో తీసుకోవడం జరిగింది· 1978 వరకు సక్రమంగానే రెంట్ చెల్లించారు· తరువాత రు· 30 చెయ్యడం జరిగింది· 1991లో ఆ ఆర్డర్ తొలగించగా, దాని మీద హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని, కంటిన్యూ అవుతున్నారు· నాన్ అగ్రికల్చర్ అని అగ్రికల్చర్ లని రెండు తేడాలు ఉన్నాయి· ప్రశ్నలో అగ్రికల్చర్ ల్యాండ్స్ వరకే చెప్పారు· అగ్రికల్చర్ ల్యాండ్ 2210 ఎకరాలలో విజయనగరరాజులు ఇచ్చిన దాని క్రింద కౌలుదార్లు కంటిన్యూ అవుతున్నారు· దానిలో 314 ఎకరాలు మాత్రమే దేవస్థానం క్రింద ఉంది· దానిని వారు కౌలుకి ఇవ్వగా రు· 6 లక్షల వరకు కౌలుకి రెంట్స్ వస్తున్నాయి· నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ దాదాపు 8 వేల ఎకరాలుంది· 2(ఎ) ప్రకారంగా ఎంక్వయిరీ అయితే ఇనాందారుకే, గవర్నమెంట్‌కి కూడా కొంత వస్తుందని డిక్లేడ్ చెయ్యడం జరిగింది· గవర్నమెంటు దానిలో కొంత భాగం దేవస్థానానికి ఇవ్వడం జరుగుతుంది· సర్వే జరగకపోవడం వల్ల నిర్ణయం కాలేదు· అందువల్ల దానిలో టెంపుల్‌కి 3,977 ఎకరాల 57 సెంట్లు వచ్చింది· ఈ విధంగా గవర్నమెంట్‌కి, టెంపుల్‌కి ఉంది· ఒక సొసైటీకి నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ఇవ్వడానికి ఇప్పుకున్న మాట నిజమే· తన వాటా భూమిలో నుంచి ఇవ్వడం జరిగింది· దానిలో కూడా కొంత దాదాపు రు· 28 లక్షల

9·10 ఉ· నొమ్ము కట్టడం జరిగింది· కొన్ని ఇళ్లు కూడా కట్టి కోవడం జరిగింది· కొన్ని ఇండ్లపై కూడా వొసీడింగ్సు తీసుకోవడం జరుగుతోంది· వీటిలో యీ నాన్ ఎగ్రికల్చరు ల్యాండ్సులో సర్వే జరిగిన తరువాత యక్షన్ తీసుకోవడం జరుగుతుంది· కొంత అన్యాక్రాంతం అయిందా అని అడిగిన ప్రశ్నకు ఎగ్రికల్చరు ల్యాండులో అన్యాక్రాంతం లేదని చెప్పాను· నాన్ ఎగ్రికల్చరు ల్యాండులో ఇళ్లు కట్టడం కూడా జరిగింది· వొసీడింగ్సు జరపుతున్నాము – స్వాధీనం చేసుకోవడానికి· కాంపెన్సేషన్ చేయడానికి చర్యలు జరుపుతున్నాము·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇందులో మంత్రిగారు యిచ్చిన సమాధానంలోనే చాలా అంశాలు అసంపూర్ణంగా వున్నాయి· శ్రీ వరాహ లక్ష్మీ నృసింహా స్వామి వారి దేవాలయానికి సంబంధించి 2210 ఎకరాల నాలుగు సెంట్లు భూమి ఇతరుల ఆక్యుపేషన్‌లో వున్నదని చాలా స్పష్టంగా చెప్పారు· గతంలో ఉన్న పట్టాదారు నుంచి సర్టిఫికేట్ తీసుకుని వున్నారనే విషయాన్ని మంత్రిగారు చెప్పడం జరిగింది· ఇందులో బీద ప్రజానీకం జీవనం గడుపుతున్నారంటే వారికి యివ్వవచ్చు· యివన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు· అక్కడ సినిమా థియేటర్లు, హోటళ్లు ఉన్నాయి· మంత్రిగారు వారి సమాధానంలో చాలా స్పష్టంగా చెప్పారు· ఇది ఆంధ్రప్రదేశ్ ఇనామ్ ఎబాలిషన్ ఏక్టు 1956 తరువాత దేవస్థానంచే యిచ్చిన పట్టాదారులని చెప్పారు· ఇనాముదారులని చెప్పారు· శ్రీ వరాహ లక్ష్మీ నృసింహాస్వామి వారి పేరిట పట్టా లేదని ఏమీ చేయలేమని అంటున్నారు· నాకు ఖచ్చితంగా తెలుసు· శ్రీ వరాహ లక్ష్మీ నృసింహాస్వామి వారు ముఖ్యమంత్రిగారినిగాని, మంత్రిగారినిగాని నాకు పట్టా యివ్వాలని అడిగే ప్రశ్న లేదు· మంత్రిగారు చేయాలి· దేవలయం పేరిట పట్టా లేదు, మేము ఎవిక్టు చేయలేము, ఏమి ఏక్షన్ తీసుకోలేము బౌండరీస్ మాత్రమే ఫిక్సు చేయడానికి ఆదేశాలు యిచ్చారని వారు అంటున్నారు· ఎండోమెంట్సు డిపార్టుమెంటు, రెవిన్యూ డిపార్టుమెంటు నిర్వీర్యంగా వుంది· జివాబులో చాలా స్పష్టంగా వుంది· యీ భూమి దేవస్థానానికి చెందుతుంది అని తెలిసినప్పుడు ఎన్‌క్రోచ్‌మెంటును ఎవిక్టు చేయవచ్చు కదా? ఎలాంటి చర్య తీసుకోలేదు కాబట్టి, అన్యాక్రాంతం వుంది కాబట్టి, ఒక హౌసు కమిటి వేస్తే యీ సమస్య పరిష్కారం కాగలదని మనవి చేస్తున్నాను· దానిని మంత్రిగారు కన్సిడర్ చేయాలి·

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:– పేరు చెప్పిట్లు ఇనామ్ ఎబాలిషన్ ఏక్టు ప్రకారం కౌలుదారులకు 2/3, 1/3 ప్రపోర్షన్‌లో యివ్వాలి· పూర్తిగా దేవస్థానానికి కాదు· అయితే దాన్ని సర్వేచేయించి 2/3 వారికి ఇచ్చాక దేవస్థానానికి వచ్చేది తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాము·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– నాకు అర్థం కావడం లేదు· దేవస్థానానికి పూర్తి రెంటు రాలేదు· అలాంటప్పుడు కౌలుకు ఎందుకు యిచ్చింది? దేవస్థానం కౌలుకు ఇచ్చిందే, లేనిదీ క్లియర్‌గా చెప్పాలి· కౌలుకు యిచ్చారు, వేలం పెట్టారు యివన్నీ చేశారు· ఒక వెపున భూమి అన్యాక్రాంతం అయింది· అక్కడ ఉన్న అధికారులు, రెవిన్యూ అధికారులు ఇద్దరూ కలిసి ఆ భూమి దేవుని పేరుతో పట్టాకాలేదు మనం కూడా దేవుని లాగా కూర్చుందామంటున్నారు· ఎవరు యివ్వాలి పట్టా? జపాన్, అమెరికా గవర్నమెంటు

యివ్వాలా పట్టా? మీరు, పేదలు సాగుచేసుకుంటే కనుక వదిలిపెట్టండి వీటిని పరిశీలించడానికి సభాసంఘం అవసరం· మొత్తం భూమి ఎంత? అన్యాక్రాంతం ఎంత? ఎ పేరు మీద రాజుగారు దేవాలయానికి యిచ్చారు? ఎవరు ఎట్లా అన్యాక్రాంతం చేశారు; యివన్నీ పరిశీలించడానికి సభాసంఘం అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను· ఆ చట్టం యొక్క పరిధిని గమనించడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, సింహాచలం దేవస్థానం భూములను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు· ఒకటి, ఎగ్రికల్చరు ల్యాండు· రెండవది, నాన్ ఎగ్రికల్చరు ల్యాండు· ఎగ్రికల్చరు ల్యాండు మొత్తం గుట్టమీద గుట్ట మట్టు ప్రక్కల వుంది· పండ్ల తోటలున్నాయి; జీడిమామిడి, మామిడితోటలున్నాయి· ఇవాళ ఎకరాకు 5 వేలు రూపాయల ఆదాయం వస్తుంది· అక్కడి దేవస్థానం అధికారులు నామమాత్రం కౌలుతో రు· 200లకు యిచ్చారు· వైజాగ్‌కు దగ్గరలో ఉన్నది సింహాచలం దేవాలయం వైజాగ్ పట్టణం రోజురోజుకూ మహానగరంగా మారిపోతున్నది· కాబట్టి, గజం భూమి 50c, వెయ్యి రూపాయలకు అమ్మే పరిస్థితి వున్నది· వంశపారంపర్యంలో వున్నభూమి యిదీ· ఆనంద గజపతిరాజుగారు యిచ్చినది· చాలా పిలువైన భూమీ· గజం లెక్క అమ్మే భూమి; యీ దేవాలయానికి పట్టా రాలేదని అమ్ముకుంటామంటున్నారు· ఎండోమెంటు అధికారులు, రెవిన్యూ అధికారులు అందరూ కలిసి పంచుకుంటున్నారు తప్ప దేవుడి కింద పక్కి పత్రాలతో చెల్లించడం లేదు· వెంటనే సభా సంఘాన్ని వేసి క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ఒక సొల్యూషన్‌కు రావలసి వుంటుంది అని మనవి చేస్తున్నాను·

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:– ఎప్పటి నుంచో కంటిన్యూ అవుతున్నారు· అన్ని చర్యలు తీసుకున్నాము· ఆరు నెలల టైమ్ యిస్తే మొత్తం ఫైనలైజ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము· దానిలో అనుమానం లేదు· సర్వే జరుగుతున్నది· ఒక విలేజ్ కూడా సర్వే జరిగింది·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, యిది ఎప్పటినుంచో ఉన్న సమస్య· దీన్ని సెటిల్ చేయవలసి వున్నది· ఇనామ్ ఎబాలిషన్ ఏక్ట్ నుంచి దేవస్థానానికి పట్టా ఇవ్వవలసి వుండేది· యీరోజు సర్వే చేయవలసిన అవసరం చాలా వుంది· గాజువాక మునిసిపాలిటీ మీద హౌసు కమిటీ వున్నది· రెండు సిట్టింగులు మాత్రమే చేసింది· సత్వరమే న్యాయం జరగాలి, యీ సమస్య పరిష్కారం కావాలంటే, సర్వే సెటిల్‌మెంటు నుంచి రెవిన్యూ డిపార్టుమెంటు నుంచి ఎండోమెంటు డిపార్టుమెంటు నుండి సీనియర్ అధికారులతో కమిటీ వేయాలని నాయొక్క అభిప్రాయం· వెంటనే సీనియర్ అధికారులతో ఒక స్పెషల్ మీట్ను వేస్తే రెండు మాసాలలో సెటిల్ అవుతుంది· అంతే తప్ప హౌసు కమిటీ··

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:– ఇక విలేజ్ సర్వే పూర్తి అయింది· మిగతా గ్రామాలలో పూర్తిచేస్తాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, 40 ఏళ్లు గడచిపోయింది· ఆరు నెలలు ఆగాలంటే ఆగడానికి ఒప్పుకోలేని మనుష్యులం కాము· ఆవేధన చెందుతున్నాం· మంత్రిగారి సమాధానంలో 8 వేల ఎకరాలు అక్యుపేషన్‌లో వున్నదని చెప్పారు· గజం రు· 500, వెయ్యి రూపాయలంటున్నారు· పి·వి· రాజుగారు యీ మధ్య దీవంగతులయ్యారు· దానధర్మాలు విజయనగర రాజు చాలా చేశారని ప్రజలు చెపుతుంటారు· వారి కుమారులు కూడా యిక్కడ వున్నారు· దురదృష్టం ఏమిటంటే, వెజాగ్‌కు దగ్గరగా వున్నది· ఎగ్రికల్చరు ల్యాండు రెండువేల ఎకరాలు అన్యాక్రాంతం అయింది· ఒక వేళ రాజుగారు యిచ్చింది అటువంటి కౌలు ఏదైనా వుంటే చెల్లించండి? దేవస్థానానికి రావాలి· ఇవామీ పట్టాలు వారికి యిచ్చారు· ఇప్పుడు సినిమా హాల్సు కట్టుకున్నారు· యు కాంట్ ఎవిక్టు దెమ్· సమ్‌థింగ్ ఫిషీ అని మంత్రిగారు చెప్పారు· లక్షల రూపాయల కుంభకోణం జరిగింది· సర్వే సెటిల్‌మెంట్ దీనికి అడ్డంరాదు· చేయమనండి? మేము కూడా కోపరేట్ చేస్తాము· ఇందులో జరిగిన కుట్ర, ఇందులో ఎన్ని వేల ఎకరాలు అన్యాక్రాంతంగా అనుభవిస్తున్నారో సభా సంఘం ద్వారా పట్టడానికి ప్రయత్నంచేస్తే యీ హౌసు యొక్క ప్రెస్టేజ్ పెరుగుతుంది· చంద్రబాబు నాయుడుగారు చీఫ్ మినిష్టరు అయిన తరువాత 10 వేల ఎకరాల రక్షించబడ్డ యన్నే విషయంలో దీవంగత పి·వి· రాజుగారికి మనశ్శాంతి దక్కుతుంది· వారు స్పెషల్‌గా

9·20 ఉ· వెళ్లారు· మాడడానికి, పలకరించడానికి వెళ్లారు· వారి ఆత్మకు శాంతి జరగాలి· చాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి· లక్షాధికార్లు, కోటీశ్వరులు అనుభవిస్తున్నారు· పేదలు అనుభవించడానికి హక్కు ఉంది· వారికిచ్చే ప్రయత్నం చేస్తే మేము కూడా బలపరుస్తాము· ఇది, అది సెపరేట్‌గా ఆలోచిద్దాము· సర్వే జరగడం అనేది దాని పద్ధతిలో అది జరుగుతుంది· ముఖ్యమంత్రిగారు రియాక్ట్ కావాలని అప్పీల్ చేస్తున్నాను·

శ్రీ జి· ఎర్రినాయుడు (చోడవరం):– ఈ దేవాలయ భూములన్నీ ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాలో కథలుకథలుగా చెప్పుకుంటూ ఉంటారు· ఇప్పటికి కూడా అక్కడ కర్రల మిషన్స్ ఉన్నాయి· రాజకీయంగా పలుకుబడి గల వారి సినిమా హాల్స్ ఉన్నాయి· అన్యాక్రాంతం అయి పక్కాగా సినిమా హాల్స్ కడుతున్నారు—ఎందుకు మాట్లాడడం లేదు? లీజుకు తీసుకుని అమ్మేసిన స్థలాలున్నాయి· రాజకీయ నాయకులు పలుకుబడితో చెలామణి అవుతున్నారు· విశాఖపట్నంలో ముఖ్యంగా ***

మిస్టర్ స్పీకర్:– అతని పేరు రికార్డుకు పోదు· ప్లీజ్·

(ఇంటరప్షన్స్)

శ్రీ జి· ఎర్రినాయుడు:– అవునా, కాదా? ఛాలెంజ్ చేస్తున్నాను· సినిమా హాల్స్ కాదు, ఆ ప్రక్కన లీజుకి తీసుకుని కర్రల డిపో పెట్టారు· ఉందా, లేదా? సి·పి·ఐ· తాలూకు···

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:– నో ప్లీజ్· సి·ఎం· గారు చెబుతున్నారు· కూర్చోండి

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విఠల్ రెడ్డి (నర్సాపూర్):– సభా నాయకుడు లేచి ఉండగా ఇంకరూ అగాలి·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఎందుకు తొందరపడుతున్నారు వారు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి· సభ్యులు డైరెక్టుగా మాట్లాడవద్దు· కూర్చోండి·

శ్రీ జి· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా···

మిస్టర్ స్పీకర్:– నో· ముఖ్యమంత్రిగారు నిలబడి ఉన్నారు· వారిని చెప్పనివ్వండి·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– ఏదయితే గౌరవ సభ్యులు చెప్పారో అవన్నీ కూడా థరోగా ఎంక్వయిరీ చేసే అవసరముంది· ఏ విషయాలలో కూడా వెనక్కి పోయే సమస్య లేదు· హౌస్ కమిటీకి నేను ఒప్పుకుంటున్నాను· హౌస్ కమిటీ కూడా చేస్తాము· అఫీషియల్ కమిటీ కూడా వేసి సైమల్టేనియస్‌గా ఆ రిపోర్టు కూడా మీకు ఇస్తాము· రెండూ ఎగ్జామిన్ చేసి మీరు రికమండేషన్స్ పెడితే యాక్షన్ తీసుకుంటాము·

ఎన్·ఎల్·బి·సి· మరియు శ్రీరాంసాగర్ రెండవదశ

32–

*122– సర్వశ్రీ ఎన్· నర్సింహారెడ్డి, ఎన్· రాఘవరెడ్డి, జె· రంగారెడ్డి (మిర్యాలగూడా), బి· వెంకటేశ్వర రావు (మధిర), పి· రామయ్య, ఎ· సుదర్శన్ (సూర్యపేట్), కె· ఎర్రన్నాయుడు:– భారీ, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీశైలం ఎడమగట్టు కాలువ మరియు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రెండవదశ ప్రస్తుతం ఏ దశలో ఉన్నవి;

(ఆ) సదరు ప్రాజెక్టులు ఎప్పటిలోగా పూర్తి అయ్యే అవకాశమున్నది?

భారీ, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాద రావు): (అ) శ్రీశైలం ఎడమగట్టు కాలువ:

నల్గొండ జిల్లాలో చాలాకాలం నుండి అనావృష్టికి గురవుతున్న ప్రాంతాలకు సత్వరమే ప్రయోజనాలను చేకూర్చేందుకు వీలుగా, నాగార్జున సాగరు రిజర్వాయరు నుంచి ఎత్తిపోతల పథకంగా ఈ ప్రాజెక్టును నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది· 25/0 కి·మీ· నుండి 137/20 కి·మీ· వరకు ప్రధాన కాలువ సమీక్షం పరిపాలక మంజూరును ఇవ్వడమయింది· డి· 7 నుండి డి· 28 వరకుగల పిల్లకాలువల పరిశీలనకు, మూడు సమాంతర కాలువలు, బ్రేపాస్ కాలువ, లింకుకాలువ అక్కంపల్లి రిజర్వాయరు నుండి కామన్ పాయింట్ వరకుగల కాలువ పరిశీలనకు, అక్కంపల్లి రిజర్వాయరుకు కూడ పరిపాలక ఆమోదం లభించింది· నివిలు మున్నగువాటిని ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడమయింది· అటవీ, పర్యావరణ విషయాలకు సంబంధించి, నాగార్జునసాగరు రిజర్వాయరు తీరప్రాంతంలోని వాటర్ ఇన్‌టేక్ నిర్మాణాలు తప్ప, అన్ని ప్రాజెక్టు అంశాలకు ఆమోదం లభించింది· సత్వరమే జలసంబంధమైన ఆమోదం పొందడంకోసం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడమవుతున్నది·

<u>శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు:-</u>

i) కేంద్ర జలసంఘం నుండి సాంకేతిక – ఆర్థిక ఆమోదం లభించవలసి వుంది·

ii) కేంద్రజలసంఘానికి వ్రాసినట్టు 14·10·80 తేదీగల లేఖ నం· 3/48/79 – పెచ్ సి బి/ఇసి ప్రకారం, కేంద్ర శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ నుండి పరాంగ్ముఖ ఆమోదం లభించింది·

(ఆ) వనరుల లభ్యతకు, అవసరమయిన ఆమోదాలకులోబడి, ఈ ooఱు ప్రాజెక్టులను క్రీ·శ· 2000 సంవత్సరంనాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది·

శ్రీ ఎన్· నరసింహా రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఈ సంవత్సరం బడ్జెటులో రు· 100 కోట్లు కేటాయించారు· కేటాయించిన బడ్జెటులో ఇప్పటి వరకు ఖర్చు చేసినది ఎంత? అదే విధంగా వరద కాలువని కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది· దానికి సంబంధించిన పరిపాలనా ఆమోదము, సివిల్ పనులకి ఆమోదం కానీ లభించిందా? ఇప్పటి వరకు చేపట్టిన పనులకే ఎల్·ఒ·సి ఇవ్వలేదు గత రెండు నెలల నుండి రు· 1·50 కోట్లు ప్రభుత్వం ఇవ్వకుండా ఆపిందా లేదా? కృష్ణా జలాలు వాడుకోవడం కోసం బచావత్ అవార్డు ప్రకారం 2 వేల సంవత్సరానికి ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని అనుకున్నారు· దీనికి కావలసిన నిధులను వచ్చే బడ్జెటులో, ఈ సంవత్సరం బడ్జెటులో ఖర్చు చెయ్యడానికి

నిర్దిష్టమ్మెన చర్యలు తీసుకుంటారా? శ్రీశైలం రెండవ దశ 15 సంవత్సరాల క్రితమే వెంగళరావుగారి కాలంలో ప్రకటించారు· సూర్యాపేటలో ఆఫీసు తెరిచారు· అది మూసేశారు· ఈ రెండవ దశను చేపడతారా?

మిస్టర్ స్పీకర్:– ఆల్‌రెడీ అరగంట అయిపోయింది·

డా· కోడెల శివప్రసాద రావు:– అధ్యక్షా, శ్రీశైలం కుడి కాలువ నిర్మాణం ఏ విధంగా అమలు చెయ్యాలనే దాని క్రింద అనేక సలహాలు ఇచ్చారు· ఒక నెల రోజుల క్రితం నల్గొండ జిల్లా శాసన సభ్యులను పిలిచి సి·ఎం·గారి సమక్షంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఏ విధంగా ఈ కాలువ తీసుకోవాలనేది నిర్ణయించాము· రెండు ప్రధానమ్మెన లిఫ్ట్ ఇరిగేషన్స్ – ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఒక కాలువ, రెండు చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా – ఒక గ్రావిటీ కెనాల్ ద్వారా ఇంకొక కాలువ తీసుకుని కార్యక్రమం పూర్తి చెయ్యాలని నిర్ణయించాము· ఈ సంవత్సరానికి రు· 100 కోట్లు కేటాయిస్తామని ఆ రోజు నిర్ణయించాము· అందులో రు· 50 కోట్లు లిఫ్ట్ కోసం, రు· 50 కోట్లు జలాశయం, కాలువల కోసం అని అమోదించాము· లిఫ్ట్ కోసం రు· 50 కోట్లు ఖర్చు చెయ్యలేదు· కానీ మిగతా రు· 50 కోట్లలో రు· 3 కోట్లు ఖర్చు చేశాము· రాబోయే 5 మాసాలలో రు· 15 కోట్లు ఖర్చు చెయ్యాలని ప్రభుత్వ ఉద్దేశము· వచ్చే సంవత్సరానికి రు· 120 కోట్లు కేటాయించి, సత్వరం పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– అధ్యక్షా, రు· 100 కోట్లు కేటాయించినట్లు, రు· 3 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు· రు· 3 కోట్లు కాదు· రు· 1·50 కోట్లు జరిగే పనులకు – నిమెంటు వంటివి కొనాలని రెండు నెలలు అయినా, ఎల్·ఒ·సి· రాలేదు· ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాము· కానీ ఇంకా రాలేదు· రు· 100 కోట్లు ఖర్చు పెట్టే వారు రు· 1·50 కోట్లు ఖర్చు చెయ్యలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? వెంటనే రు· 0 కోట్లకు ఎల్·ఒ·సి· ఇస్తారా? రు· 50 కోట్లు లిఫ్ట్‌కి అన్నారు· ఆ లిఫ్ట్‌కి ఎంత కెపాసిటీ గల పంప్స్ కావాలనేది నిర్ణయించారా? టెండర్స్ పిలుస్తామన్నారు· ఏమయింది? ప్రతీ నెలా మీటింగ్ పెట్టి, రెవ్యూ చేస్తామని సి·ఎం·గారు చెప్పారు· మీటింగ్ లేదు, రెవ్యూ లేదు· ఎట్లా ఈ పని చేపడతారు? ఊరికే చెప్పడం వరకే ఉంది అని ప్రజలలో అపోహలు చాలా తీవ్రంగా ఉన్నాయి· కనుక దీని మీద ప్రతి నెలా మీటింగ్ పెట్టేటట్లు చెయ్యండి· వెంటనే రు· 10 కోట్లు రిలీజ్ చెయ్యండి· టెండర్స్ పిలవండి· లిఫ్ట్ కోసం పంప్స్ ఎంత వరకు వేస్తారనేది తీసుకోలేదు· దాన్ని నిర్ణయించాలి· ప్రపంచవ్యాప్తంగా టెండర్స్ పిలుస్తామన్నారు· టర్న్‌కీ పద్ధతిలో పిలవాలనేది ఉంది· ఇకపోతే, ఎస్·ఆర్·ఎస్·పి·కి 9·30 ఉ· చెందిన రెండవ, దశలో కేవలం 65 కిలోమీటర్లు మాత్రమే త్వవ్వాలి· కాబట్టి ఏ గ్రామానికి ఆ గ్రామం రైతులకు మీరు ప్రోత్సాహం ఇచ్చి, డబ్బులు కేటాయిస్తే, వారే త్రవ్వుకొంటారు· ఆ విధంగా చేయకపోతే రెండు వేల సంవత్సరం నాటికి ఎస్·ఆర్·ఎస్·పి·ని ఎట్లా పూర్తి చేస్తారండీ? ఈ సంవత్సరం 100 కోట్లు రూ·లు, వచ్చే సంవత్సరం 120 కోట్ల రూ·లు కేటాయిస్తే, రెండు వేల సంవత్సరం నాటికి ఎట్లా పూర్తి చేస్తారు? ఇప్పటి వరకు కేవలం 60 కోట్ల రూ· లు మాత్రమే ఖర్చు పెట్టారు· ఎట్లా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను· ఏ ఏ సంవత్సరానికి ఎంతెంత మొత్తం కేటాయించి, ప్రాజెక్టు పూర్తి చేస్తారో చెప్పాలి·

డా· కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఇప్పటి వరకు 2 కోట్ల, 70 లక్షల రూ·లు ఈ సంవత్సరం ఖర్చు పెట్టడం జరిగింది· ఇంకా 15 కోట్ల రూ·ల పిలువ గల పనుల కొరకు టెండర్లు పిలవడం జరిగింది· ఈ సంవత్సరం ఆ పనులు పూర్తవుతాయి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- నేను అడుగుతున్నది ఎల్·ఓ·సి· గురించి· దాని గురించి చెప్పండి·

డా· కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఎల్·ఓ·సి· అంటే, టెండర్లు పిలిచి, వర్క్స్ ఎగ్జిక్యూట్ చేసి, ఎల్·ఓ·సి· ఇవ్వడం జరుగుతుంది· తరువాత లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు· లిఫ్ట్ ఇరిగేషన్‌కు 2·42 లక్షల హెచ్·పి· సామర్థ్యం గల పంపులు కావాలి· వాటిని మన దేశంలో తయారయిన వాటి నుండే కొనుగోలు చేయడం జరుగుతుంది· అంతే కాకుండా ఈ ప్రోగ్రామ్‌ను సక్రమంగా అమలు జరుపడానికి ఛీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది· ఈ టాస్క్ ఫోర్స్ ద్వారా పనుల ~~అమలును~~ ఎప్పటికప్పుడు రెవ్యూ చేయడానికి ప్రయత్నిస్తున్నాం· కాబట్టి తప్పకుండా, 1998, జూన్ నాటికి నల్గొండ డిల్లాలో ఒక లక్ష ఎకరాలకు సాగునీరు మరియు నల్గొండ పట్టణానికి మంచి నీటి సరఫరా చేయడానికి కృషి చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు సంబంధించి ఎన్నో సందర్భాల్లో రాష్ట్ర శాసనసభలో, శాసనసభ ప్రాంగణంలో చర్చలు, అఖిలపక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది· నేను మీ ద్వారా మంత్రిగారిని నాలుగు అనుబంధ ప్రశ్నలు అడుగుతున్నాను·

ఒకటి, లిఫ్ట్ ఇరిగేషన్ చేపడతామని మేరు నిర్ణయం తీసుకొన్నారు· మేము దానికి అభ్యంతరం తెలపడం లేదు· ఏ పరిస్థితుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నారు? లిఫ్ట్ ఇరిగేషనా లేక టన్నెలా అని గత 10, 20 సంవత్సరాల నుండి నలుగుతున్నప్పుడు, ఏ మేరకు, ఏ ప్రాతిపదికన మీరు లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నారో శాసనసభ ముందు ఉంచుతారా?

రెండవది, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రాజుక్టును పూర్తి చేయడం కోసం ఎన్ని టి·ఎం·సి·ల నికర జలాలు కేటాయిస్తారు?

మూడవది, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎస్·ఎల్·బి·సి·లో నీళ్లు నిరంతరంగా ప్రవహించడం కోసం కావలసిన విద్యుత్‌ను మీరు కేటాయిస్తారా?

నాలుగవది, ఎస్·ఆర్·ఎస్·పి· మొదటి, రెండు దశలకు కావలసినటువంటి డబ్బులు కేటాయించలేమని వరల్డ్ బ్యాంక్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసిన సంగతి వాస్తవమేనా?

డా· కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఇటీవల నల్గొండ జిల్లా శాసనసభ్యుల సమావేశం జరిగినపుడు స్పష్టంగా చెప్పడం జరిగింది· లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎస్·ఎల్·బి·సి· ప్రాజెక్టు మొదలుపెడతామని చెప్పడం జరిగింది· దానికి కావలసిన 30 టి·ఎం·సి·ల సర్‌ప్లస్ వాటర్ కేటాయించడం జరిగింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:- నేను సికర జలాల గురించి అడిగాను· మీరు ఎస్·ఆర్·బి·సి·కి· సికర జలాలు ఇచ్చినట్లుగానే, ఎస్·ఎల్·బి·సి· కివ్వండి·

డా· కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, రెండు వేల (ఎ·డి·) సంవత్సరం నాటికి మిగులు జలాలను ఎంతవరకు వాడుకోవడానికి అవకాశం ఉందో, అంతవరకు నీటినే ఉపయోగించుకోవడం జరుగుతుంది· అందులో భాగంగానే ఎస్·ఎల్·బి·సి·ని చేపట్టడం జరిగింది· సర్‌ప్లస్ వాటర్‌ను ఆధారంగా చేసుకొనే 30 టి·ఎం·సి·ల ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగింది· అయితే ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో టన్నల్ స్కీమ్‌ను ఆ మోదించినప్పటికే, దాని ఎస్టిమేట్ అధికం అని, మనకు అనుకూలంగా ఉండదని, ఇప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకోవడం జరిగింది· విద్యుత్ గురించి మాట్లాడారు· 159 మిలియన్ యూనిట్ల విద్యుత్ దీనికి అవసరమవుతుంది· ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి ఆ విద్యుత్‌ను సమకూర్చుకోవడం జరుగుతుంది·

ఇక ఎస్·ఎర్·ఎస్·పి· విషయానికి వస్తే, స్టేజ్-I కు సంబంధించి, 1994, జూన్ నాటికి వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ అన్నీ యుటిలైజ్ చేసుకోవడం జరిగింది· స్టేట్ ఫండ్స్‌తో ఇప్పుడు పనులు జరుగుతున్నాయి· అయితే, 1996, జనవరి నాటికి ఏ·పి-III ప్రాజెక్టు క్రింద తీసుకొని, ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలియచేస్తున్నాను·

Sri Gade Venkata Reddy (Parchur):- Speaker Sir, so far as SLBC is concerned, they earmarked Rs. 100 crores in 1995-96 Budget. For Sriramsagar Project they earmarked Rs. 175 crores. As per the information given by the Hon'ble Minister at this stage the amount that has been spent is about Rs.2.75 crores. i.e., 2% within a span of 9 months. Another point is, whether there is any scope to get World Bank Aid eventhough Rs. 175 crores were allocated in the Budget? What is the amount spent so far. Is it the way in which, you say, the Government is functioning? How can this amount be spent before March, '96? What is the explanation of the Government.

డా· కోడెల శివప్రసాదరావు:– శ్రీశైలం ప్రాజెక్టు క్రింద 208 కోట్ల రూ·లను స్టేజ్–I కి ఖర్చు పెట్టడం జరిగింది· అప్పటొ ల్లొకేషన్ 300 కోట్లు రూ·లు అయితే, 100 కోట్ల రూ· లను సి·ఆర్·ఇ·పి· వర్క్స్ క్రింద డైవర్ట్ చేయడం జరిగింది· మిగత ఫండ్స్ అన్నీ ఏ·పి· ప్రాజెక్టు–III క్రింద తేసుకొని ఎస్·ఎల్·బి·సి· స్టేజ్–I కి కేటాయించి, ఖర్చు పెట్టడం జరిగింది·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నేను స్పెసిఫిక్‌గా అడిగాను· ఎస్·ఆర్·ఎస్·పి·కి· గాను 175 కోట్ల రూ·లు బడ్జెట్‌లో ప్రొవిజన్ మాపించారు· అది వరల్డ్ బ్యాంక్ ఏయిడ్· అయితే వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ వచ్చే అశ ఎంత వరకు ఉంది? ఎంత ఖర్చు పెట్టారు? ఏమి చేశారు అనే పాయింట్స్ అడిగినపుడు, ఎస్·ఎల్·బి·సి·కి 100 కోట్లు కేటాయించడం జరిగింది చెప్పి, మిగతా వివరాలు చెప్పకపోతే ఎట్లా? యు మస్ట్ గివ్ స్పెసిఫిక్ ఆన్సర్ టు మై స్పెసిఫిక్ క్వశ్చన్స్·

డా· కోడెల శివప్రసాదరావు:– ఎస్·ఎల్·బి·సి·కి 100 కోట్ల రూ·ల ఖర్చు పెట్టే విధానం గురించి ఇంతకు ముందే మనవి చేసాను· 1994 జూన్ నుండి మార్చి, 1995 వరకు 50 కోట్ల రూ·లు, 1995 ఏప్రిల్ నుండి 1995, నవంబర్ వరకు 65 కోట్ల రూ·లు మొత్తం 115 కోట్ల రూ·లు ఎస్·ఆర్·ఎస్·పి·కి ఖర్చు పెట్టడం జరిగింది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కొరకు అన్ని ప్రాజెక్టులు చేపట్టాలని కోరుతున్నాను అధ్యక్షా· అధ్యక్షా, ఈ ప్రాజెక్టులు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి చెందినవి· ఇందులో ఎస్·ఎల్·బి·సి·కి 100 కోట్ల రూ·లు బడ్జెటులో కేటాయించడం జరిగింది· ఇప్పుడు, 2 కోట్ల 75 లక్షలు కాకపోతే 3 కోట్ల రూ· లను సీబ్బంది జీతభత్యాల కోసం రిలీజ్ చేశారు· సార్, ఇప్పటికే 9 నెలలు అయిపోయిందండీ· ఇక మూడు నెలలే ఉంది· చంద్రబాబు నాయుడు కూడ అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయిపోంది· నాలుగవ నెల నడుస్తున్నది· సార్, ఈ ప్రాతిపదిక మీద జరుగుతూ వుంటే
9·40 ఉ· మీరేమి ఆన్సర్ యిచ్చారు? Subject to availability of resources and necessary clearance, it is the intention of the Govt. to get these two projects completed by 2000 AD. 'సబ్జెక్టు టుది ఎవయిలబిలిటీ' అన్నారు· మనం యిక్కడ రూ· 100 కోట్లు కేటాయిస్తేనే ఈ గతి ఎస్·ఎల్·బి·సీ·కి· వచ్చింది· అధ్యక్షా, మీరిక్కడ వున్నపుడు ఈ విషయం చర్చించాం· వెల్‌లోకి వెళ్లి, ధర్నాలు చేశాం· మీరు పవర్‌లోకి వచ్చాక, ఇంత జరిగేక నత్తనడక నడుస్తోంది ఎస్·ఎల్·బి·సి· 'టర్న్ కే ప్రోసెస్' అన్నారు· అసలు కే టర్న్ కావడం లేదు సార్· ముఖ్యమంత్రిగారు ప్రతినెలా సమావేశాలకు పిలుస్తామంటున్నారు· ఈ మధ్యకాలంలో సమావేశాలకు పిలవడం లేదు· ఆంధ్రదేశంలో ప్రజలవద్దకు పరిపాలన పేరు మీద కార్యక్రమాలు నడుపుతున్నారు· ప్రజలు ఎట్లా స్పందిస్తున్నారనేది చర్చకు వచ్చినపుడు మాట్లాడతాం· నాకు కావలసింది. క్లియరెన్సులు లేకుండా కొన్ని ప్రాజెక్టులు

మనం ప్రారంభించాం, ఖర్చు చేస్తున్నాం· నేను అనవసరంగా వెళ్లదలచుకోలేదు· క్లియరెన్సుల పేరు మీద వెళ్లేకంటే, ఇప్పుడు మంత్రిగారు ఓపెన్‌గా చెప్పారు· సర్‌ప్లస్ వాటర్ అని· ఇలా శాసనసభ్యుల ముందు చెప్పగలిగిన 'గట్స్' కనీసం ఆయనకైనా వున్నాయి· చాలా ప్రభుత్వాలు బయటపడలేదు· సర్‌ప్లస్ వాటరో, మరో వాటరో, రాఘవరెడ్డి గారన్నట్లు ఏదో ఒకటి క్లియర్ చేయడానికి, కాలువలు త్రవ్వడానికి అడ్డు ఏం వచ్చిందండి? కాల్వల్లో వర్షాల వల్ల మట్టిపడి పూడుకుపోతున్నాయి· పడిపోతున్నాయి· ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రిగారు స్పెషల్ మెంటు యిస్తే బాగుంటుంది· నాకు శివప్రసాదరావుగారి మీద చాలా గౌరవం వుంది· ఎస్·ఆర్·ఎస్·పి·కి· రిసోర్సెస్ లేవని· డిలే చేయడం అన్యాయం· వరల్డ్ బ్యాంకు సహాయం ఉపయోగించుకోవాలి· ఇది గవర్నమెంటు ఫెయిల్యూర్· పదికోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేదు· దీని వల్ల తెలంగాణా ప్రజల కోపతాపాలకు గురయ్యే పరిస్థితి వుంది· దీనిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నాగేశ్వర రావుగారు చెప్పినట్లు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్‌ని ఉపయోగించ లేని పరిస్థితి కాదు· ప్రధానమంత్రి గారితో నేను చెప్పాను· ఎ·పి· 3 లో మనకు రావలసిన డబ్బులు రావడం లేదు· ఇటీవల వరల్డ్ బ్యాంకు టీము వచ్చినపుడు కూడా ఎప్రయిజ్ చేశారు· ప్రధానమంత్రిని కలిసి రెండుసార్లు చెప్పాను· ఇరిగేషను మంత్రి రంగయ్యనాయుడిగారికి కూడా చెప్పాము· వాళ్లు కూడా ఫాలోఅప్ చేస్తున్నారు· వరల్డ్ బ్యాంకు టీముతో కూడా ఫాలోఅప్ చేసి వీలయినంత త్వరలో వచ్చేలా చేయలని చూస్తున్నాం· ఫైనాన్సు పొజిషను పెట్టినపుడు చెబుతాను· రూ· 300 కోట్లు మనం మాపిస్తే వరల్డ్ బ్యాంకు ఎయిడ్ రాలేదు· దానివల్ల సమస్యలు వచ్చాయి· అదే విధంగా ఎస్·ఎల్·బి·సి· విషయంలో అనేక సందర్భాలలో రాఘవరెడ్డి గారిని కూడా పిలిచి మాట్లాడేను· ఇప్పుడు స్పీడప్ చేస్తున్నాం· ఎంత ఖర్చుపెట్టగలమో మొత్తంలు అంత ఖర్చు పెడతాము· లిఫ్టుకి, కెనాల్ వర్కు కూడా· రాఘవరెడ్డిగారు చెప్పినట్లు యింతవరకూ పెండింగ్ బిల్లుకు కూడా డబ్బు రిలీజు చేశాము· అన్నిశాఖకి యూనిను తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను·

Mr. Speaker:- Hereafter single supplementary will be allowed.

Sri Gade Venkata Reddy:- What is the amount earmarked?

డా· కోడెల శివప్రసాదరావు:- గౌరవసభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను· ఎస్·ఆర్·ఎస్·పి·కి· 1995-96లో రూ· 50 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది· రూ· 35 కోట్లకు ఇండర్సు పిలవడం కూడా జరిగింది· అదే విధంగా రూ· 795 కోట్లను బడ్జెట్టును ఎ·పి·-3 క్రింద తీసుకురావడం జరిగింది· దానిలో ఎస్·ఆర్·ఎస్·పి·కి గణనీయంగా ఖర్చుపెడతామని మనవి చేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- దామోదర్ రెడ్డి..

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా..

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను దామోదర్ రెడ్డి గారిని పిలిచాను.

డా. కోడెల శివప్రసాద రావు:- మేము చేయగలిగింది మేము చేస్తున్నాం.

(అంతరాయం)

శ్రీ కోడెల శివప్రసాద రావు:- బాధ్యతాయుతమైన సలహాలు యివ్వమనండి అధ్యక్షా. పూర్తిగా ఖర్చుపెడతాం. తెలంగాణా ప్రాంతానికి నీళ్లు యిచ్చి సస్యశ్యామలం చేయడానికి కమిట్ అయివున్నాం.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్:- నేను దామోదర రెడ్డి గారిని పిలిచాను, ప్లీజ్.

I am requesting all the Members not to inter-act with each other. Whatever you want to say, you rise and say. The Minister will answer. Please co-operate with the Chair.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమిటంటే, ఈ రెండు ప్రాజెక్టులు, అంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, శ్రీరాంసాగర్ రెండవ దశ కూడా తెలంగాణా ప్రాంతానికి సంబంధించినవే. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ గురించి యిప్పుడే మంత్రిగారు చెప్పారు, చాలా తక్కువ ఖర్చుపెట్టామని. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చినపుడు హామీ యిచ్చారు. శ్రీరాంసాగర్ 2వ దశ గురించి యిక్కడ టెక్నో ఎకనామిక్ క్లియరెన్సు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి రావాల్సివున్నదని అన్నారు. అదే విధంగా - It is said "Subject to availability of resources and necessary clearances, it is the intention of the Government to get these two projects completed by 2000 A.D. కెనాల్సు తవ్వేరు. నీళ్లు వున్నాయి. క్లియరెన్సు లేకుండా మన రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టారు. వాటి గురించి నేను ప్రాస్తావించడం లేదు. ఇక్కడ ఎడారిగా మారే ప్రమాదం వుంది అని వరల్డ్ బాల్డ్ ఆర్గనైజేషన్ వారు కూడా రిపోర్టు యిచ్చిన సందర్భం వున్నది. ప్రభుత్వం ఎందుకు ఇంత అశ్రద్ధ

మాపుతున్నదో తెలంగాణా ప్రాంతం విషయంలో, అర్థంకావడం లేదు· దయచేసి ముఖ్యమంత్రిగారిని కోరేది, రెండవ దశను ఒక టైమ్ బౌండు ప్రోగ్రాంగా తీసుకుని చేయండని· అక్కడ వున్న రైతుల సహకారం తీసుకోండి· వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌తో గాని, వేరే బ్యాంకు సహకారంతో గాని తీసుకుని 65 కిలోమీటర్ల కాలువ త్రవ్వితేనే ఈ ఎడారి ప్రాంతాన్ని రక్షించుకోగలుగుతాము· ఈ గవర్నమెంటును కోరుతున్నాం· వచ్చే సంవత్సరానికి శ్రీరాంసాగర్ రెండవ దశకు ఎక్కువ నిధులు కేటాయించాలనీ, అవి ఖర్చు పెట్టాలని కోరుతున్నాను·

డా· కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు, తెలంగాణా ప్రాంతంలో అటు కృష్ణా జలాలను గాని, యిటు గోదవరి జలాలను గాని ఉపయోగించి బీడు పోయిన భూములను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని మనవి చేస్తున్నాను· అదే విధంగా ఎస్·ఎల్·బి·సి· వివరాలు తమద్వారా మనవి చేశాను· ఎ·పి·–3 ప్రాజెక్టు అమలులోకి వస్తే రూ· 795 కోట్ల విలువైన బడ్జెటులో అధికమొత్తం ఎస్·ఆర్·ఎస్·పి· స్టేజీని పూర్తి చేయడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను· ఏమయినప్పటికీ, అత్యధిక ప్రాధాన్యత తెలంగాణా ప్రాంతంలో భూములకు నీళ్లు యిచ్చే కార్యక్రమానికి తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇది మాకు జీవనమరణ సమస్య· పదే పదే మేము మొసగించబడుతున్నాం· తెలుగుగంగ ప్రాజెక్టు, ఎస్·ఎల్·బి·సి· రెండూ ఒక్కనాడే ప్రారంభించారు· దానికెంత ఖర్చు చేశారో దీనికెంత ఖర్చు చేశారో చెప్పమనండి· ఎంద కోట్లు అడిగితే 50 కోట్లు కూడా యివ్వలేకపోతే మేము ప్రజలకు ఏమి చెప్పుకోవాలి? సాగుకు, త్రాగటానికి నీరు లేని సమస్య· ఎంత అవస్థపడుతున్నారో గమనించాలి· ఈ మూడు మాసాలలో మీరు రూ· 50 కోట్లు ఖర్చు పెట్టగలరా అని అడుగుతున్నాను· రెండవది, ప్రతి నెలా శాసనసభ్యులతో రెవ్యూ కమిటీకి పిలుస్తామని చెబుతున్నారు· పిలుస్తారా? ఈ రెండూ కేటగారికల్‌గా చెప్పాలని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాం· కనీసం, చెప్పకపోతే ఏమీ ప్రయోజనం కనబడటం లేదు· మా ఓపిక నశిస్తోంది· వీళ్లు 9·50 ఉ· చేయరు, మనలను మోసగిస్తున్నారు అనే పరిస్థితి వచ్చింది కాబట్టి దీనికి ముఖ్య మంత్రిగారు క్యాటగరికల్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– రాఘవరెడ్డిగారి ఆవేదన అర్థం చేసుకున్నాను మొన్నకూడా ఒక మీటింగ్ దీనిగురించే పెట్టడం జరిగింది· నెలకు ఒకసారి శాసన సభ్యులను పిలిపించి పెర్‌ఫార్మెన్స్ ప్రోగ్రెస్ వివరించాలని అనుకున్నాము· సిన్నటినే ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను· మిగిలిన విషయాలు సంబంధిత అధికారులతో మాట్లాడి తప్పకుండా చర్యలు తీసుకుంటానని మనవిచేస్తున్నాను·

శ్రీ జె· రంగారెడ్డి:– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరత్వరగా పనిజరిగేటట్లు చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు· కానీ పనిమాత్రం త్వరత్వరగా జరగడం లేదు· ఈ సంవత్సరం బడ్జెట్‌లో 100 కోట్ల రూపాయలు కేటాయించి, కేవలం రెండున్నర కోట్లు ఖర్చుపెడితే ఎన్ని సంవత్సరాలు అయితే ఈపని పూర్తి అవుతుందో మాకు అర్థం కావడంలేదు· యుద్ధ ప్రాతిపదికన త్వరత్వరగా పని జరిగేటట్లు, ముఖ్యమంత్రిగారు చొరవతీసుకొని చేస్తేతప్ప పని పూర్తి కాదు· నల్గొండ జిల్లా ప్రజానీకం యొక్క అతి పెద్ద సమస్యగా దీనిని వారు గమనించి, సత్వరమే కావలసిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను·

డా· కోడెల శివప్రసాద రావు:– గౌరవసభ్యులు రంగారెడ్డిగారు చెప్పారు· ఈ ఎస్·ఎల్·బి·సి·కి నాంది పలికి 10 సంవత్సరాలు కావస్తోంది· ఇటీవల వరకు టన్నల్ స్కీమా లేక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమా అని మల్లగుల్లాలు పడి ఇటీవల ఒక స్థిరమైన నిర్ణయం తీసుకొని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారానే దీనిని పూర్తిచేయాలని భావించి మరల 92, 93, 94 సంవత్సరాలలో టన్నెల్ స్కీముద్వారా పూర్తి చేద్దామని నత్తనడక నడిపి పనులు ఆపివేయడం జరిగింది· మాప్రభుత్వం దీనిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తీసుకుంటే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందివడమే కాకుండా నల్గొండ పట్టణంతో సహా 210 గ్రామాలకు మంచినీరు కూడా సరఫరా కావడానికి అవకాశం ఉంటుందని భావించింది· ఇది 1998 నాటికి పూర్తి అవుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– అధ్యక్షా, 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టకుండా ఎట్లా వస్తుంది? కనీసం ఈ మూడు నెలల్లో 50 కోట్ల రూపాయలు ఖర్చుపెడతారా అని అడుగుతున్నాను· దానికి సమాధానం రాలేదు·

డా· కోడెల శివప్రసాద రావు:– అధ్యక్షా, రాఘవరెడ్డిగారికి తెలుసు· ఇటీవల వరకు దీనికి సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్ మీద ఇంకా వివిధ సమస్యల మీద కేసులు కోర్టులో పెండింగ్ ఉండి ఇప్పుడే క్లియర్ అయినాయి· అందువలన ఈ సంవత్సరాంతానికి 10 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, వచ్చే సంవత్సరానికి బడ్జెట్‌లో 125 కోట్ల రూపాయలు కేటాయిస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, ఎస్·ఎల్·బి·సి· లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా అక్కంపల్లి రిజర్వాయరుకు నీరు వస్తుంది· దానితో హైదరాబాద్ సిటీకి కూడా నీరు వస్తుంది· కానీ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌గానీ, శ్రీరాంసాగర్ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ రెండవదశ పనులు గానీ ఇంతవరకు మొదలుపెట్టలేదు· స్టేజి I క్రింద శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు మూడు కాలువలు వున్నాయి· ఈ లక్ష్మి, సరస్వతి, కాకతీయ కాలువల పనులు కూడా పూర్తిచేయకుండా అట్లాగే వదిలివేయడం జరిగింది· దీనివలన తెలంగాణా ప్రాంత ప్రజలకు చాలా అన్యాయం జరుగుతోంది· ఈ కాలువల పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు? కాకతీయ కాలువ ఇంకా 284 కిలోమీటర్లు త్రవ్వవలసి ఉంది కాబట్టి ఎప్పటిలోగా ఈ పనులు పూర్తిచేస్తారు?

డా· కోడెల శివప్రసాద-రావు:– ఎస్·ఆర్·ఎస్·పి· స్టేజ్ II కాకతీయ కెనాల్ 284 కిలోమీటర్లు, ఇది 347 గా పెంచడానికి కడెం కెనాల్ 77వ కిలోమీటరు నుండి 147 కిలోమీటరు వరకు వొడిగించడమే కాకుండా ఆయకట్టును స్టెబిలైజ్ చేసి టైల్ఎండ్‌కు ఆయకట్టు నీరు అందించడం స్టేజ్ II కార్యక్రమం· కాబట్టి సమగ్రంగా పేటన్నింటినీ టైమ్ టు టైమ్ పూర్తిచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– దీనికి ఇంతవరకు ఎంత ఖర్చు పెట్టారనేది చెప్పమనండి·

డా· కోడెల శివప్రసాద రావు:– స్టేజి IIకి 716 కోట్ల 40 లక్షలు శాంక్షన్ కాగా, ఈ సంవత్సరం 65 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది·

శ్రీ ఎ· సుదర్శన్:– అధ్యక్షా, కాంగ్రెస్ పాలన నుండి నత్తనడక నడుస్తూ, ఏమాత్రం పట్టించుకోకుండా వున్న ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధిలో వున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· శ్రీరాంసాగర్ మొదటిదశ పూర్తి కాలేదు· రెండవదశ గురించి పట్టించుకోవడంలేదు· గోదావరిలో నీరు పుష్కలంగా వున్నాయి· రెండవదశలో 5 లక్షల ఎకరాలకు సాగునీరు పారే అవకాశం ఉంది· కృష్ణాజలాలకు వివాదం ఉందిగానీ, గోదావరి జలాలకు లేదు· రెండవదశ చేపడతామ అంటున్నారు గానీ ఎప్పుడు చేపడతారు అనేది తెలుపవలసి ఉంది· కనీసం 96–97 బడ్జెట్‌లోనయినా చేపట్టాలని కోరుతున్నాను·

డా· కోడెల శివప్రసాద రావు:– గౌరవసభ్యులు చేసిన సూచనను తప్పకుండా పరిశీలిస్తానని మనవిచేస్తున్నాను·

శ్రీ సిహెచ్· రాజేశ్వర రావు:– అధ్యక్షా, ఈ శాసనసభ ఇప్పటి వరకు ఎన్నో చర్యలకు గురయి అనేకానేక వాగ్దానాలు చేసి, వాగ్దానభంగాలు జరిగిన పరిస్థితి ఉంది· తెలంగాణా ప్రాంతంలోని 5, 6 జిల్లాలలో ఈ రెండు ~~ప్రాజెక్టుల కోసం పోరాడుతున్న~~ రైతాంగానికి చాలా పెద్ద ఆశాభంగం జరుగుతోంది· కారణం ఏమిటంటే ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే· బడ్జెట్‌లో ఏమన్నా శాంక్షన్ చేసినా సరిగా ఖర్చుపెట్టరు· ప్రపంచ బ్యాంకు ఇస్తామంటే మ్యాచింగ్‌గ్రాంటు ఇవ్వలేకపోవడంతో ఆ డబ్బు తీసుకోలేని పరిస్థితిలో ఉద్దేశ్య పూర్వకంగా, చిత్తశుద్ధి లేకపోవడం వలన పక్కకు పెట్టడంతో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతోంది· ఇప్పుడయినా ప్రభుత్వం ఈ మార్చిలోపల ఎస్·ఎల్·బి·సికి కేటాయించిన 100 కోట్లు, ఎస్·ఆర్·ఎస్·పికి కేటాయించిన డబ్బు ఖర్చు పెడతారా? ఆ విధంగా ఖర్చు పెట్టే ఎస్యూరెన్స్ ఇవ్వకపోతే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించడమే· ప్రభుత్వానికి బాధ్యత లేదని ప్రకటించాల్సి వస్తుందని మనవి చేస్తున్నాను· మంత్రిగారు ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంది· కేంద్రం నుండి కొన్ని కంపెనీయింట్లు వచ్చినా ఖర్చు పెట్టే అధికారం మనకు ఉంది· ఖర్చు పెడతారా లేదా?

డా· కోడెల శివప్రసాద రావు:- గౌరవ సభ్యులు రాజేశ్వర రావుగారు చెప్పినట్లు గతంలో సంగతి చెప్పలేముగానీ, ఈ ప్రభుత్వం మాత్రం తెలంగాణా ప్రాంతానికి నీరు అందించాలనే కృతనిశ్చయంతో ఉంది· ఎస్·ఆర్·ఎస్·పి·ని డెవలప్ చేసుకోని స్టేజి· 2 కి తీసుకువెళ్లి, ఆయకట్టు నీరు అందించాలనే కృతనిశ్చయంతో ఉందని మనవిచేస్తున్నాను· 10·00 వరల్డ్ బ్యాంక్ సంగతి వచినపుడు ఎస్·ఎల్·బి·సి· మీద మనం చేపట్టే ఉ· కార్యక్రమానికి సంబంధించి సర్‌ప్లస్ వాటర్స్ అనుమతి లేకుండా ఉపయోగిస్తున్నాము కాబట్టి వరల్డ్ బ్యాంకు ఎయిడ్ వచ్చే అవకాశం తక్కువ· ఎస్·ఆర్·బి·సి· విషయానికి వచ్చినప్పుడు వచ్చే సంవత్సరం కోరినంత విధంగా నిధులు కేటాయించి, ఎస్·ఆర్·ఎస్·పి స్టేజ్-11 చేపడతామని మనవి చేస్తున్నాను·

డా· డి·ఎల్· రవీంద్రా రెడ్డి (మైదుకురు):- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఎస్·ఎల్·బి·సి· ఎత్తిపోతల పధకానికి 159 మిలియన్ యూనిట్ల విద్యుచ్ఛక్తి కావాలని చెప్పారు· ప్రాజెక్టు డిమాండు 9వ ప్లానులో, వంద్రబాబు నాయుడు గారు ఆర్థిక శాఖామాత్యులుగా ఉన్నపుడు 15,000 మెగావాట్లని చెప్పారు· ఈ పరిస్థితులలో ఎత్తిపోతల పధకానికి అవసరమైన విద్యుచ్ఛక్తి సమకూర్చగలమా అనేది ప్రశ్న· ఇంక రెండో విషయం ఏమిటంటే, టన్నెల్ ద్వారా నీటిని సరఫరా చేసే అవకాశాన్ని వున పరిశీలించమని కోరుతున్నాను· 2,000 సం·లోగా ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలి కాబట్టి దీనికి ఏ విధంగా పనులు సమకూరుస్తారని అడుగుతున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:- అధ్యక్షా, మీరు కూడా ఒక శాసన సభ్యులుగా కాని, స్వీకరుగా గాని ఎన్నో సందర్భాలలో అనేక చర్చలు చూశారు· ప్రభుత్వంలో ఎవరున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా, యంత్రాంగం మారలేదు· మన ఆర్థిక పరిస్థితి కూడా బాగాలేదు· ఎన్నో తెలుసుకో వలసిన ప్రశ్నలు ఉన్నాయి ప్రాజెక్టులు ఇంప్లిమెంటు కావాలంటే, ఎన్నో సజెషన్లు మంత్రిగారికి కావాలి ఈ శ్రీశైలం ప్రాజెక్టుకు కావలసిన నిధులను ప్రపంచ బ్యాంకు సహాయంతో కాని, లేక మరేదో సహాయంతో కాని సమకూర్చుకోవాలి తప్ప ఈ ప్రభుత్వం ఖర్చుపెట్టే పరిస్థితి లేదు· మంత్రిగారి ఛాంబరులో ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయమనండి అలా చేస్తే, కొన్ని సజెషన్స్ తీసుకోవచ్చు· మా అనుమానాలు కూడా తీరే అవకాశం ఉంటుంది·

Mr. Speaker:- The Minister will hold a meeting with all the political parties.

(అంతరాయం)

శ్రీ పి· జనార్థన్ రెడ్డి:- ఇది అందరికీ సంబంధం ఉన్న సమస్య· తెలంగాణా ప్రాంత ప్రజలందరికీ సంబంధించింది· శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు కాని, శ్రీరాం సాగర్ రెండవ దశకు కాని బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసిన అమౌంట్ ఒట్టిగా తెలంగాణా ప్రజల

కళ్ళు తుడవడానికే ఉపయోగపడుతుంది· ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు· రు· 1248 కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామని అన్నారు కాని, ఇప్పటి దాకా రు· 100, రు· 200 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు· శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కు కాని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశకు కాని మీరు కేటాయించిన డబ్బు అసలు ఖర్చు పెట్టలేదు· ఈ ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతానికి జీవనాడి వంటివి· ఈ ప్రభుత్వం, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు వెళ్ దగ్గరకు వచ్చి అల్లరి చేశారు· వారు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత, రామారావుగారు కాని, చంద్రబాబు నాయుడుగారు కాని, ఆ విషయం మరచిపోవడం జరుగుతోంది· డబ్బు లేని పెట్టుబడి ఒకటి ముఖ్యమంత్రిగారి దగ్గర ఉంది· రేపటికి మాటిక సమీక్ష చేస్తాను, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడతా ననే డబ్బు లేని పెట్టుబడిని ముఖ్యమంత్రి వినియోగించుకుంటున్నారు·

తెలంగాణా ప్రాంత ప్రజలకూ, రెతాంగానికి అన్యాయం జరుగుతోంది· దీనికి ప్రొటెస్ట్‌గా మా పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము·

(కాంగ్రెసు పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– నేను క్యాటగిరికల్‌గా ప్రభుత్వాన్ని ఒక్కటే అడిగాను· మీరు 100 కోట్ల రూపాయలు కేటాయించారు· ఆ రు· 100 కోట్లలో కనీసం రు·50·00 కోట్లు ఈ మార్చి నెలాఖరులోపల ఖర్చు చేస్తారా అని అడిగాను· వారు రు· 15·00 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు· మరి అటువంటప్పుడు రు· 100·00 కోట్లు కేటాయించామని చెప్పడం మోసం చేయడం కాదా అని అడుగుతున్నాను· రు· 50 00 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోతే, ఈ ప్రాజెక్టు ఎలా పూర్తవుతుంది? కనీసం ఈ మార్చి లోపల రు· 50·00 కోట్లు ఖర్చు చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– అది అయిపోయింది· మినిస్టర్ రిప్లయి చెప్పారు·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి.– మినిస్టర్ చెప్పలేదు· రు· 50·00 కోట్లు ఖర్చు చేస్తామనే మాట మంత్రిగారు చెప్పలేదు·

డా· కోడెల శివప్రసాద రావు:– గౌరవ సభ్యులు సూచనలు ఇచ్చారు, సలహాలు చెబుతామని అన్నారు, వాటిని సవినయంగా స్వీకరిస్తాను· కాని వాకౌట్ చేసే ముందు గౌరవ సభ్యులు ఒక్కటి అలోచించవలసి ఉంది· వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎంత కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారు? పెద్దలు రాజేశ్వర రావుగారు, రాఘవ రెడ్డిగారు చెప్పిన సలహాలను తప్పకుండా స్వీకరిస్తాము· మా ఛాంబరులో పెద్దలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, వారి సూచనలు, సలహాలు లెక్కలోకి తీసుకుని రాబోయే బడ్జెట్‌లో···

(అంతరాయం)

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– రు· 50·00 కోట్లు అయినా ఈ మార్చిలోగా ఖర్చు చేస్తారా అని అడిగితే, సమావేశానికి పిలుస్తానని అంటారేమిటి? సమావేశానికి పిలిస్తే, రు· 50·00 కోట్లు వస్తాయా? మీరు రు· 100 కోట్లు కేటాయించారు· మార్చిలోపల ఎస్·ఎల్·బి·సి·కి రు· 50·00 కోట్లయినా ఖర్చు చేయగలరా? లేనట్లయితే 1998 నాటికి మీరు నీళ్లు ఎలా ఇస్తారు? వాళ్లు 5 సంవత్సరాలు ఇలాగే చెప్పి మోసం చేశారు· ఇప్పుడు మీరు అదే పరిస్థితి తెస్తున్నారు· మేము పదే పదే మోసగించబడడానికి దొరికామా?

Mr. Speaker:- Take your own decision.

(అంతరాయం)

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– నేను శాసన సభ్యుడిగా ఉన్న ఈ 25 సంవత్సరాలలో ఒకే ఒక సందర్భంలో పోడియం దగ్గరకు వచ్చాను· వేరే సందర్భంలో కాదు·

శ్రీ పి· నాగేశ్వర రావు:– మేము ఒకటి డిమాండ్ చేస్తున్నామూ· దానికి బడ్జెట్ శాంక్షన్ ఉంది· రు· 100 కోట్లు ఎస్·ఎల్·బి·సి·కి, రు· 175·00 కోట్లు ఎస్·ఆర్·ఎస్·పి·కి బడ్జెట్‌లో కేటాయించింది ఖర్చు పెడతారా లేదా అనేది చెప్పాలి· మేము ఖర్చు పెట్టలేము అంటే, We will take our own decision. There is nothing wrong in it.

డా· కోడెల శివప్రసాద రావు:– అధ్యక్షా, నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· There is nothing to hide, ఎంత ఖర్చు పెట్టామో చెప్పాము, ఎంత ఖర్చు పెట్టబోతున్నామో చెప్పాము· కొన్ని టెక్నికల్ ప్రాబ్లెమ్స్ వస్తాయి ల్యాండ్ అక్విజిషన్‌లో కానీ, ఎగ్జిక్యూషన్‌లో కానీ· నేను వచ్చే సంవత్సరానికి రు· 120·000 కోట్లు కేటాయించి ఖర్చు చేసుకుందామని చెబుతున్నాను· ఇప్పుడు రు· 50·00 కోట్లు ఖర్చు పెట్టమని అంటున్నారు· ఖర్చు పెట్టే విధానం కావాలి ఈ 3 నెలలలో· నిధులు దుర్వినియోగం అయ్యే కంటే, ప్రతి ఒక్క పైసా సక్రమంగా ఖర్చు కాబడాలి· రు·50·00 కోట్లు ఖర్చు పెట్టడం టార్గెట్ కాదు· రాగల 3 నెలల కాలంలో రు· 15·00 కోట్లు ఖర్చు పెడతాము· వచ్చే బడ్జెట్‌లో ఎక్కువ మొత్తం కేటాయించుకుని, ఖర్చు పెడదాము· పనులు పూర్తయ్యేలా చూస్తాము·

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- Please... I cannot allow more than this. Whatever the Minister can, he has answered.

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– ఎంతసేపు చెప్పినా మంత్రిగారు రు· 15·00 కోట్ల మాత్రం ఖర్చు పెడతాము ఈ 4 నెలల్లో అంటున్నారు· రు· 100 కోట్లు కేటాయించింది ఒట్టిదే అని వారంటున్నారు· రు· 50·00 కోట్లయినా ఖర్చు పెడతారా అంటే లేదని అంటున్నారు· ఈ ప్రభుత్వం పదే పదే ప్రజలను మోసగించడానికి పూనుకుంది కాబట్టి దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము·

(సి·పి·ఐ (ఎం) పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పి· నాగేశ్వర రావు:– తెలంగాణా ప్రాంత ప్రజల ప్రధానమైన సమస్య అయిన ఈ సమస్య చాలా సార్లు చర్చించబడి, గత ప్రభుత్వం ప్రజలను మోసగించింది· ఈ ప్రభుత్వానికి ఎంతో ఆశలతో ఓట్లు వేశారు· కాని బడ్జెట్‌లో శాంక్షన్ అయిన అమౌంట్ యొక్క శాంక్షిటీని కూడా అపభ్రిష్టం చేసేపరిస్థితులలో ప్రభుత్వం నడుస్తోంది· బడ్జెట్ శాంక్షిటీకి పిలువలేని పరిస్థితులున్నాయి· అంత ఖర్చు పెట్టలేము, రు· 15·00 కోట్లు ఖర్చు చేస్తాము, ఎస్·ఎల్·బి·సి·కి, ఎస్·ఆర్·ఎస్·పి·కి టెండర్లు పిలుస్తాము, ఏమీ ఖర్చు పెట్టలేదు అనే నైరాశ్యమైన సమాధానం తెలంగాణా ప్రజలను సంతృప్తి పరిచే విధంగా లేదు· ఈ ప్రభుత్వం స్పష్టమయిన హామీ ఇవ్వలేనందున, నిరసనగా మా పార్టీ సభ్యులం అంతా వాకౌట్ చేస్తున్నాము·

10·10 ఉ·

(సి·పి·ఐ·కి చెందిన గౌరవ సభ్యులందరూ వాకౌట్ చేశారు)

శ్రీ ఆర్· దామోదర్ రెడ్డి:– ఈ ఇరిగేషన్ ప్రాజెక్ట్ విషయంలో ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ ముఖ్యమంత్రి వచ్చినా తెలంగాణాకి చాలా అన్యాయం చేస్తూ వచ్చారు· కోస్తా ప్రాంతపు ముఖ్యమంత్రి వస్తే సర్కారు జిల్లాలకు, రాయలసీమ ప్రాంతపు ముఖ్యమంత్రి రాయలసీమకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది· రాయలసీమ ప్రాంతపు ముఖ్యమంత్రి ఏ కిన్నరెన్ను లేకున్నా తెలుగుగంగ, శ్రీశైలం టైట్ బ్యాంక్ కెనాల్ వేయడం జరిగింది· అదే కాకుండా హెడ్ రెగ్యులేటర్ ఎస్·ఆర్·బి·సి·కి టెక్నికల్‌గా శాంక్షన్ అయిన దానికన్నా ఎక్కువ చేశారు· దాని మీద అబ్జెక్షన్ చెప్పేందుకు రాయలసీమవారు ఒక ఏజిటేషన్ చేస్తే ముఖ్యమంత్రిగారు ఆనాడు ఆ విధంగా చేశారు· తెలంగాణాలో మొత్తం 1969, 1971లో అంటే రెండు ఎజిటేషన్స్ తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని ప్రత్యేకంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ గురించి చేయడం జరిగింది· ఇక ముందు కూడా ఎజిటేషన్ రాబోతోంది· మా జిల్లాలో జలసాధన సమితి ద్వారా ఎన్నో విజ్ఞాపనలు ప్రభుత్వానికి అందచేయడం జరిగింది· అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎస్·ఎల్·బి·సి గురించి పోరాడడం జరిగింది· ఒకసారి టన్నెల్ మరోకసారి లెఫ్ట్ ఇరిగేషన్ అని చెప్పి కాలయాపన చేయడంతప్ప ఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు· ఈనాడు లెఫ్ట్ ఇరిగేషన్ అంటున్నారు· టన్నెల్ దీనికి సరయిన సూచన· లెఫ్ట్ తాగ్గాటికంకాని ఇక్కడి నుండి కరెంట్ తీసుకువస్తారు· శ్రీరాంసాగర్ రెండవ దశ ఈ వరల్డ్ బ్యాంక్ ప్యాకేజీలో

లేదు· ప్రభుత్వం సరయిన సమాధానం ఇవ్వడం లేదు· గత బడ్జెట్‌లో రు· 100 కోట్లు ఎస్·ఎల్·బి·సి· ఎస్·ఆర్·ఎస్·పి·కి, కేటాయించిన దానిని ఈనాడు ప్రభుత్వం ఖర్చు పెట్టడం లేదు· దీనికి నిరసనగా డి·పి·ఎఫ్ తరపున వాకౌట్ చేస్తున్నాము·

(గౌరవసభ్యులు శ్రీ ఆర్· దామోదర్ రెడ్డి, శ్రీ పి· పురుషోత్తమ రావు వాకౌట్ చేశారు)

శ్రీ సివెచ్· విద్యాసాగర రావు:- అధ్యక్ష, తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోందనే అంశం వచ్చింది· అందులో మంత్రిగారు ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారు కావడం వల్లే కావాలని చేస్తున్నారని అనడం లేదు· ఇందులో ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నది అనేది కాకుండా, గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం అనేది ఆలోచించకుండా ఉన్నత స్థాయి సమావేశం పెట్టాలి· సర్‌ప్లస్ వాటర్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం తీసుకుపోతామన్నారు· సరప్లస్ వాటర్ లెఫ్ట్ కెనాల్‌కి ఉంది· పోలిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి సర్‌ప్లస్ వాటర్ పోయే అవకాశం ఉంటుంది· కానీ శ్రీశైలం ప్రాజెక్ట్‌లో టన్నల్ ద్వారా అయినా లేదా లిఫ్ట్ ద్వారా అయినా సర్‌ప్లస్ వాటర్‌ని ఉపయోగించలేదు· సర్‌ప్లస్ వాటర్‌తో వీరు ప్రాజెక్టు చేపడుదామంటే సెంట్రల్ వాటర్ కమీషన్ అయినా ఎవరయినా క్లియరెన్స్ ఇచ్చే ప్రసక్తి లేదు· నల్గొండ జిల్లా ఎం·ఎల్·ఏలతో మాట్లాడమంటున్నారు· వారు మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు· దీనికిగాను హైదరాబాదులో అన్ని రాజకీయపార్టీలవారితోనూ, సాంకేతిక నిపుణులలోను సంప్రదించవలసిన అవసరం ఉంది· శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ గురించి వస్తే చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా చెంగారెడ్డి ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు నాలుగు సప్లిమెంటరీ స్కీమ్స్ మంజూరయితే కేవలం రు· 4 కోట్లకు జి·వో· వస్తే ఇంతవరకూ టెండర్స్ పిలవలేదు· ఇవన్నీ పరిష్కారం కావాలంటే మంత్రిగారు దీని గురించి తెలపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను·

Mr. Speaker:- I do not allow any questions. No supplementaries please.

Sri Ch. Vidyasagar Rao:- Sir, let the Minister call for a meeting please. When an accusation has come I have to reply Sir.

Mr. Speaker:- Don't raise all those things. Then, I have to go to the next item please. I will not allow any discussion.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- వారిని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమనండి· అధికారులతో చర్చించమనండి· కేవలం కొంత మందితో చర్చించి ఈ విధంగా వేయడం బాగా లేదు· మంత్రిగారిని వీటన్నింటికి సమాధానం చెప్పమనండి· sir, don't me for staging a walk out. I am finally requesting the Minister to answer it.

Mr. Speaker:- He has agreed to convene a meeting. Minister garu, you please, convene a meeting of all party leaders.

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:- సెషన్స్ అయ్యే లోపల పెట్టమనండి·

Mr. Speaker:- Ministergaru, you convene a meeting.

శ్రీ కె· సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల).- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు మాట్లాడినప్పుడు తెలుగుగంగకి ఎంతో ఖర్చు పెట్టారని చెప్పారు· అయన బాధ పడుతున్నారు· ఇది న్యాయం కాదు· దాని పరిస్థితి దీనికన్నా అధ్వాన్నంగా ఉంది· విద్యాసాగర రావుగారు మాట్లాడినప్పుడు రాయలసీమకి మాత్రమే సర్ప్లస్ వాటర్ ఇవ్వవచ్చు దానికి పొజిటివిటి ఉంది, తెలంగాణాకి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు· సర్ప్లస్ వాటర్ మాకు ఇవ్వగలిగితే ప్రపంచంలో అందరికీ ఇవ్వగలరు··

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:- ఇప్పుడు రాయలసీమ ప్రాంతానికి సర్ప్లస్ వాటర్ కాదు· నికర జలాలు కేటాయించాలని అన్నాము· తెలుగు గంగ ద్వారా నికర జలాలు కేటాయించాలని చెప్పడం జరిగింది· సర్ప్లస్ వాటర్ రాయలసీమకి పోవడం గాని అభ్యంతరం లేదు· 884 లెవల్ అని అంటున్నాను· ఆ లెవల్‌లో పోయే అవకాశం ఉంటుంది· క్రింది లెవెల్‌లో పోయే అవకాశం లేదని అన్నాను·

బంజరు భూముల అభివృద్ధి పథకం

33-

*1152- శ్రీ పి· కేశవ (ఉరవకొండ):- పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సమీకృత బంజరు భూమి అభివృద్ధి పథకం (ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ల్యాండ్ డెవలప్ మెంట్ స్కీమ్) క్రింద బంజరు భూముల అభివృద్ధికై రాష్ట్రంలో ఏవైనా పథకాలను చేపట్టినారా; అయినచో, వాటి వివరములేవి;

(ఆ) ఈ పథకం క్రింద అనంతపురం జిల్లాలో ఏవైనా అభివృద్ధి పథకములను చేపట్టినారా; అయినచో, వాటి వివరములేవి;

(ఇ) ఉరవకొండ నియోజకవర్గంలో లభ్యమయ్యే బంజరు భూమి విస్తీర్ణమెంత?

పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి (శ్రీ కె· విద్యాధర రావు).– (అ) అవునండీ, వివరణ సభాసమక్షంలో ఉంచడమైనది·

(ఆ) అవునండీ· ఒక పథకాన్ని చేపట్టడం జరిగింది·

వరుస సంఖ్య·	డి·అర్·డి·ఎ/ ప్రాజెక్టు·	అమోదం పొందిన మొత్తం వ్యయం (రూ· లక్షలలో)·	అమలు పరచేకాలం
(1)	(2)	(3)	(4)
1·	అనంతపురం	316·40	1992–93 నుండి 1996–97 వరకు

విడుదలలు (రూ· లక్షలలో)·					చేసిన మొత్తం వ్యయం·
1991–92	1992–93	1993–94	1994–95	మొత్తం	
(5)	(6)	(7)	(8)	(9)	(10)
–	42·90	30·00	50·00	122·90	145·76

(ఇ) ఉరవకొండ శాసనసభ నియోజక వర్గంలో 12,650 హెక్టార్లు మేరకు బంజరు భూమి లభ్యంగా ఉంది· ఈ నియోజక వర్గంలో మండలం వారీగా లభ్యంగా వున్న బంజరు భూమి విస్తీర్ణం ఈ క్రింద పేర్కొన్న విధంగా వుంది·

1· ఉరవకొండ	..	3300	హెక్టార్లు
2· వజ్రకరూర్	..	2000	హెక్టార్లు
3· సిదపానక	..	2000	హెక్టార్లు
4· గుంతకల్లు	..	2150	హెక్టార్లు
5· పామిడి	..	2000	హెక్టార్లు
6· కన్‌కల్	..	1200	హెక్టార్లు
	మొత్తం:	12650	హెక్టార్లు

సమగ్ర బంజరు భూమి అభివృద్ధి కార్యక్రమం

వరుస సంఖ్య	డిఆర్‌డిఏ/ప్రాజెక్టు	ఆమోదించిన మొత్తం వ్యయం	అమలు పరచేకాలం
1·	చిత్తూరు (పశ్చిమ)	491·00	1992-93 నుండి 1996-97 వరకు
2·	చిత్తూరు (తూర్పు)	380·59	1992-93 నుండి 1996-97 వరకు
3·	నల్గొండ - I	362·55	1992-93 నుండి 1995-96 వరకు
4·	నల్గొండ - II	302·09	1992-93 నుండి 1995-96 వరకు
5··	అనంతపురం	316·40	1992-93 నుండి 1996-97 వరకు
6·	కడప	110·00	1993-94 నుండి 1996-97 వరకు
7·	మహబూబ్ నగర్-I	362·38	1993-94 నుండి 1997-98 వరకు
8·	మహబూబ్ నగర్-II	362·27	1993-94 నుండి 1997-98 వరకు
9·	నెల్లూరు-I	416·72	1993-94 నుండి 1996-97 వరకు
10·	విజయనగరం	381·05	1993-94 నుండి 1998-99 వరకు
11·	నిజామాబాదు	357·56	1993-94 నుండి 1997-98 వరకు
12·	ప్రకాశం (జీడిమామిడి)	21·33	1993-94 నుండి 1997-98 వరకు
13·	విశాఖపట్టణం	422·04	1993-94 నుండి 1997-98 వరకు
14·	కరీంనగరు	418·00	1994-95 నుండి 1998-99 వరకు
15·	రంగారెడ్డి	485·64	1994-95 నుండి 1998-99 వరకు
16·	నెల్లూరు - II	418·69	1994-95 నుండి 1997-98 వరకు
		5594·30	

శ్రీ పి· కేశవ్:– గౌరవ మంత్రివర్యులు సభ ముందు చాలా సమాచారం ఉంచారు· దానికి ధన్యవాదాలు· అయితే నాకు కావలసిన సమాచారం ఇందులో లేదు· ఇంతవరకు సభలో చెప్పినట్లు ఎంత సొమ్ము ఖర్చు పెట్టారో చెప్పమనండి· ఏ పథకాలకు, ఏ ప్రాంతాలలోన ఖర్చు పెట్టారో ఆ వివరాలు ఇవ్వలేదు· రెండవ ప్రశ్నకి క్లారిఫికేషన్ క్లియర్‌గా రాలేదు· అది సప్లిమెంటరీ కాదు· ఆపథకం ఏమిటని అడిగినా చెప్పలేదు· సప్లిమెంటరీకి వచ్చినప్పుడు మీ ప్రశ్న పర్టికులర్‌గా అడిగాను· ఏ ఏరియాలో ఏ ప్రోగ్రామ్, ఎంత ఫండ్స్‌తో చేపట్టారో చెప్పవలసిందిగా అడిగాను· భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తరఫునుండి సాగు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చి వారికి ఆర్థిక సహాయం అందచేసి ఈ వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద ఫ్యూరల్‌వుడ్ డెవలప్‌మెంట్‌కిగాను ఫారెస్ట్ డెవలప్‌మెంట్ యాక్ట్ క్రింద ప్రభుత్వం ఏమయినా చేపడుతుందా?

శ్రీ కె· విద్యాధర రావు:– అనంతపురం జిల్లాలో ఏమయినా అటువంటి పథకాలను చేపట్టడం జరిగిందా? ఈ పథకాలు చేపట్టినట్లయితే వాటి వివరాలు ఏమని వారు అడిగారు· అనంతపురం జిల్లాలో ఒక పథకాన్ని చేపట్టడం జరిగింది· అది రు· 316·00 లక్షలని స్పష్టంగా చెప్పాను· అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గ్, ఖంబదూర్ మండలాలలో 5,240 హెక్టార్లు డెవలప్ చేయడానికి వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద చేయడం జరిగింది·

Mr. Speaker:– (Addressing Sri Vidyadhara Rao) You have to address the Chair.

10·20 ఉ· శ్రీ కె· విద్యాధర రావు:– ఐ ఆమ్ సారీ అధ్యక్షా· నేను ఇందాకే మనవి చేశాను· 5240 హెక్టార్లు రెండు మండలాలలో, 18 గ్రామాలలో చేపట్టడం జరిగింది· దీనికి 316 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం కూడా జరిగింది· వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ క్రింద, సాయిల్ మరియు మాయిశ్చర్ కన్‌జర్వేషన్ క్రింద, అఫారెస్టేషన్ క్రింద ఖర్చు పెట్టడం జరిగింది· మొక్కలు నాటడం క్రింద, కందకాల చుట్టూ పశువులు వెళ్లడానికి వీలు లేకుండా, సాయిల్ సెడిమెంటేషన్ లేకుండా రిచ్‌నెస్ ఆఫ్ ది సాయిల్ పెంచడం గురించి ఖర్చు చేయడం జరిగింది·

జిల్లా ముఖ్య కేంద్రాలలో పోలీసు సిబ్బందికి అనుపత్తులు

34–

*1821– శ్రీ కర్రి సుబ్బారెడ్డి:– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పోలీసుశాఖ ఉద్యోగులకు, వారికుటుంబ సభ్యులకు వైద్య సహాయం అందించుటకు అన్ని జిల్లా ముఖ్య కేంద్రాలలో అనుపత్తులను నెలకొల్పుటకు ప్రభుత్వం అంగీకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ఒప్పందం అమలు జరిగినదా; అయినచో, ఇప్పటివరకు అద్దె ఆసుపత్రులను ఏ ఏ జిల్లాలో నెలకొల్పిరి?

ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా· మెట్ల సత్యనారాయణ రావు:- (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ కె· సుబ్బా రెడ్డి:- అధ్యక్షా, పోలీసు ఉద్యోగుల సంఘంతో చర్చలు జరిపినప్పుడు వారికి ప్రతి జిల్లా సెంటర్‌లో ఆసుపత్రులు వొప్పెడ్ చేస్తామని ప్రత్యేకమైన అగ్రిమెంటు ఉంది· అది మంత్రిగారి దృష్టిలోకి వచ్చిందో రాలేదో తెలియదు· పోలీసు ఉద్యోగస్థులకు ప్రత్యేకంగా ఆసుపత్రులు ఏర్పాటు చేయడం చాలా అవసరం· సామాన్యంగా వచ్చే జబ్బులే కాక వారికి ప్రత్యేకమైన జబ్బులు వస్తున్నాయి· ప్రత్యేకంగా స్పెకలాజికల్‌గా ట్రీట్ చేయడానికి ఆసుపత్రులు పెట్టడం మంచిదని ప్రభుత్వానికి నేను సలహా ఇస్తున్నాను· ఆ విధంగా ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను? అలా చేస్తారా? లేదా?

డా· మెట్ల సత్యనారాయణ రావు:- అధ్యక్షా, 1991వ సంవత్సరం జూన్ నెలలో హోం శాఖ వారి నుండి పోలీస్ ఆసుపత్రుల నిర్మాణం గురించి ఒక ప్రతిపాదన మెడికల్ అండ్ హెల్త్ శాఖకు వచ్చింది· అప్పుడు మెడికల్ అండ్ హెల్త్ శాఖ వారు కొన్ని ప్రతిపాదనలు చేస్తూ హోంశాఖ వారికి 10 పడకల ఆసుపత్రి కట్టడానికి, ఒక్కొక్క దానికి 6 లక్షల 75 వేల రూపాయలు ఔతుందని, దానిని హోం శాఖ వారే భరించాలని, అలా కొన్ని స్పెసిఫికేషన్స్ ప్రకారం కట్టిస్తే ఆసుపత్రి పెట్టడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు· హోం శాఖ ఇంత వరకు ఏ విధమైన సమాచారం ఇవ్వలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను· ఆ విధంగా హోంశాఖ ముందుకు వస్తే తప్పకుండా ఈ ప్రతిపాదన తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను·

Mr. Speaker:- Question No: 1989 is postponed at the request of the Minister.

Now, Question No: 1191, Minister for Civil Supplies.

Sri P. Nageswara Rao:- Mr. Speaker Sir, the Minister is not here. It should go on record Sir.

Mr. Speaker:- Yes - I am going on record, why are you in hurry please. I will takeup that question later on. I am directing the Minister for Legislative Affairs to alert the

Ministers to be present in the House when the questions pertaining to them are to be answered. Please alert the Ministers. The Minister for Civil Supplies is not here. Please send for him.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I apologies for that and I will see that such things do not happen.

Mr. Speaker:- Question No: 2038, Minister for Minor Irrigation please.

రంగారెడ్డి జిల్లాలో చిన్నతరహా నీటి పారుదల క్రింద ఉన్న సాగుభూమి

37-

*2083- సర్వశ్రీ ఎన్· రఘురామ్ (జగ్గయ్యపేట), ఎస్· మధుసూదనాచారి (శ్యాంపేట), బి· నర్సింహులు (షాద్‌నగర్):- చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఈసి, మూసీ, కాగ్నా, కాక్రవేణి నదులు ప్రవహిస్తున్న రంగారెడ్డి జిల్లాలోని మొత్తం ప్రాంతంలో కేవలం 9·5 శాతం భూమి మాత్రమే సాగులోనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) కాక్రవేణి నదిపై శివసాగర్ ప్రాజెక్టు కోసం, పెద్దెముల్ మండలం ఖానాపూర్ సమీపంలో ఒక ప్రాజెక్టు కోసం, ఇందూర్ సమీపంలో ఒక ప్రాజెక్టు కోసం బషీరాబాద్ మండలం మైల్వర్‌వద్ద మరొక ప్రాజెక్టు కోసం సర్వేలను పూర్తి చేయడం జరిగినదా;

(ఇ) అయినచో, సదరు చిన్నతరహా నీటి పారుదల ప్రాజెక్టుల పని నిర్వహణకు ప్రస్తుతమున్న ప్రాజెక్టుల పని ఆధునికీకరించుటకు కూడా తీసుకున్న చర్యలెవ్వి?

చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- (అ) అవునండీ· రంగారెడ్డి జిల్లాలో 5·71 లక్షల హెక్టార్లు విస్తీర్ణం మేరకు సాగు చేయదగిన భూమి వుంది· ఈ విస్తీర్ణంలో నుంచి 54,000 హెక్టార్ల భూమి వివిధ సాగునీటి వనరుల క్రింద సాగు అవుతున్నది· ప్రైవేటు బావులు, ఎత్తిపోతల పథకాల క్రింద సాగు·అయ్యే భూమి కూడ ఇందులో చేరివుంది· ఈ మొత్తం విస్తీర్ణం గల భూమి, జిల్లాలో సాగు అయ్యే భూమి విస్తీర్ణంలో 9·5 శాతంగా మాత్రమే వుంది·

(ఆ) రూ· 146·00 లక్షల అంచనా వ్యయంతో 1800 ఎకరాల ఆయకట్టును సాగు చేయటానికి యాలాల్ మండలం, యాలాల్ గ్రామం వద్ద కాక్రవేణి నదిపై ఒక చిన్నతరహా సాగునీటి పథకాన్ని (శివసాగర్ ప్రాజెక్టు) గురించి దర్యాప్తు చేయడం జరిగింది· మిగిలిన పథకాలన్నీ నియంత్రిత బేసిన్‌లో ఉండడం మూలాన ఆ జిల్లాలోని హైదరాబాదు నగరానికి సంబంధించినటువంటి హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ త్రాగునీటి అవసరాల ప్రాజెక్టులపైన ఉన్నటువంటి తతిమా కాగ్నా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టులను చేపట్టడానికి వీలుకాని పక్షంలోనే వాటిని దర్యాప్తు చేయలేదని సమాధానం చెపుతూ కాక్రవేణి ప్రాజక్టు మీద ఉన్నటువంటి ఈ ప్రాజెక్టునీ వచ్చే సంవత్సరం చేపట్టడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను·

శ్రీ ఎన్· రఘురాం:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ కేవలం రంగారెడ్డి జిల్లాలో 9·5 శాతం మాత్రం భూమికే సాగునీటి వసతి ఉందని చెపుతున్నారు· రాష్ట్రం మొత్తానికి సగటున ముప్పై శాతం అయితే అందులో రంగారెడ్డి జిల్లాకి కేవలం 9·5 శాతం మాత్రమే· అయితే రంగారెడ్డి జిల్లాలో పూర్తిగా నీటి వనరుల లభ్యత ఏ మేరకు ఉంది? ఇంత వరకు సర్వే చేయకపోయిన మాట వాస్తవమేనా? ఈ 9·5 శాతం నుంచి 15 శాతం పెంచే అవకాశం ఏమైనా ఉందా? తెలియజేయాలని కోరుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది· రంగారెడ్డి జిల్లాకి సంబంధించి కృష్ణా, గోదావరి బేసిన్‌లో నియంత్రిత బేసిన్‌గా నిర్దేశించడం జరిగింది· అందులో ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టడానికి వీలు లేదు· మిగిలిన ప్రాంతాలలో భూగర్భ జలాలు, పర్కులేషన్ ట్యాంకులు మిగిలిన చిన్నతరహా నీటి పారుదల పథకాలు చేపట్టడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరిగింది·

గిరిజన ఉప ప్రణాళిక క్రింద ఉన్న గ్రామాలలో బియ్యం సరఫరా

30–

*1191– శ్రీ పి· పురుషోత్తం రావు (సిరిపూర్):– పౌర సరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) రాష్ట్రంలోని గిరిజన ఉప ప్రణాళిక క్రింద ఉన్న గ్రామాలలోను ఏజెన్సీ ప్రాంతాలలో ఆకుపచ్చ, గులాబీరంగుల కార్డులున్న వారికి గతంలో కిలో రెండు రూపాయల బియ్యం సరఫరా చేసి విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో గత సంవత్సర కాలం నుంచి గులాబీ రంగు కార్డులున్న వారికి కిలో 2 రూపాయల బియ్యం సరఫరా చేయని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఇ) అయినచో, అందుకుగల కారణాలేమి; తిరిగి గులాబీరంగు కార్డు కలిగినవారికి కిలో 2 రూపాయల బియ్యం సరఫరా చేసేందుకు తీసుకుంటున్న చర్యలేమి?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ జి· హనుమంత రావు):- (అ) కిలో రెండు రూపాయల బియ్యాన్ని అంత్యోదయ/తెల్లకార్డులుగలవారికి సరఫరా చేయడం జరిగింది·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

(ఇ) (ఈ) ప్రశ్నకు తావులేదు· ముఖ్యంగా కిలో రెండు రూపాయల బియ్యం అంత్యోదయ/తెల్ల కార్డుల వారికి 1989 నుంచి సప్లయి చేయడం జరుగుతోంది·

శ్రీ పి· పురుషోత్తమ రావు:- వారు చదివింది, ఇక్కడ మాకు ఇచ్చింది వేరేగా ఉంది· వారు కిలో బియ్యం రెండు రూపాయిలకు, అంత్యోదయ/తెల్ల కార్డులు గల వారికి సరఫరా చేస్తున్నారని అదిఏదో 1989-90 నుండి అంటున్నారు·

శ్రీ జి· హనుమంత రావు:- పింక్ కార్డుల వారికి ఇస్యూ ప్రైస్ లోపు మీకు చూపించడం జరిగింది· పింక్ కార్డ్ హోల్డర్స్‌కి గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఇస్యూ ప్రైస్‌కి 50 పైసల కంటే తక్కువగా సరఫరా చేస్తున్నారు· కిలో బియ్యం రెండు రూపాయలకు సరఫరా చేయడం జరగడం లేదు·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రెండు రూపాయలకు కిలో బియ్యం ఎస్·టి·లకు సప్లయి చేయడం లేదు· దానికంటే తక్కువ ప్రైస్‌కి సప్లయి చేస్తున్నారని మినిస్టర్‌గారు చెపుతున్నారు·

శ్రీ పి· పురుషోత్తమరావు:- రాష్ట్రంలోని ట్రైబల్ ఏజన్సీ ప్రాంతాలలోని ట్రైబల్ సబ్ ప్లాన్ ఇర్రెస్పెక్టివు ఆఫ్ పార్టీ అంత్యోదయ/గులాబీ రంగు కార్డు కల వారందరికీ రెండు రూపాయలకు కిలో బియ్యం సప్లయి చేస్తున్నారా? లేదా? అని అడిగాను· చేయకపోతే కరణం ఏమిటని అడిగాను· దానికి వారు చేయలేదని చెప్పడం జరిగింది· ఇది ***

మిస్టర్ స్పీకర్:- అది అన్‌పార్లమెంటరీ పదం···

శ్రీ పి· పురుషోత్తమా రావు:- ఉన్న వాస్తవం చెప్పమంటారా? వద్దా? అడిగిన ప్రశ్న ఇచ్చారా? లేదా? అని అడుగుతుంటే సరఫరా జరుగుతోంది అంటే ఏమిటి? అంతా స్పెసిఫిక్‌గా చెప్పమనండి· అది బండ్ చేయడానికి గల కారణం ఏమిటి?

***Expunged as ordered by the Chair.

మిస్టర్, స్పీకర్:- మీరు క్వశ్చన్ వేయండి·

10·30 | శ్రీ పి· పురుషోత్తమ రావు:- అధ్యక్షా, మేము అడిగినదానికి సమాధానం సరిగా
ఉ· | చెప్పడంలేదండీ· మాకు యిచ్చినది ఒకలా వుంది· వారు చదివేది ఒకలా వుంది· కనుక దీనిని పోస్ట్‌పోనుచేయమనండి· తరువాత సమాధానం యిప్పించండి·

మిస్టర్ స్పీకర్:- అలాగే· ప్రశ్న 1191 పోస్ట్‌పోను చేస్తున్నాను·

గృహనిర్మాణం నిమిత్తం సభ్యులకు భూదాన భూములను కేటాయింపు

38-

*1976-శ్రీ జి· అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు జిల్లా, గోల్కొండ మండలం, షేక్‌పేట గ్రామంలో సర్వే నెం· 327 (పాత)లో గల భూమి ఆం·ప్ర· భూదాన యజ్ఞ మండలికి చెందినదేనా; అయినచో, దాని విస్తీర్ణమెంత;

(ఆ) భూదాన యజ్ఞ మండలి ఆ భూమిని ఇళ్ల ప్లాట్లుగా చేసి దాని సభ్యులకు కేటాయించగా వారు ఆ ప్లాట్లలో ఇళ్లు నిర్మించిన విషయం వాస్తవమేనా;

(ఇ) సదరుభూములను గృహనిర్మాణ ప్రయోజనం నిమిత్తం దాని సభ్యులకు కేటాయించుటకు ఆం·ప్ర భూదాన యజ్ఞ మండలికి సమర్థ అధికారం ఉన్నదా; లేనిచో, ఆ భూమిని మండలికి తిరిగి దాఖలు చేయుటకు తీసుకొన్న చర్యేది?

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ దేవేందర్ గౌడ్:- (అ) లేదండీ-

షేక్‌పేట్ గ్రామంలో పాత సర్వే నెం· 327/పి, క్రొత్త సర్వే నెం· 591/3లో ఉన్న భూమి ప్రభుత్వ పోరంబోకు భూమి అయినప్పటికీ, ఈ సర్వే నెంబరు లోని 52·10 ఎకరాలను నిజాం, 1952లో భూదాన మండలికి విరాళ మిచ్చారు· ప్రస్తుతం ఆ భూములు ఆంధ్ర ప్రదేశ్ భూదాన మండలి నిర్వహణలో ఉన్నాయి·

(ఆ) అవునండీ·

ఈ భూమిని వ్యవసాయ సామాజిక ప్రయోజనాలకు కేటాయించడంతోపాటు, దానిలో 223 ప్లాట్లుచేసి వాటిని గ్రామస్థులకు, సంఘ సేవకులకు కేటాయించడం జరిగింది· 82 మంది కేటాయింపుదార్లు ఇండ్లను నిర్మించుకున్నారు· మిగిలిన ప్లాట్లు ఖాళీగాను లేదా ఆక్రమణలోను ఉన్నాయి·

(ఇ) 1965, ఆంధ్రప్రదేశ్ భూదాన, గ్రామదాన చట్టం, 14(1) విభాగం ప్రకారం భూమిని కేవలం వ్యవసాయం లేదా సామాజిక ప్రయోజనాల కోసం మాత్రమే కేటాయించమ్మను· ఇండ్ల స్థలాలుగా కేటాయించే విషయం ఈ చట్టపు నిబంధనలలో లేదు· అందుచేత, 1905, ఆంధ్రప్రదేశ్ భూదాన నియమావళిలోని 11(1) నియమం క్రింద కోరిన రీతిగా, మండల రెవిన్యూ అధికారి, ఈ కేటాయింపుదార్లకు పట్టాలు జారీ చేయలేదు· భూమి కేటాయింపు షరతులను ఉల్లంఘించిన సందర్భాలలో, ఆ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రతిపాదించడమయింది·

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చంద్రాయణగుట్ట):– స్పీకరుగారూ, ఈ షేక్‌పేట గ్రామంలో సర్వే నెంబరు· 327 భూమిలో గవర్నమెంటుకు చెందిన భూమి ఎంతవున్నదీ? ఇందులో ఎంత భూమిని ఎవరవరు ఆక్రమించుకున్నారు? అసలు యిప్పుడు మాసీనప్పియితే అక్కడ ఈ సర్వే నెంబరుకు చెందిన భూమి ఒక్క అంగుళం కూడా గవర్నమెంటుకు చెందినట్లుగా కనపడటం లేదు· మరి ఆ రికార్డులను తెప్పించి చూపిస్తే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఈ సర్వేనెంబరులోని 52·10 ఎకరాల భూమిని నిజాంగారు, 1952లో భూదాన్ మండలికి విరాళం యిచ్చారు· ప్రస్తుతం అవి ఆంధ్ర ప్రదేశ్ భూదాన మండలి నిర్వహణలో వున్నాయి· ఆ భూమి ఒక ఎకరమూ యిప్పుడు 25 లక్షల రూపాయల పలువ చేస్తున్నది· ఇక్కడ ఆ భూమిని అమ్మకం వంటి ఇల్లీగాలిటీస్ బాగా జరిగాయి· ప్రస్తుతం 10 ఎకరాల భూమి యింకా ఖాళీగా వుంది· దానిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాము· అవుట్ స్లెడర్స్‌కు అలాట్ చేసిన భూమిని కూడా మళ్ళీ స్వాధీనం చేసుకునే ప్రయత్నాలలో వున్నాము·

చెన్నా మట్టి అక్రమ త్రవ్వకం

39–

*1606– శ్రీ సర్వశ్రీ పి· జనార్ధన్ రెడ్డి, ఎం· కోదండరెడ్డి, ఎం· శశిధర్ రెడ్డి (సనతనగర్), డి· నాగేందర్, గాదె వెంకటరెడ్డి, కె·ఆర్· సురేష్ రెడ్డి (బాల్కొండ) జె·సి· దివాకర్ రెడ్డి (తాడిపత్రి), సి·కె· జయచంద్రా రెడ్డి (పీత్తూరు), జి· వెంకట రెడ్డి (దుగ్గిరాల), పి· రాజశేఖరం (ఉమకూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లా ముప్పల్లి మండలంలోని అల్లిపూర్, రుద్వారం, గోపాల్ పూర్, తిమ్మసాని పల్లిలలోను; ఇతర ప్రాంతాలలోను అక్రమంగా సుద్ద మట్టిని త్రవ్వటం వల్ల రాష్ట్ర ఖజానాకు లక్షలాది రూపాయలు నష్టంవాటిల్లుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆయినవో దానిని అరికట్టడానికి తీసుకొన్న చర్యలేమి; అక్రమ త్రవ్వకాలలో ప్రమేయం వున్న వ్యక్తులెవరు?

ముఖ్యమంత్రి తరపున భారీ, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి (డా· కోడెల శివప్రసాద రావు):- (అ) ఈ లేదీనాటి వరకు ఈ గ్రామాలలో 50 క్వారీ కౌళ్లను మంజూరు చేయడమయింది· కౌలు ఒప్పందంకు దుర్వుకోవడానికి ముందే, గనులలో త్రవ్వకాలను ప్రారంభించినట్లు ఒకకేసు ప్రభుత్వ దృష్టికి వచ్చింది·

(ఆ) నిబంధనల ఉల్లంఘనను అరికట్టేందుకు అవసరమయిన చర్యలు తీసుకోవడ మయింది· ఈ కార్యం నిమిత్తం ఒక టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయడమయింది·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు రంగా రెడ్డి జిల్లాలో ఇల్లీగల్ మై్నింగ్ చాలా వుంది· అల్లూర్, రుద్రారం, గోపాల్‌పూర్, తిమ్మాసానిపల్లిలలో, ఇతర ప్రాంతాలలో ఈ మట్టి ఇల్లీగల్ మై్నింగ్ జరుగుతూ వుంది· ఈ మట్టి త్రవ్వకాల వల్ల రాష్ట్రి ఖజానాకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లుతున్నది· ఇప్పటివరకు 50 మందికి క్వారీ కౌళ్లను మంజూరుచేసి, లీజుకు యిచ్చారు· అయితే దీనిని ఏ పద్ధతిలో వారికి లీజుకు యిచ్చారు? వాటి కండిషన్స్ ఏమిటి? ఇప్పటిదాకా దానివల్ల ఎంత డబ్బు వచ్చింది? ఈ ఇల్లీగల్ మై్నింగ్ చేసిన వారిపై కేసులు పెట్టారా? లీజుకు తీసుకున్న ఆ 50 మంది కౌలుదారుల పేర్లు చెపుతారా? అంతేగాకుండా మీరు స్త్రీలకు అవకాశాలు యిస్తాం అంటున్నారు· అయితే ఇందులో మాత్రం స్త్రీలు అపై్లు చేసినా వారికి యిచ్చిన దాఖలాలు లేవు· అంటే స్త్రీలకు యివ్వడం లేదు· వారికి యిస్తారా లేదా?

డా· కోడెల శివ ప్రసాద రావు:- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో ఈ చై్నా మట్టి క్వారీ లీజు ద్వారా ఈ సంవత్సరం 6 లక్షల 50 వేల రూపాయలు వరకు ఆదాయం వచ్చింది· ఈ విధానంలో భూమిదారులకు అపై్లు చేసుకోవడం ద్వారా క్వారీ లీజు తీసుకుని త్రవ్వకాలు చేసినట్లయితే ట్రాన్స్‌పోర్ట్ ద్వారా వారికి ఆదాయం వస్తుంది· అక్రమంగా ఈ చై్నా మట్టి త్రవ్వకాలు జరుగకుండా అక్కడ ఒక టాస్క్ ఫోర్స్‌ను పెట్టడం జరిగింది· అక్కడ ఏమి జరిగినా చూసేందుకు అక్కడ ఒక టెక్నికల్ అసిస్టెంటును కూడా ఏర్పాటు చేయడం జరిగింది· చాలా వరకు అక్రమ త్రవ్వకాలు అరికట్టేందుకు వీరు చర్యలు తీసుకోవడం జరుగుతుంది· ఇక్కడ క్వారీ లీజుకు యివ్వబడిన 50 మంది పేర్లు తమకు కావాలంటే యిక్కడ చదవడం కన్నా మీకు పంపిస్తే బాగుంటుందన్న అభిప్రాయంతంలో మీకు పంపుతున్నాను· ఇంకా ఏమైనా అక్రమాలు జరిగినట్లుగా మీకు తెలిసినట్లయితే వాటిని మాకు తెలుపండి· వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాము· అక్రమాలను అరికడతాము·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- లీజు మీరు ఏవిధంగా యిచ్చారు? నామినేషన్స్ వేసిన వారు లేడీస్ కూడా వున్నారు· మీరు మహిళలకు ప్రాముఖ్యం యిస్తాం అంటున్నారు, కానీ వారికి యిక్కడ లీజుకు యివ్వలేదు·

డా· కోడెల శివప్రసాద రావు:- భూమి సొంతదారులు అప్లై చేస్తే వారికి యిస్తాము· లీజుకు పర్మిషను యిస్తాము· ప్రభుత్వం భూములకొరకు స్క్రీలు అప్లికేషన్స్ పెట్టి వుంటే వాళ్లకు వెంటనే యిస్తాము·

మార్కాపూర్ వద్ద 220 కె·వి· లైను·

40-

*1909- సర్వశ్రీ డి· శివరామ్ (కందుకూరు), జె· వెంకట రెడ్డి (మార్కాపూర్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా మార్కాపూర్ వద్ద 220 కె·వి· లైనును, కొంకణమీట్ల మండలంలోని చినరికట్ల జంక్షన్ వద్ద మరియు తర్లుపాడు మండలం కలుజువ్వల పాడు వద్ద 33/11 కె·వి· విద్యుత్ సబ్-స్టేషన్లను నిర్మించుటకు ఏదైనా ప్రతిపాదన కలదా;

(ఆ) ఉన్నచో, ప్రస్తుతం అవి ఏదశలో ఉన్నవి?

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- (అ)(I) మార్కాపురం వద్ద 220 కె·వి· సబ్‌స్టేషనును నెలకొల్పవలసిందని విజ్ఞాపన అందింది· పరిశీలన కోసం వాటి వివరాలను పొందడమయింది·

(II) లేదండీ·

(ఆ) (I) ఈ ప్రతిపాదనలు సమగ్ర పరిశీలనలో ఉన్నాయి·

(II) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ జె· వెంకట రెడ్డి:- అధ్యక్షా, మార్కాపురం వద్ద 220 కె·వి· లైనును నిర్మించేందుకు ముఖ్యమంత్రిగారు ఆమోదించారు· శాంక్షను అయింది· మమ్ములను స్పాట్ అలాట్‌మెంట్ కొరకు స్థలం చూపమన్నారు· అప్పుడు స్థలాన్ని అక్వైర్ చేస్తామన్నారు· వీటిని గూర్చి క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- ముఖ్యమంత్రిగారి విజ్ఞప్తి విచారణ జరిపి, మేము వివరాలు కోరడం జరిగింది· తప్పని సరిగా పరిశీలనానంతరం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని వెంకట రెడ్డిగారికి మనవి చేస్తున్నాను·

(ప్రశ్నోత్తరాల సమయం ముగిసినది·)

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
(అనుబంధము–1)

జీరో అవర్

10.40 శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):– అధ్యక్షా, తెలుగు దేశం పార్టీకి ఉ. చెందినటువంటి శాసన సభ్యులు 5వ తేదీన సస్పెండు కాబడ్డారు. ప్రజా సమస్యలపైన స్పందించి చర్చించవలసిన అవసరం ఎంతైన ఉంటుంది తమరు సస్పెన్షను రివోక్‌చేసి గౌరవ శాసన సభ్యులను హౌస్‌కి ఎలా చేయవలసిందిగా కోరుతున్నాను.

M:. Speaker:– I will look into the matter.

Sri P. Ashok Gajapathi Raju:– Sir, those Hon'ble Members who had been suspended for undemocratic behaviour, if they apologize and tell that they will behave democratically, they are most welcome here. I will myself propose that type of resolution.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, ప్రతిభాభారతిగారు చెప్పిన సూచన బాగానే ఉంది. వారు అపాలజీ చెబితే ఎలా చేస్తామని అంటున్నారు శ్రీ అశోక గజపతి రాజుగారు. అపాలజీ చెప్పి వచ్చిన సంఘటన లేదు. అసెంబ్లీని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలాగ వాళ్లు చేసుకోకూడదు. తెలుగుదేశం పార్టీలో ఎన్ని వర్గాలు ఉన్నాయని మీముఖాలను అడిగినాము.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:– Sir, is it a Zero Hour mention?

Sri P. Janardhan Reddy:– Sir, ప్రజా సమస్యల మీద ఏదైనా మాట్లాడమనండి, దాని విషయంలో అల్లరి చేయమనండి. పార్టీ ఇంటర్నల్ ఎఫైర్సులో ఈ అసెంబ్లీని ఒక ప్లాట్‌ఫారంగా చేస్తున్నారు.

Mr. Speaker:– That is not the point.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, సభ్యులయొక్క ప్రజాస్వామ్య హక్కులను పరిశీలించడం గౌరవించడం అవసరమే. కనుక రివోక్ అవసరమే అని మా పార్టీ భావిస్తున్నది. అదే సందర్భంలో వారు సభలోకి వచ్చి వికృతమైనటువంటి పద్ధతులు కాకుండా హుందాగా చర్చలలో పాల్గొని ప్రజా సమస్యలను చర్చిస్తే మంచిదే అని నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుకొండ).– అధ్యక్షా, వారు మనతోబాటే ఎన్నికైన వారే కాని దురదృష్టవశాత్తు అన్నీ తెలిసి ఉండి కూడా వాలు రూల్సుకు భిన్నంగా వ్యవహరించారు· వారు ప్రొసీజర్ ప్రకారం యాక్టు చేస్తూ ఉంటే వారిని రానీ ఇవ్వడం అవసరమే· ఆ రకంగా మీరు ఇస్తారని నేను అనుకొంటున్నాను· మన ప్రొసీడింగ్సుకు మాత్రం ఎట్టి పరిస్థితులలోను అడ్డు రాకుండా ఉండేటువంటి కండిషన్ మీద రప్పిస్తే బాగుంటుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, శ్రీమతి ప్రతిభారతిగారు కోరినట్టుగా ఆ సభ్యుల దరిని తిరిగి శాసన సభలో ప్రవేశించడానికి మీరు అనుమతి ఇస్తే మాకు అభ్యంతరం లేదు· కానీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చాలా ఆషామాషీగా తీసుకోడానికి వీలులేదు· ఇది పెద్ద రాష్ట్రం· ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్నటువంటి రాష్ట్రం ఇది· ఆ పార్టీకి చెందినటువంటి నాయకులు శ్రీ ఎన్·టి· రామారావుగారు చాలా స్పష్టంగా చెప్పారు· ఈ శాసన సభలో ఈ స్పీకర్ ఉన్నంతమటుకు, ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబు నాయుడు ఉన్నంతమటుకు నేను శాసన సభకు వచ్చేది లేదు అన్నారు· శ్రీ ఎన్·టి· రామారావుగారు స్పందించి ఇక స్పష్టమైన ప్రకటన ఇచ్చి ముఖ్యమంత్రిగా ఎవరు ఉన్నా ప్రజాస్వామ్యంలో ఈ రాష్ట్ర శాసన సభ ఉన్నంతమటుకు దీనిని ప్రజల ఉపయోగానికి సక్రమంగా ఉపయోగించుకోవాలనే ఆలోచనకు రాకపోతే ఇది సరైనటువంటి పద్ధతి కాదు అని మీ ద్వారా మనవిచేస్తున్నాను·

(Interruptions)

Mr. Speaker:- I don't allow any one. I will allow only Floor Leaders.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, మహిళలను గౌరవిస్తున్నామని అంటున్నారు· మహిళా శాసన సభ్యురాలు సస్పెన్షన్‌ను రివోక్ చేయమని కోరడం జరిగింది·

Mr. Speaker:- I will look into the matter.

శ్రీమతి కె· ప్రతిభా భారతి:– అధ్యక్షా, మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలా సార్లు సస్పెండు అయినాము· ఎవరైనా విజ్ఞప్తి చేసిన వెంటనే సస్పెన్షను రివోక్ చేయడం జరిగింది·

Mr. Speaker:- I will look into the matter. Please resume your seat.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, This type of fortification of Zero Hour mention is not done. The issue has been raised.

Mr. Speaker:- I will get it examined and let you know after some time.

శ్రీ సి· రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ కార్మికులు కొన్ని వేల మంది గ్రామాల్లో పనిచేస్తున్నారు· నెలకు 600/- రూపాయలు వేతనం ఇస్తున్నారు· ఈ కార్మికులను విద్యుత్ బోర్డు వారు పర్మినెంటు చేయాలని కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నారు· ప్రస్తుత ముఖ్యమంత్రిగారు శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు వాళ్ల సర్వీస్‌ను పర్మినెంటు చేస్తామని హామీ కూడా ఇచ్చారు·

(అంతరాయం)

Smt. K. Prathibha Barathi:- Sir....

Mr. Speaker:- I will look into the matter and let you know.

శ్రీ సి· రామచంద్రా రెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ గ్రామీణ విద్యుత్ కార్మికులు కొన్ని వేల మంది గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు· వారికి ప్రస్తుతం 600/- రూపాయలు వేతనం చెల్లిస్తున్నారు· వాళ్లు పోలు మీద నుండి క్రింద పడినా మరణించినా ఎటువంటి బెనిఫిట్స్ లేవు· వాళ్లను విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగస్థులుగా తీసుకోవాలని డిమాండు చేస్తున్నారు· వీరి జీతం గ్రామ సర్పంచి ద్వారా చెల్లిస్తున్నాము· ఆ జీతం వారికి సక్రమంగా చేరడంలేదు· ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలించి వీరి వేతనం కనీసం రు· 1000, రు· 1500, రు· 2000 ఇచ్చి విద్యుచ్ఛక్తి బోర్డులో పనిచేసే వారికి పోలు నుంచి క్రింద పడిపోయి దెబ్బలు తగిలినా, లేక మరణించినా వాళ్లకి చాలా బెనిఫిట్స్ ఇస్తున్నారు· గ్రామీణ విద్యుత్ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలించి తగు చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాను· అదేవిధంగా 1940 చట్టము ప్రకారం మిగతా కార్మికులకు ఏవైతే
10·50 ఉ· సౌకర్యాలు వర్తింపజేస్తున్నారో, అదేవిధంగా ఈ కార్మికులకు కూడా అన్ని బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతున్నాను· వీళ్లు గ్రామీణ విద్యుత్ కార్మికులుగా గత 15 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు· అన్ని డిపార్టుమెంట్సులో కూడా ఎన్నో ఎన్నో సౌకర్యాలు కలుగజేస్తున్నారు· వీరికి ప్రస్తుతం రు· 600 లు మాత్రమే జీతం

ఇస్తున్నారు· ఈ ఎలక్ట్రికల్ వర్కుర్స్ పోల్ నుండి పడిపోయే అవకాశాలున్నాయి· పడినప్పుడు కాళ్ళు విరగటం గానీ, లేదా మరణించడం గానే సంభవిస్తున్నాయి, ఇవన్నీ దృష్టియుంచుకొని, వేరి జీతాలు పెంచాలని, వీళ్ళను పర్మనెంట్ చేయాలని ఇతర ఉద్యోగుస్తులవలె అన్ని సౌకర్యాలు కలుగజేయాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పిన దానిమీద మంత్రిగారిని స్పందించి సమాధానము చెప్పమనండి·

Mr. Speaker:- The Minister for Major Irrigations is noting down.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you I want to appeal to all the members. One member raises something in Zero Hour. It is not necessary that the other Floor Leaders should fortify what the member has raised. If every member wants to fortify what the other member says, what is it? Is it Zero Hour or what? Sir, I want to tell Sri Raghava Reddy Garu.. He is a senior member. Let us run it as a Zero Hour.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· బాపిరాజు:– అశోక గజపతి రాజుగారు చాలా బాధపడిపోతున్నారు· జీరో అవర్‌లో ఒకరే వెటితే సరిపోతుంది, ఇంత మంది ఎందుకు మాట్లాడాలి అని అంటున్నారు· గతములో నేను లెజిస్లేచర్ మినిస్టరుగా వున్నప్పుడు 54 మంది సభ్యులను సస్పెండ్ చేసినప్పుడు వారు కూడా వున్నారు· దీనిపై మిగతా పోర్లర్ లీడర్స్ అందరూ లేచి అడిగితే మేము కన్విడర్ చేశాము· జవాబు చెప్పాము· అలాగే ఒక మంచి మాట చెప్పడానికి దీనిమీద కూడా ఎలా చేయాలి గానీ, మిగతవారందరూ ఎందుకు మాట్లాడతారంటే ఎట్లా?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I find it necessary to set the record straight. When Sri Bapiraju was the Minister for Legislative Affairs, I was suspended. I and our party members were suspended 13 times, not 11 times. Why were we suspended? We agitated against the Government of the day, but not against the Speaker and not against the House. If any member agitates in a democratic way..

Mr. Speaker:- I will look into the matter. Janardhana Reddy Garu...

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if a member agitates against the Speaker and the House, I think that is uncalled for. I think there is a subtle difference. The reasons for making this request is to appeal to them to understand this. That is what I want to submit to Sri Bapiraju.

Mr. Speaker:- I called Sri Janardhana Reddy Garu..

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- సస్పెండ్ అయిన వారిని రివోక్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను· తెలుగు దేశం పార్టీ కార్యాలయం లాగా ముఖ్య మంత్రి గారు···

Mr. Speaker:- I will look into the matter. Please come to the subject. Please raise your issue in Zero Hour.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- ప్రజా సమస్యలకు సంబంధించిన విషయాలపై ఎలా చేయండి· ప్రతిభా భారతిగారు 2-3 సారులు రిక్వెస్ట్ చేశారు· దానిమీద స్పందించండి సార్·

Mr. Speaker:- I will definitely look into the matter. Please come to the subject.

శ్రీ పి· నాగేశ్వర రావు:- గతములో ఇటువంటి అసాధారణ రీతిలో అగౌరవ చర్యలు జరిగినప్పుడు, వాళ్లు పశ్చాత్తాపడి వచ్చినప్పుడు, మనము చర్చకు తీసుకోని చేసిన సస్పెన్షన్‌ని రివోక్ చేయడం జరిగింది· కనుక ఇప్పుడు కూడా ప్రభుత్వము స్పందిస్తే, బాగుంటుంది; మీరు సహృదయులు, చాలా విశాల భావాలతో వున్నారు· So many times we appealed. Democracy must flourish. I am appealing through you to the Minister concerned to please move a motion so that they can come and participate in the discussions from now onwards. మీ చైర్ యొక్క డిగ్నిటీ భారత దేశములోని అన్ని అసెంబ్లీ కంటే మంచిగా వుంది·

Mr. Speaker:- I have taken note of the issue. I will immediately dceide it please.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, just one submission. Members are saying that they would like to bring in the members suspended. Our contention is very clear. We are not mincing words. In the healthy democratic practices if members participate in public problems and agitate against the Government, Government has got wherewithal to protect it. There is nothing undemocratic about it. Sir, unfortunately, what has happened is, those Hon'ble Members were suspended here. They did a dishonourable thing outside castifating the Hon'ble Speaker and the House. If they say they have values for parliamentary democracy, I am the first one to move the motion. Let Mr. N.T.R. and his group decide it first. Based on that we will take a decision. అని మీద్వారా గౌరవ సభ్యులందరికీ, ప్రతిభాభారతిలో సభా మనవి చేస్తున్నాను·

శ్రీ షి· నాగేశ్వర రావు:- నిన్న చేసింది తప్పేనని రిక్వెస్ట్ చేస్తున్నారు రిఓక్ చేయమని·

Mr. Speaker:- I will look into the matter please. Leave it to me. I will decide.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో సంపూర్ణ మధ్య నిషేదము 1995 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది· తెలుగు దేశం ప్రభుత్వము అదికారంలోకి రాకముందు, తెలుగు దేశం పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలన్నె అందుకు అనుగుణంగా 1995 జనవరి 1వ తేదీనుండి సంపూర్ణ మద్య నిషేదం తీసుకొని వస్తామని అన్నారు· పేపరులో కూడా వచ్చింది· ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, వారి మంత్రులకు సంబంధం వుందని, వారి ప్రోద్భలముతోనే రాష్ట్రములోకి సారా, బ్రాందీ, విస్కి బయటి నుండి వస్తున్నదని ఎం·ఎల్·ఎ·లకు కూడా సంబంధం వుందని పేపరులో కూడా వచ్చింది· మద్యనిషేదం పేరుకు మాత్రమేనని అంటున్నారు ప్రజలు· ప్రభుత్వానికి వచ్చే రు· 1250 కోట్లు ఆదాయం పోయింది· అయితే ఈ రాష్ట్రములో ఎక్కడ నుండయినా బార్డర్ స్టేట్స్ అయిన, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, పాండిచేరిల నుండి పాలప్యాకెట్లవలె నదులవలె బ్రాంది, విస్కీ, సారా ప్రవహిస్తున్నది· అదేవిధంగా నాటు సారా బాగా ఉత్పత్తి అవుతున్నది· కల్లు కల్లు, సారా కూడా తయారవుతున్నది; అమ్ముతున్నారు కూడా·***

(Smt. Y. Sita Devi in the Chair.)

***Expunged as ordered by the Chair.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Chari-Person, individual allegations is welcome if notice is given under rule 281. Without notice, how can he raise it? It may be expunged from the record.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో కల్తీ కల్లు పట్టుకొన్న డి·ఎస్·పి·ని· మంత్రిగారే వారిని బదిలీ చేయమని అంటే···

సంపూర్ణ మద్యపాన నిషేదం విషయంలో ఏవైతే ప్రభుత్వం వాగ్దానాలు చేసిందో, దానిపై ప్రభుత్వము నిలబడలేదనేది స్పష్టంగా ఈనాడు కనిపిస్తున్నది· పాలపాకెట్లవలె పిచ్చలవిడిగా డోర్ డెలివరీలో బ్యాంది, విస్కీ, సారా అమ్ముతున్నారు· 17వ తేదీనుండి ఎక్సయిజ్ ఎంప్లాయీస్ స్ట్రయిక్ చేశారు· రు· 450 ల విస్కీ బాటిల్స్‌ని రు· 225 లకు, రు· 250 లకు అమ్ముతున్నట్లు అన్ని పేపర్లలో వచ్చింది· సంపూర్ణ మద్యపాన నిషేదం అంటూ, ప్రభుత్వమే దానికి తూట్లు వేస్తున్నది·

మొన్న మహబూబ్‌నగరులో కల్తీ కల్లు షాపును పట్టుకుంటే, మంత్రిగారే పట్టుబడిన వారిని విడుదల చేయమని అడిగితే, అందుకు డి·ఎస్·పి· వదలకపోతే, ఆ డి·ఎస్·పి·ని సస్పెండ్ చేయమని కమీషనర్‌కు చెబితే, ఆ కమిషనర్ సస్పెండ్ చేయకపోతే, వారినే తిట్టి, చేసి, చివరికి స్ట్రిక్ట్‌గా వున్న ఆ కమీషనర్ గారిని లేవ్‌మీద పంపె ప్రయత్నం చేశారు· నిజాయితీగల ఎక్సయిజ్ ఆఫీసర్లపై ఈ ప్రభుత్వము···

చెయిర్ పర్సన్:- జీరో అవర్‌లో నిబంధనల ప్రకారం ఏది చెప్పాలో అదే చెప్పండి·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:- ప్రభుత్వానికి వచ్చే రు· 1250 ల కోట్లు ఆదాయం రాకపోగా, ప్రభుత్వము నిజాయితీగల ఆఫీసర్లను లేవుపై పంపుతున్నారు· దీనివల్ల వచ్చే ఆదాయం మంత్రుల జేబుల్లోకి, ఎం·ఎల్·ఎ·ల జేబుల్లోకి పోతున్నది· వెంటనే లేవు మీద పోయిన సిన్సియర్ ఆఫీసర్లను డిపార్టుమెంటులో పనిచేసేట్లు చూడాలని కోరుతున్నానుమీరు 11·00 అనవసరంగా ఇంటర్‌ఫియర్ అయి ఈ సంపూర్ణ మద్యపాన నిషేదానికి తూట్లు ఉ· పొడవవద్దని మీ ద్వారా మనవి చేస్తూ అటువంటి అధికారిని వెంటనే తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

Chair-Person:- No answering in Zero Hour.

డాక్టర్ ఎన్· జనార్ధన్ రెడ్డి:– పాయింట్ ఆఫ్ అర్డర్ మేడమ్· "No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned;

Provided that the Speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such allegation." ఇప్పుడు మంత్రులని చెప్పి ఎలగేషన్స్ చేశారు· వాటిని అన్నిటిని రికార్డులోంచి తొలగించాలని కోరుతున్నాను· There was no notice given, Madam.

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– చిన్న సజెషన్···

చెయిర్ పర్సన్:– కౌంటర్ ఎలిగేషన్స్ కాదండి, జీరో అవర్·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఇప్పుడు గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లుగా ఉంది· ఒక సిన్సియర్ ఆఫీసర్ మద్యపాన నిషేధాన్ని అమలుపరచాలని ప్రయత్నం చేస్తే ఈరోజు అటువంటి ఆఫీసరును పనిచేయనివ్వకుండా శెలవు మీద వెళ్లేలా చేసారని, ఇది సిగ్గుచేటని మనవి చేస్తున్నాను·

డాక్టర్ ఎన్· జనార్ధన్ రెడ్డి:– దాని గురించి నోట్ చేసుకున్నాను, సరయిన సమాధానం ఇస్తాను·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధికారులు డిమోరల్జేషన్ అవుతున్నారు· ఇది సిగ్గుతో తలవంచుకోవలసిన విషయం· ఎందుకంటె రు· 1250 కోట్లు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం దెబ్బతింది· ఇది రికార్డులలోకి పోవాలి· రికార్డులలోకి పోవాలని మనవి చేస్తున్నాను· ఎందుకంటె ప్రజలను మోసము చేస్తున్నారు, దగా చేస్తున్నారు· మీ దృష్టికి తెస్తున్నాను· ఎవరయితే సిన్సియర్ ఆఫీసర్స్ ఉన్నారో భయానికి మీరు చెప్పే తప్పు పనులు చేయలేక లీవులు పెట్టి వెళ్లిపోతున్నారు· ఈ విధంగా జరుగుతూ ఉంటే ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని మనవి చేస్తున్నాను! మీ పనులకు ఆఫీసర్స్ శెలవు పెట్టి పోవడం జరుగుతూ ఉంది·

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎన్· జనార్ధన్ రెడ్డి:– మేడమ్ ఛెయిర్ పెర్సన్···

చెయిర్ పర్సన్:– మీరు దయచేసి కూర్చోండి మంత్రిగారు· This is Zero Hour. You all understand. The Government will come out with an answer later on. So there is no question of discussion on that. Mr. Narsimha Reddy Garu, you can take up your Zero Hour.

డాక్టర్ ఎన్· జనార్ధన్ రెడ్డి:– అది ఎక్స్పంజ్ చేయాలి·

Chair-person:- I will give a ruling later.

శ్రీ డి· వినమల్లయ్య:– అధ్యక్షా···

ఛెయిర్ పర్సన్:– తరువాత ఇస్తాను· నరసింహారెడ్డిగారు చెప్పండి·

(ఇంటరప్షన్స్)

స్పీకర్‌గారు వ్రాసిన దానిని బట్టి నేను చదువుతున్నాను·

శ్రీ ఎమ్·బి· చౌహాన్ (దేవరకొండ):– మీరు పద్ధతి తప్పుతున్నారు, ఇది మంచిది కాదు·

ఛెయిర్ పర్సన్:– మీ రెండు పేర్లు కూడా లేవు· I said I will give you.

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– నేను ప్రస్తావించే అంశం రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యములో ఉన్న ప్రభుత్వ ముద్రణాలయమునకు సంబంధించిన సమస్య· ఈ రాష్ట్రములో ప్రభుత్వ ముద్రణాలయాలు 6 కేంద్రాలలో ఉన్నాయి· సుమారు 2500 మంది కార్మికులు పనిచేస్తున్నారు· ఈ పరిశ్రమ ప్రభుత్వానికి చాలా చక్కగా ఉపయోగపడుతోంది···

చెయిర్ పర్సన్:– మంత్రిగారు, నోట్ చేసుకోండి·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– ఈ సంస్థలో ఈ మధ్య ప్రభుత్వానికి సంబంధించిన ప్రింటింగు పనులు ఏవయితే ఉన్నాయో వాటిని ఈ పరిశ్రమలో చేయించక అనేక ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారు· ఉదాహరణకు మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికలలో బాలెట్ పేపర్స్ ప్రైవేటు వారికి ఇవ్వడం వల్ల ఈ ముద్రణాలయం కార్మికులకు పనిలేకుండా పోయే పరిస్థితి వస్తోంది· ఈ పరిశ్రమకు కోట్లాది రూపాయలు పెట్టి యంత్రాలు

కోనుగోలు చేసి కార్మికులకు సాంకేతిక నైపుణ్యము ఉండి కూడా ఈ పరిశ్రమ పనిని ప్రైవేటు వారికి అప్పచెప్పే పరిస్థితులు ఉన్నాయి· కేంద్రములో ఉన్న నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తూ ఈవేళ ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం ఉదాహరణకు ఈ పరిశ్రమలో 500 కోట్ల టన్నుల పేపర్ వాడవలసి ఉండగా 50 కోట్ల టన్నుల పేపర్ మాత్రమే వాడుతున్నారు· అదే విధంగా మూడు రకాలపైన ముద్రణ చేయగలిగే సాంకేతిక నైపుణ్యం ఉన్నప్పటికి ఈ పరిశ్రమ కార్మికులు ఈవేళ ఈ రాష్ట్రములో గెజిట్స్ కాని అదే విధంగా డయిరీలు కాని, ప్రభుత్వానికి సంబధించినవి అన్ని ఈ ముద్రణాలయములో ముద్రించే అవకాశం ఉంది· అదే విధంగా ప్రభుత్వ రహస్యాలు ప్రభుత్వ ముద్రణాలయములో అయితే చక్కగా కాపాడే అవకాశం ఉంది· మరి ప్రభుత్వ పనులు ప్రైవేటు వారికి అప్పచెప్పి ఈ ముద్రణాలయ కార్మికులకు పనిలేకుండా ఈ సంస్థ నష్టాలలోకి పోయే పరిస్థితి ఉంది· ఉదాహరణకు ప్రైవేటు వారికి ఇచ్చే పనులు చూస్తే పైకోర్టులో ఉన్న లిస్టులకు రు·250 ఇచ్చే పనికి రు· 50c తో ప్రైవేటు వారికి ఇస్తున్నారు· అట్లాగే ప్రభుత్వానికి, ప్రైవేటు వారికి మధ్య పోటీ అని అంటున్నారు· ప్రభుత్వ ముద్రణాలయములో సాంకేతిక నైపుణ్యము ఉన్నది· నూతన యంత్రాలు తెచ్చినట్లయితే ఈ నైపుణ్యాన్ని ~~వాడుకొనే~~ కార్మికులు ఉన్నారు· ప్రైవేటు సంస్థలలో కార్మికులు తక్కువ ఉన్నప్పుడు వారి ద్వారా ఎక్కువ పని చేయించుకోవడం వారి మధ్య, వీరి మధ్య పోటీ అని చెప్పిడం సరయినది కాదు· ఈ ముద్రణాలయాలను ప్రభుత్వం చక్కగా వాడుకోవాలని, ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల ముద్రణలను ఈ పరిశ్రమలో చేసుకోవడం ద్వారా ఈ పరిశ్రమను, కార్మికులను రక్షించాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాను· వారి యూనియన్‌కు సంబంధించిన పిటీషన్‌ను, వారు సమర్పించిన దానిని పిటీషన్స్ కమిటీకి పంపించాలని తమకు అందచేస్తున్నాను·

(ఒక పిటిషన్‌ను చెయిర్ పర్సన్‌కు పంపించారు)

శ్రీ డి· చినమల్లయ్య:– నేను చెప్పబోయే సబ్జక్ట్ హోమ్ మినిస్టర్ గారిది· దురదృష్టవశాత్తు నిన్న మనము చర్చించిన 304లో మెదక్ జిల్లాలో ఒక బాలుడిని కాల్చి చంపిన సంఘటన ఏదయితే ఉందో అటువంటి సంఘటనే ఇది· నేను 304గా ఇచ్చాను· హోమ్ మినిస్టర్‌గారికి లెటర్ కూడా ఇచ్చాను· దానిపైన ఇంకా ఇంతవరకు న్యాయం జరిగినట్లు లేదు· అయితే నేను ఛెయిర్‌ను అర్థిస్తున్నాను, అడుగుతున్నాను· న్యాయం చేయమని కోరుతున్నాను· హోమ్ మినిస్టర్‌గారు లేరు కాబట్టి దీనికి ఏవిధమైన న్యాయం చేస్తారో చేయాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను· 1–12–95 రోజున రెండు గంటల రాత్రి సమయములో చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామములో ఒక మస్కురి సుంకరి, అయన హరిజనుడు· మాచమల్ల ఓదయ్య అన్న వ్యక్తిని ఒక ఇద్దరు వ్యక్తులు హనుమకొండ పోలీసులమని పేరు పెట్టుకొని వచ్చి ఇంటిలో పడుకొని ఉండగా, తలనొప్పి లేచిన సందర్భములో కూడా అయనను బయటకు రమ్మంటే ఆయన చిన్న కొడుకు, చిన్న అల్లుడు బయటకు వచ్చి అయనకు తలనొప్పి లేచింది అంటే సుంకరివాడే కావాలి, మీరు అక్కరలేదు, మాకు ఫలానా మనిషి కావాలి ఇల్లు చూపించమని కోరి

అయనను లేపు కాని తీసుకొని పోయి ఆ రాత్రి ఆ గ్రామం ప్రక్కకు తీసుకోపోయి· పెట్రోలు పోసి కాలబెట్టి చంపారు· ఏ పరిస్థితి లేకుండా ఇద్దరు ముగ్గురు వ్యక్తులు నమ్మి అర్ధరాత్రి పడుకున్న అయనను తీసుకొని పోయి పెట్రోలు పోసి కాల్చి చంపిన సంఘటన· నిన్న చూశారు· నిన్న హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా మాట్లాడిన వ్యక్తి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వడంతో పాటు దోషులను ప్రాసిక్యూట్ చేసే దానికి హామీ దొరికింది· అది జరగనందువల్ల, 304గా రానందువల్ల, హోమ్ మినిస్టర్‌గారు దీనిపైన జవాబు చెప్పనందువల్ల మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను· అయనను కాల్చి దుర్మార్గులకు

11·10 | కరిన కారాగార శిక్షే కాదు, యావజ్జీవ శిక్షే కాదు, ఉరిశిక్ష వేధించేటట్టు చెసి

ఉ· | ఇంకొకరు ఇలాంటి దుర్మార్గానికి పాల్పడకుండా చూడండి· అతను కుటుంబాన్ని పోషించే పెద్దమనిషి కాబట్టి అయన కుటుంబానికి వెంటనే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇప్పించే ఏర్పాటుచేయడం ద్వారా న్యాయంచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఇక్కడ హోం మినిస్టరుగారు లేరు· దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి·

చెయిర్ పర్సన్:– నేను హోం మినిస్టరుగారికి చెపుతాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ విషయం హోం మినిస్టరుగారికి సంబంధం వున్నటువంటిది· రాజ్యాంగంలోని 48వ అధికరణం ప్రకారం గోవధను నిషేధించడంలో ప్రభుత్వం విఫలమైంది·

(ఈ సందర్భంలో హోం శాఖామాత్యులు శ్రీ ఎ· మాధవరెడ్డి సభలో ప్రవేశించారు)

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, హోం మినిస్టరుగారు వచ్చారు··

చెయిర్ పర్సన్ (హోం శాఖామాత్యులను ఉద్దేశించి):– చినమల్లయ్యగారు రెయిజ్ చేసిన ఇష్యూపై చర్య తీసుకొని కాంపెన్సేషన్ ఇచ్చే విషయం చూడండి··

శ్రీ ఎ· మాధవరెడ్డి:– సరే·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రుద్రారంలో వున్న యాంత్రిక పశు వధశాల రోజుకు సుమారు 10 వేల పశువులను పొట్టన పెట్టుకొంటున్నది· మన రాష్ట్రంలోని పశువులను వధించడమేకాక కర్నాటక, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలనుంచి కూడా దొంగతనంగా రాత్రిపూట వేల సంఖ్యలో పశువుల్ని తీసుకురావడం జరుగుతోంది· వినోబా భావే అశ్రమం వున్న వార్ధానుంచి గత నెలలో మురళీ నాయకత్వాన స్వదేశీ జాగరణ్ మంచ్‌వారు బయలుదేరి నిన్న రుద్రారం రావడం జరిగింది· వారు శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్న విషయం ముఖ్యమంత్రిగారికే, హోం మినిస్టరుగారికి చెప్పినప్పటికే, జాతీయ నాయకులు డాక్టర్ మురళీ మనోహర్ జోషీ గంధం గురుమూర్తి, మీగతా ఎం·పి·లు, ఇద్దరు ఎం·ఎల్·ఏ·లము మొదల్నైన వారమంతా వేల సంఖ్యలో సత్యాగ్రహం చేయడానికి రుద్రారం వేరుకొంటే అక్కడ వున్న ఎస్·పి· గారు, సత్యాగ్రహానికి తోడ్పడవలసిన ఆ పెద్ద

మనిషే మాపై లాఠీఛార్జిచేసి, మమ్ములను అరెస్టు చేసి, దుర్భాషలాడి, ఎంతోమంది కార్యకర్తలను పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లి చితగ్గొట్టడం జరిగింది; విధ్వంసలు పెట్టడం జరిగింది· అంతేకాదు, రుద్రారం చుట్టుప్రక్కల గ్రామాలలోని ప్రతి ఇంట్లోనూ భీభత్సాన్ని సృష్టించి అనేకమందిని దారుణంగా చితగ్గొట్టడం జరిగింది· ముసలివాళ్లు, ఆడవాళ్లు అన్న విచక్షణ కూడా లేకుండా అందరిపై లాఠీఛార్జి చేయడం జరిగింది· లాఠీచార్జి చెయడంవల్ల ఒక ముసలివ్యక్తి రోడ్డుపై పడి పోయి ప్రమాదకరమైన పరిస్థితిలో ఉంటే ఒక పోలీసు అధికారే స్వయంగా అతనిని తీసుకువెళ్లడం జరిగింది· నిన్న అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడానికి మెదక్ జిల్లా ఎస్·పి·నే· కారణం· జిల్లా ఎస్·పి· వి·ఎస్· సింగ్ స్వయంగా పోలీసుయొక్క లారీ తీసుకొని నన్ను బెదిరించి కొట్టడానికి ప్రయత్నం చశారు· నన్నేకాదు జాతీయ నాయకుడు మురళీధర్‌నుగానీ, మాజీ ఎం·ఎల్·ఏ· ఇంద్రసేనారెడ్డిగారిని నరేంద్రగారిని, సంగారెడ్డిలో వున్న మునిసిపల్ చెర్మన్ జయప్రకాశ్ రెడ్డిగారిని, మాజీ మునిసిపల్ చెర్మన్ ప్రభాకర్‌గారిని, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డిగారిని కొట్టడం జరిగింది· రాజకీయ పార్టీ నాయకులు శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తోంటే ఈ విధంగా చేశారు· మేము ఇప్పుడే కాదు, గత దశాబ్దంనుంచి చూస్తున్నాం· ఈ తెలుగుదేశం ప్రభుత్వమే గతంలో అల్కబీర్‌కు పర్మిషన్ ఇచ్చింది, అల్కబీర్‌ను మూసివేయాలని మేము ఎన్నోసార్లు ఉద్యయం చేస్తున్నప్పటికీ, సాధుసంతులు, జ్ఞానులు ఉద్యమం చేస్తున్నప్పటికీ ఇప్పటికీ దానిని మూసివేయలేదు· గతంలో అందుకు ఎన్·టి· రామారావు ప్రభుత్వం ఒప్పుకొన్నా, ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డిగారు ఒప్పుకొన్నప్పటికీ, తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటికీ అది కొనసాగుతూనే ఉంది· ఇప్పటికైనా చంద్రబాబునాయుడుగారు అల్కబీర్‌ను మూయించడానికి త్వరలో నిర్ణయం తీసుకోవాలి· లేకపోతే ఈ ఉద్యమం ఆగదు· ఈ యాంత్రిక పశువధశాల మూలంగా రాష్ట్రంలోని పశు సంతతి హరించిపోతే చూడడానికి ఒక పశువుకూడా దొరకదు, పశువుల్ని జూలో చూసే కర్మ పడుతుంది· నిన్న వెంకటన్న అనే వ్యక్తిని చితగ్గొట్టారు· నిన్నటి పరిస్థితికి బాధ్యుడైన ఎస్·పి· వి·కె· సింగ్‌గారిని ఇమిడియట్‌గా సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేస్తున్నాను· ఇక ఈ పశువధశాల త్యాగే నీటిని కూడా కలుషితం చేస్తోంది· పెరకు నక్కవాగు, గండిపేట, హిమాయత్‌నగర్, ఉస్మాన్‌సాగర్ నీళ్లు కూడా కలుషితమైపోతున్నాయి· పశువుల ఎముకలవ్ల త్యాగునీటిని కూడా కలుషితం చేస్తున్న ఈ వధశాలను వెంటనే మూసివేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ, గోవధను నిషేధించడానికి రాజ్యాంగంలోని 48వ అధికరణ క్రింద ఈ ప్రభుత్వానికి అధికారం వున్నప్పటికే చేతగాని దద్దమ్మలా తయారైందని మనవిచేస్తున్నాను· ఇప్పటికైనా గోవధ నిషేధాన్ని అమలుచేయాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను· హోం మినిస్టరుగారు వున్నారు· వివరణ ఇవ్వమనండి··

చెయిర్ పర్సన్:– వ్రాసుకొన్నారు·

శ్రీ బద్ధం బాల్‌రెడ్డి:– వ్రాసుకోవడం కాదు, ఏమి చర్యలు తీసుకొంటారో చెప్పమనండి· మేము జుడిషియల్ ఎంక్వయిరీ అడిగాం, ఎస్·పి·ని· సస్పెండ్ చేయమంటున్నాం· శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్నవారిపై లాఠీఛార్జి చేయడం, వారిని అరెస్టు చేయడం ఎక్కడి న్యాయం? జుడిషియల్ ఎంక్వయిరీ పెడతామని చెప్పండి, చర్య తీసుకొంటామని చెప్పండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్‌రెడ్డిగారు విషయాన్ని వివరంగా చెప్పారు· వారు చెప్పింది నోట్ చేసుకొన్నాను· అయితే వారు చెప్పమన్నట్లే సమాధానం చెప్పాలంటే ఎట్లా? వారు వ్రాసి ఇస్తే పదిపిచెప్పాల్సిన అవసరం ఉందేమో···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– ఈ సమస్యపై పోలీసు వ్యవస్థ ఎన్నో రోజులుగా బాధపడుతోంది· ఈ సమస్యకు ఏదో పరిష్కార మార్గం చూడాలి· ఎందుకంటే అల్‌కబీర్ ఎన్ని సంవత్సరాలు వుంటుందో అంతకాలమూ ఎజిటేషన్ తప్పదు అక్కడ· ఎన్నిసార్లని ఎన్ని వందలమంది పోలీసుల్ని పెడతారక్కడ? ఇది మీ కార్పొరేషన్ కూడా కాదు··

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అల్‌కబీర్ అన్నది ఈనాడు స్క్వార్బ్ అయింది కాదు· గత ప్రభుత్వంలో స్క్వార్బ్ చేయడం జరిగింది· దానిని మూసివేయాలని ఇప్పుడు మీరు చెప్పారు, మేము పరిశీలిస్తాం·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధికారాన్ని దుర్వినియోగపరచిన ఎస్·పి·పై ఏం చర్య తీసుకొంటారో చెప్పండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్ రావు:– అల్‌కబీర్ వాళ్లే మూసివేసిన తరువాత మీకేమి ఇబ్బంది అయింది? శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్నవారిపై లాఠీఛార్జ్ చేయడం, వారిని అరెస్ట్ చేయడం – ఈ ఓవర్ యాంగ్జ్యటీ ఏమిటో అర్థం కావడంలేదు· మీరు లాఠీఛార్జ్ చేయడానికి కారణం ఏమిటి? నరేంద్రగారు రక్తపు బట్టలతో రావడం జరిగింది· అక్కడ అల్‌కబీర్ ఉండడానికి వీలులేదని ప్రభుత్వానికే, ప్రజలకూ తెలియజెప్పడానికి ఏజిటేషన్ చేస్తుంటే, శాంతియుతంగా సత్యాగ్రహంచేస్తుంటే వారిపై లాఠీఛార్జ్ చేయడం ఏమిటి? అంతమందిని ఇంజూర్ చేయడం ఏమిటి? దీనిపై అసలు మీ అభిప్రాయం ఏమిటి? ఎన్నిరోజులు అల్‌కబీర్‌ను మీరు బ్లాకిక్ చేస్తారు? కేవలం అల్‌కబీర్‌ను పరిరక్షించడానికే పోలీసు ఉందా? హోం మినిస్టరుగాని, ప్రభుత్వ యంత్రాంగంగానీ కేవలం అందుకే ఉందా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, అల్‌కబీర్ ఈవేళది కాదు· గత ముఖ్యమంత్రులు అల్‌కబీర్ మూసివేత విషయంలో హామి ఇచ్చారన్నారు, మేము పరిశీలిస్తాము· అక్కడ లాఠీఛార్జ్ జరిగిందన్న విషయం మా దృష్టికి తెచ్చారుకదా· జీరో అవర్‌లో మా దృష్టికి తెచ్చిన విషయాలను పరిశీలిస్తాం తప్ప వెంటనే సమాధానం చెప్పలేం కదా? అక్కడ ఏమేమి జరిగిందో బాల్‌రెడ్డిగారికి తెలుసు, ఎట్లా జరిగిందో తెలుసు, మనం గతంలో వర్ణించిన సంగతి కూడా తెలుసు··

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఎస్·పి· పై చర్య తీసుకొమ్మన్నాం, అయన లాఠీ తీసుకోని కొట్టాడు···

చెయిర్ పర్సన్:– హోం మినిస్టరుగారు సమాధానం చెప్పారు కదా?

శ్రీ పి· రామస్వామి (మహారాజ్ గంజ్).– ప్రైవేటు అస్థిని రక్షించడానికి కొన్ని పేల చుండి ఆఫీసర్స్‌ను పెట్టారు, వందల వాహనాలు ఉన్నాయి· ప్రైవేటు వ్యక్తులు కోరితే ప్రభుత్వ ఖజానా నుండి అంత డబ్బు ఖర్చుపెట్టి అరేంజ్‌మెంట్స్ చేస్తారా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– రామస్వామిగారూ, ప్రభుత్వ ఆస్థులుగానీ, ప్రజల ఆస్థులుగానీ – ఎవైనా సరే ఆస్థులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాబట్టి చెశాము· వీళ్ళకు, వాళ్ళకు అనీ కాదు·

శ్రీ పి· రామస్వామి:– హోం మినిస్టరుగారు సరిగ్గా చెప్పలేదు, ఓల్డ్ సిటీలో గొడవ అయితే పదో పండో లేరు, కానీ అక్కడ ఒక ప్రైవేట్ సంస్థను కాపాడేందుకు వేలాది మంది పోలీస్ ఫోర్స్ ఎలా?·

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ :– మేడమ్ ఛైర్‌పర్సన్ సాహెబ్ హమారే హోమ్ మినిస్టర్ సాహెబ్ నే బహుత్ అచ్ఛా జవాబ్ దియా హై లేకిన్ ఆప్ కో సబ్ మాలూమ్ హై కల్ 6 దిసంబర్ కా దిన్ ఏక్ సియాహ్ దిన్ థా· ఇస్ లియే ముస్లిం కమ్యూనిటీ ఖాస్ తౌర్ పర్ పోలీస్ సే ఇజాజత్ లేకర్ ఏక్ రైలీ నికాల్ రహే థే పోలీస్ వాలోం నే ఇన్ రైలీ నికాలనే వాలోం కే పీఛే భాగ్‌నే వాలోం పర్ లాఠీ చార్జ్ కియా ఔర్ హాథోం పర్ మార్‌నే కే బాద్ పీఛే సే షూట్ కర్ దియే· ఖుద్ పోలీస్ ఆఫీసర్స్ ఇజాజత్ దేనే కే బాద్ భీ యే రైలీ నికాల్ రహే థే లేకిన్ పోలీస్ అకారణ్ ఇస్ తరహ్ కా ఫోర్స్ యూజ్ కియా· ఇస్ మే కోయీ షక్ నహీం కి ఇస్ మే 20, 25 బచ్చోం కో పకడ్ కర్ లే గయే హైం ఇన్ బచ్చోం కో కహాం రఖా గయా హై కిస్ పోలీస్ స్టేషన్ మే హైం యహ్ మాలూమ్ నహీం హో రహా హై· మైం హోమ్ మినిస్టర్ సాహెబ్ సే కహ్‌నా చాహ్‌తా హూం కి ఆప్ ఫౌరన్ ఇన్ లడ్‌కోం కో ఛోడ్‌నే కే లియే కహేం ఔర్ అసెంబ్లీ మే హమేం యకీన్ దిలాయేం·

శ్రీ ఎం· మాధవరెడ్డి :– అమానుల్లా ఖాన్ సాహెబ్ ఆప్ బోలే అభీ జో బీ జే పీ వాలే బోలే హైం మైం సబ్ నోట్ కర్ లియా హూం· అభీ మేరే కో కోయీ డిటైల్డ్ ఇన్‌ఫర్మేషన్ నహీం హోనే కీ వజహ్ సే మైం కిస్ తరీకే సే అభీ జవాబ్ దే సకూం· మైం నోట్ కర్ లియా హూం·

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ :– బచ్చోం కో గైర్ జరూరీ పకడ్ లియే హైం ఇన్ కో ఛోడ్‌నే కే లియే కమిషనర్ పోలీస్ సే బాత్ కీజియే·

శ్రీ ఎం· మాధవరెడ్డి :– బీ జే పీ, ఐ ఎం బీ టీ ఔర్ ఎం ఐ ఎం వాలే పోలీస్ కే ఖిలాఫ్ బోల్ రహే హైం పోలీస్ డిపార్ట్‌మెంట్ కో నికాల్ దియా జాయే తో అచ్ఛా హోగా క్యా? ఆప్ కా బోల్ దియే హైం మైం నోట్ కర్ లియా హూం·

శ్రీ పి· రామస్వామి:– బి·జె·పి·, ఎం·బి·టి· అని హోం మంత్రిగారు ఎలిగేషన్ చేశారు· పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు ఏం చేస్తున్నారు?

చెయిర్ పర్సన్:– మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు· ఇన్‌ఫర్మేషన్ లేదు అన్నారు·

*శ్రీమతి ఎం. మాధవరెడ్డి :— జీరో అవర్‌లో మీరు ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు మీరు ఏమన్నారో అవన్నీ రికార్డుల నుండి తొలగించడం జరుగుతుంది. మీరు ఆ విషయాన్ని ఎక్స్‌పంజ్ చేయమని కోరారు. ఆ విధంగా ఎక్స్‌పంజ్ చేయడం జరుగుతుంది. మీరు ఏ విషయాన్ని ప్రస్తావించారో అది రికార్డుల నుండి తొలగించ

రూలు 304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయము:
ప్రైవేటు వైద్య కళాశాలలను ప్రారంభించుటను గూర్చి:

శ్రీ జె.సి దివాకర రెడ్డి:– అధ్యక్షా, 1989లో ఆనాడు ఉన్న తెలుగు దేశం ప్రభుత్వం ప్రైవేటు మెడికల్ కాలేజీలు కోస్తా పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏ కారణంతో వారు ప్రైవేటు కాలేజీలు స్టార్ట్ చేయలేదో మాకయితే తెలియదు కాని కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జనార్ధన్ రెడ్డిగారి ప్రభుత్వంలో 1992లో ఈ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు పెట్టవలసిన అవసరం ఉందనీ, 3 కోట్ల ప్రజలతో రాష్ట్రం ఏర్పడితే 3 నుంచి 6,6 నుంచి 7 కోట్ల ప్రజలు అయ్యారనీ వారికి కావలసిన మెడికల్ కాలేజెస్ ఈ జనాభాకు అనుగుణంగా ఇక్కడ లేవని అనుకున్నారు. అలాగే ప్రక్కనున్న కర్నాటక రాష్ట్రానికి మన స్టూడెంటు వందలాది మంది పోయి 20, 30 లక్షల రూపాయలు డొనేషన్ కట్టి అక్కడ కాలేజీలలో చదువుతున్నారు ఆ రకంగా ఇక్కడ కూడా మెడికల్ ఫెసిలిటీస్ అభివృద్ధి పరచి మెడికల్ కాలేజీలు స్టార్ట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆనాడు జనార్ధనరెడ్డిగారు ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిలో కూడా ఆనాడు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కోటి రూపాయలు కార్పస్ ఫండ్, 50 శాతం సీట్లు గవర్నమెంట్ ఎమ్‌సెట్‌లో వచ్చిన వారికి ప్రభుత్వం సూచించిన వారికి ప్రభుత్వం ఫిక్స్ చేసిన కాలేజీ ఫీజులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 50 శాతం మేనేజ్‌మెంట్ వారు వారికి కావలసిన వారికి ఎమ్‌సెట్‌లో వచ్చిన వారికి సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా 5 సంవత్సరాలు ఇప్పుడు ప్రభుత్వ అధీనంలో ఉన్న హాస్పిటల్స్ వాడుకోవడానికి వారు అనుమతి ఇవ్వడం జరిగింది. 5 సంవత్సరాలు వాడుకున్న దానికి పిస్‌క్యూబ్డ్ ఫీజు వసూలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దివాకర రెడ్డిగారు సబ్జెక్టు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– వాళ్లకు వాస్తవం చెబుతుంటే కోపం వస్తోంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి.– నేను చెబుతున్న మాటలు వర్డ్ బై వర్డ్ కాకపోయినా వారు చెప్పిన సారాంశం నిన్నటి రోజున చెప్పింది అదే. అలాంటిది ఒక మెడికల్ కాలేజీకి పర్మనెంట్ ట్రస్టీ ఎలా వస్తారు? ఈనాడు లెఫ్ట్ టర్మ్ ట్రస్టీని ఏర్పాటు చేసుకోవడానికి అధికారం ఇచ్చినా ఎవరు మాత్రం వారి జేబులలో నుంచి ఇచ్చిన కార్పస్ ఫండ్ అది. ఆ రకంగా కాదు. ఎక్కడ ఎలా చేస్తున్నారో నాకు తెలియదు కాని మా అనంతపురంలో రూపొందించిన ఒక ట్రస్టీ ఉంది. దానిలో చాలా స్పష్టంగా ఉంది. లెఫ్ట్ టర్మ్ ట్రస్టీగా కొంతమందిని ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లా కలక్టర్ ఎక్స్ అఫిషియో చైర్మన్ అన్న మాట స్పష్టంగా ఉంది. వాళ్లు ఇస్తున్న 1.50 కోట్లు ఎవరి నుంచి ఇస్తున్నారు? ఈ ట్రస్టీలలో ఉన్న మెంబర్లు లేకపోతే వారికి సంబంధించిన వారు ఇస్తున్నారా అంటే అలా కాదు. ఇక్కడ ప్రతి రూపాయి కూడా ఆ జిల్లాలో ఉన్నటువంటి ఎన్.జి.ఓ.ల నుంచి కలక్ట్ చేశారు. ఆర్.టి.సి. ఎంప్లాయీస్ నుంచి కలక్ట్ చేశారు. లాస్‌లో ఉన్న సింగిల్ విండో సొసైటీలనుంచి రెండు వేల రూపాయలు ఈ ట్రస్ట్ కోసం వసూలు చేశారు. మరి కొంతమంది గ్రామస్థుల నుంచి వసూలు చేస్తున్నారు. సొమ్ము

ఒకరిది నోకు ఒకరిది అన్నట్టుగా ప్రభుత్వం చేస్తున్నది. కావాలంటే ఆ వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ బ్రిస్టీలో ఉన్న మెంబర్స్ లైఫ్ లాంగ్ మెంబర్స్, ఒకవేళ ఏ పరిస్థితుల్లోనయినా ఒక మెంబరు రాజీనామా చేసినా, చనిపోయినా ఆ ట్రస్టీమెంబర్ల స్థానంలో కొత్త మెంబర్ని ఎన్నుకుంటారు. ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా బ్రిస్టీని కదపడానికి అధికారం లేదు. ఈ డీడ్ ప్రకారం అనంతపురం హాస్పిటల్ కూడా వారి వశం అయ్యేట్లు ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒకటి రెండు విషయాలు దానిలో పొందుపరచినవి మీకు చదివి వినిపిస్తాను.

"The Secretary cum Correspondent of the Trust shall be in charge of the day-to-day administration of the Trust."

"The Trust snall be at liberty to hold trust fund together with any addition either in the same form or in any other desirable form of investment."

అలాగే ల్యాండ్ విషయం వచ్చేసరికి ట్రస్టీ వారే ల్యాండ్ అక్వైర్ చేయాలి. 5 సంవత్సరాలలో ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ మెడికల్ హాస్పిటల్ తయారు చేసుకోవాలని కాలేజెస్ కూడా తయారు చేసుకోవాలని నిర్బంధం తీసుకోవడం జరిగింది. అనాడు దీనికి కావలసిన డబ్బంతా కేవలం ట్రస్టీలో ఉన్న మెంబర్లే, ట్రస్టీకి సంబంధించిన వారు మాత్రమే చేయాలి. ప్రజల దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నారు. కేవలం ప్రైవేటు వ్యక్తులు హాస్పిటల్ ఏర్పాటు చేసి తద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మెడికల్ ఫెసిలిటీస్ అందించాలని తద్వారా ఎస్.సి., ఎస్.టి స్టూడెంట్లకు అవకాశం ఇవ్వాలనే దృక్పథంతో అనాడు మేము నిర్ణయం తీసుకుంటే అప్పుడు ఇటు ఉన్నవాళ్లు గాదె క్రింద పందికొక్కుల్లాగ సరస్వతి తల్లిని అమ్మేస్తున్నారన్న మాట చెప్పారు. ఇవ్వాళ మీరు చేస్తున్నదేమిటి? చాలా పెద్ద పెద్ద మాటలు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. వారు చెబుతున్న వినూత్నమైన పద్ధతిలో నో ప్రాఫిట్ నో లాస్ అన్న పద్ధతిలో కాలేజీలు ఇస్తాము చేయండి అన్నారు. అనాడు మేము కూడా కాలేజీలు ఇస్తామని ఒక నోటిఫికేషన్ ఇచ్చాము. అప్లయ్ చేసుకోమన్నాము. తరువాత కమిటీ వేశాము. ఆ కమిటీ ద్వారా సెలక్ట్ చేసిన వారిని ఎన్నిక చేయడం జరిగింది. ఇవ్వాళ అట్లా లేదు. ఎవరు స్పాన్సర్ చేస్తున్నారో తెలియడం లేదు. ఎక్కడా నోటిఫికేషన్ రాలేదు. కేవలం ముఖ్య మంత్రిగారు చెప్పిన మాట నో ప్రాఫిట్ నో లాస్ అంటే ఎవరికీ అర్థం కావడం లేదు. ఎక్కడి నుంచి ఈ డబ్బు వసూలు అవుతుంది? ఏ విధంగా ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుంది ఎవరికీ అర్థం కాని పరిస్థితిలో నో ప్రాఫిట్ నో లాస్ అంటున్నారు.

ముఖ్యమంత్రిగారు అనంతపురం వచ్చినప్పుడు మేము మెడికల్ కాలేజీలు ఈ రాబోయే సంవత్సరంలో మార్చి-ఏప్రిల్ మాసాల తరువాత నో ప్రాఫిట్ నో లాస్ క్రింద రన్ చేస్తాము, దీని కొరకు ఫ్లోర్ లీడర్స్ తో మాట్లాడుతాము, అన్ని పార్టీల వారితో మాట్లాడతాము, ఏ రకంగా చేయాలో ఆలోచన చేస్తామన్నారు. వారు మెసేజ్ ఇచ్చారు.

ప్రైవేటు మెడ్యకల కళాశాలలను ప్రారంభించుటను గూర్చి·

ఎక్కడ నుంచి మెసేజ్ వచ్చిందో తెలియదు· అనంతపురంలో ఎవరికీ తెలియకుండానే కేవలం కలక్టర్‌ని అడ్డం పెట్టుకుని ఎక్స్ అఫిషియో మెంబర్‌ని పెట్టి వారు మాత్రమే ట్రస్టీగా తయారయ్యారు· నిన్నటి రోజున స్పీకర్‌గారి పైన కొంతమంది దౌర్జన్యం చేసిన విషయం ప్రస్తావన చేస్తూ ముఖ్యమంత్రి అన్నారు· ఎవరండీ ఎన్·టి· రామారావు ఆయన ఎవరండి? తన జీవిత కాలం పెసిడెంటుగా ఉండాలంటే అది చెల్లదు అన్నారు· ఎక్కడయినా మరి పెంచి పోషించి స్థాపించిన వారు మీ అందరినీ ఎం·ఎల్·ఏ లు మంత్రులుగా చేసిన ఒక వ్యక్తి లైఫ్ లాంగ్ పెసిడెంట్‌గా ఉండడానికి ఎట్లా వీలవుతుందని క్వశ్చన్ చేసిన వారు లైఫ్ లాంగ్ ట్రస్టీగా ఎలా నియమిస్తారు?

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

·12·20 మ· | శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఉన్నది ఉన్నట్లుగా చెబుతుంటే కోపం ఎందుకు? ఆ ట్రస్ట్‌లో వున్న డబ్బును ట్రస్టీ యొక్క సమ్మతిలో మరొక ట్రస్ట్‌కు యిన్వెస్ట్ చేసే అవకాశం కూడా వుంది· అదే విధంగా The present trustees shall hold their office during their life time. In case they wish to retire earlier from the Trust Board they may do so after giving 3 months notice in writing. Any vacancy in the Trust Board, arising either out of voluntary resignation or death or physical or mental incapacity of any Trust Member, shall be filled in by electing any person by the Members of the Trust Board. ఈ రకంగా ఎన్నో అవకతవకలు వున్నాయి· The trustees shall be at liberty to reimburse themselves any expenses incurred by them personally for and on behalf of the Trust. అధ్యక్షా, నాకు ఒక విషయం అర్థం కావడం లేదు· వారు పర్సనల్‌గా ఖర్చు చేసే డబ్బు కూడా ప్రజలు యిచ్చిన డబ్బు నుండి అనుభవించాలా అని అడుగుతున్నాను· ఇంతకంటే ఘోర విషయం మరొకటి వుండదు· ప్రజల సొమ్మును అనుభవించడం ఏమిటి? హాస్పిటల్‌ను కూడా వారి వశం చేస్తారా? హాస్పిటల్ స్టాఫ్ విషయంలో కలుగజేసుకోవడానికి కూడా యిక్కడ అవకాశం వుంది· డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వున్నారు· వారు అనంతపూర్ వచ్చి, అక్కడ పెసిస్ కాన్ఫరెన్సు పెట్టి ఈ మెడికల్ కాలేజ్‌ని మొదలు పెట్టిన తరువాత ప్రతీ సూడెంట్ రు· 75 వేలు కట్టవలసి వుంటుంది అని చాలా స్పష్టంగా చెప్పారు· 15 శాతం సీట్స్ నాన్ రెసిడెంట్ ఇండియన్స్‌కు కేటాయిస్తున్నట్లుగా కూడా వారు చెప్పారు· తమ ద్వారా ప్రభుత్వానికి, సభ్యులకు ఒక విషయం మనవిచేయదలచుకున్నాను· ఈనాడు మనరాష్ట్రంలో కూడా చాలా పెసివేట్ ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి· ఒక మెడికల్ కళాశాల వుంది· మన షోరుగు రాష్ట్రం మహారాష్ట్రలో 20 నుండి 25 వరకు పెసివేట్ కాలేజెస్ వున్నాయి· ప్రతి పెసివేట్ కాలేజ్ సీట్స్ విషయంలోను 15 శాతం యస్ఆర్ఐస్ కు యివ్వవచ్చును . అన్న మాట వుంది· కాని ఎన్ని కాలేజెస్ వారు 15 శాతం సీట్స్ ఎన్ఆర్ఐస్‌తో ఫిలప్ చేస్తున్నారు? యస్ఆర్ఐస్ రాని పక్షంలో ఆ 15 శాతం సీట్స్

మేనేజ్‌మెంట్‌కు యిస్తారు. మన రాష్ట్రంలో వున్న ప్రైవేట్ కళాశాలల విషయంలో కానీయండి, వొరుగు రాష్ట్రాలలో వున్న ప్రైవేట్ కళాశాలల విషయంలో కానీయండి సీటుకు రు. 10 లక్షల నుండి రు. 20 లక్షలు డబ్బు తీసుకుంటున్నారు. అయితే ఆ విధంగా యిచ్చే డబ్బు బ్లాక్ మనీయా -లేక వైట్ మనీయా అనే విషయం తమకు కూడా తెలుసు. ఎవరయినా సరే ఈ రాష్ట్రంలో రు. 20 లక్షలు చెక్ యిచ్చి తమ పిల్లలను ప్రైవేట్ మెడికల్ కాలేజెస్‌లో చేర్పించే పరిస్థితి లేదు ఏ రకంగా ఎకౌంట్ చూపించుతారు? 15 శాతం సీట్స్ ట్రస్టీలు తమకు నచ్చిన వారికి యిచ్చి ఆ డబ్బు జేబులో వేసుకునే అవకాశం వుందా, లేదా అని అడుగుతున్నాను. సీటుకు రు. 10 లక్షలు చేసుకున్నా ఒక కోటీ 50 లక్షల రూపాయలు వారికి వస్తాయి. అధ్యక్షా, నేను జనరల్‌గా మాట్లాడుతున్నాను. నేను ఎవరిపైనా పర్సనల్‌గా చెప్పడంగానీ, అపాదించడం గానీ చేయడం లేదు. ఇందులో వున్న లూప్‌హోల్స్ చెబుతున్నాను. ఈ రకమైన పరిస్థితి వున్నప్పుడు యిదంతా ఏ రకంగా జరుగుతుంది? రాయలసీమలోని యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులు రు. 75 వేలు కట్టి చేరే అవకాశం వుందా? యస్‌సి, యస్‌టి, బిసి రిజర్వేషన్ వుందని చెబుతున్నారు. రు. 75 వేలు కట్టి వారిలో ఎంతమంది చేరగలరు? ఎక్కువమంది చేరలేరు. రిజర్వ్ సీట్స్ ఫిలప్ కానట్లయితే వాటిని కూడా మేనేజ్‌మెంట్ పరం చేసే అవకాశం వుంది. రాష్ట్రంలో మెడికల్ కాలేజెస్ అవశ్యకత వున్నమాట నిజమే. ఆనాడు వారు ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రైవేటు కళాశాలలు వుండకూడదు అని ముక్త కంఠంతో అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రభుత్వ యాజమాన్యంలోనే వుండాలని వారు అనడం జరిగింది. అందువల్ల నేను ఈనాడు డిమాండ్ చేస్తున్నాను. కేవలం అనంతపూర్‌లోనే కాదు, యింకా మరికొన్ని చోట్ల మెడికల్ కళశాలల అవసరం వుంది. అవసరమైతే అడ్వయిజరీ కమిటీలు పెట్టమనండి అంతే తప్ప ఈ రకంగా ప్రభుత్వం డీడ్ ఇప్పుకొని, ఒక ఆఫీసర్‌ను పంపించి, కళాశాలను యిచ్చినట్లు ప్రకటించడం సరి అయినది కాదు. చాలామందికి అన్యాయం జరుగుతుంది.

(బెల్)

ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని, ట్రస్ట్‌కు స్వాధీనం చేసే విధానం కూడా సరి అయినది కాదు. ఈ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత శ్రీ కాకర్ల సుబ్బారావుగారి అధ్వర్యంలో ఒక కమిటీ వేయడం జరిగింది. ఇప్పుడున్న మెడికల్ కళాశాలల్లో సీట్స్ పెంచాలా, వద్దా అనే విషయం పరిశీలించవలసిందిగా ప్రభుత్వం కోరితే, ఈ రాష్ట్రంలో వున్న ప్రతి మెడికల్ కళాశాలలోను సీట్లు పెంచవలసిందిగా శ్రీ కాకర్ల సుబ్బారావుగారు చెప్పారు. ఒక్క దక్కన్ కళాశాలలో మాత్రమే సీట్లు పెంచాలని వారు చెప్పలేదు. ఈ ప్రభుత్వం ఏ వుద్దేశంతో ఆ కార్యక్రమం చేపటిందో, ఏ విధంగా ఆ ఉత్తర్వులు యిచ్చిందీ మాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక్క కళాశాలలో కూడా సీట్లు పెంచకుండా కేవలం దక్కన్ మెడికల్ కళాశాలలో 50 సీట్స్ పెంచడం జరిగింది. అంటే ఆ యాజమాన్యానికి ఎంత లాభం చేకూరుస్తున్నారు అనే విషయం ఒక్కసారి అలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇటువంటి తప్పుల తడకల విధానాలతో కాకుండా, సరియగు విధానంతో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను స్థాపించాలి. కాలేజీల యాజమాన్యం ప్రభుత్వానికి వుండే విధంగా చేయండి. అక్కడున్న

పెద్దమనుషులను అడ్వయిజరీ బోర్డులో సభ్యులుగా పెడితే మాకు అభ్యంతరం లేదు· అనంతపూర్ చాలా వెనుకబడిన ప్రాంతం· అక్కడ ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల కావాలి· ప్రభుత్వం ఎంత ఫీజు అయితే ఫిక్స్ చేసిందో, అంతే ఫీజు వుండాలే తప్ప అంతకంటే ఎక్కువ ఫీజు పే చేయడానికి వీలు లేకుండా వుండాలి· ఎక్కువ ఫీజు చెల్లించే విషయంలో మేము అసంతృప్తిని వెల్లడి చేస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· అనంతపూర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కావాలని మేము కోరుకుంటున్నాము·

శ్రీ కె· రామకృష్ణ (అనంతపురం):- అధ్యక్షా, గౌరవసభ్యులు దివాకరరెడ్డిగారు ఎన్నో విషయాలు చెప్పారు· దాదాపు రెండు దశాబ్దాలుగా అనంతపూర్ జిల్లా ప్రజలు అనంతపూర్‌లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి అనేకమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది· నేను విద్యార్థిగా వున్నప్పుడు కూడా ఎన్నో సందర్భాలలో మెడికల్ కళాశాల కొరకు విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది· 1988 సంవత్సరం ప్రాంతంలో యన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసే ప్రయత్నం జరిగింది· ఆ తరువాత జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రైవేటు మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరిగింది· రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున వీధుల్లో పోరాడిన ఫలితంగా, హైకోర్టు తీర్పు ఫలితంగా అప్పటికి అది రద్దు కావడం జరిగింది· ముఖ్యమంత్రిగా శ్రీ చంద్రబాబునాయుడు ప్రప్రథమంగా అక్టోబర్ 30 నాడు అనంతపూర్‌కి వచ్చిన సందర్భంగా ఆ ఊరిలో ఉన్నటువంటి వేధావులు, డాక్టర్లు, ఇతర పెద్దలందరూ, అదే విధంగా మంత్రులు, శాసనసభ్యులు, అందరం ఆయనకు విజ్ఞప్తి చేసిన ఫలితంగా అనంతపూర్‌లో, పూర్తిగా ప్రైవేట్ రంగంలో కాకుండా జిల్లా కలెక్టరును ట్రస్ట్ చైర్మన్‌గా వుంచి నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్‌లో నడపండని ఆయన చెప్పడం జరిగింది· అందులో సెక్రటరీ టు గవర్నమెంట్ ఎపిపాచేయన్ శర్మగారి నుండి జిల్లా కలెక్టరుకు మెసేజ్ వచ్చింది· The Message says that "the Hon'ble Chief Minister announced sanction of Medical College for Anantapur which will be started from the next year. He expressed that a Trust should be formed with the Collector as Chairman and the College should be run on 'no profit - no loss' basis. అధ్యక్షా ఇది అక్కడి నుండి వచ్చింది· వచ్చిన తరువాత కలెక్టర్‌గారు చొరవ తీసుకొని అక్టోబర్ 26న ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది· ఈ ట్రస్ట్‌కు జిల్లా కలెక్టర్ చైర్మన్ వైస్‌చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారి కుమారుడు డాక్టర్ సుధీర్‌రెడ్డి వున్నారు· ఆయన ప్రముఖ వైద్యులు· వారు అనంతపూర్ లోనే వున్నారు· రిటైర్డ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ మాత్రమే కాక వైద్యవిధాన పరిషత్‌లో కూడా పని చేసిన వ్యక్తి, అనంతపూర్, హిందూపూర్, అదోని హాస్పిటల్స్‌ను డెవలప్ చేయడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి

12·35 మ·

శ్రీ రామసుబ్బయ్యగారు కార్యదర్శిగా ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది· వీరందరు కోరుచున్నారు· ఈ ట్రస్టులో సభ్యులుగా వున్నవారందరు కూడా సమాజంలో గౌరవ

కలిగిన వ్యక్తులే· దీనిలో డబ్బులు కావాలని, సీట్లు కావాలని ఎవరూ కోరుకోవడం లేదు· అంతేకాకుండా, దీంట్లో చెక్‌పవర్ కూడా జిల్లా కలక్టరుకే వుంటుందని మనవి చేస్తున్నాను· జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజలు స్పందించి లక్షలాది రూపాయలు యివ్వడానికి ముందుకు రావడం జరిగింది· అక్కడ, మన గౌరవ మంత్రి శ్రీ జయరామ్‌గారు 20 లక్షలు చెక్ బహుకరించడం జరిగింది· యీ ట్రస్టు కోసం జిల్లాలో వున్న వేలాది మంది ఉపాధ్యాయులు, గతంలో ఎప్పుడూ లేనటువంటి విధంగా ఒక రోజు వేతనాన్ని ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది· ఎన్·జి·ఓలు, ఆర్టిసి ఉద్యోగులు, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు మొత్తం కానిస్టేబుళ్లు, ఎస్·పి· మరియు అటెండరు నుంచి కలక్టరువరకు అందరు కూడా వేలాది మంది స్వచ్ఛందంగా వారి వారి అసోసియేషన్లు సమావేశాలు ఏర్పాటు చేసి ఆ సమావేశాలలో తీర్మానాలు చేసి దాదాపు 40 – 50 లక్షల రూపాయలు, ఒక రోజు వేతనాన్ని ఇచ్చారు· పెన్షనర్స్‌కు వున్న ఇబ్బందులు అందరికీ తెలుసు· అయినా కూడా వారు ఒక సమావేశము ఏర్పాటు చేసుకుని వారు కూడా ఒక రోజు వేతనాన్ని యివ్వడానికి ముందుకు వచ్చారు· ఇంత స్వచ్ఛందంగా మా జిల్లాలో నాకు తెలిసినంతవరకూ ప్రజలు ఏ ఒక్క సమస్యకు కూడా ముందుకురాలేదు· ఎంతో ఐక్యతతో అన్ని వర్గాల వారు కలిసి దీనికి ముందుకు రావడం జరిగింది· ఆ తరువాత డిసెంబరు ఒకటవ తేదీన డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా· సూర్యప్రకాశ రావుగారు కూడా వచ్చి స్పాట్ అదీ సందర్శించారు· ఇతర అవసరాలు చూసి, స్థల సేకరణ చూసి సంతృప్తిపడడం జరిగింది· ఇంత పెద్ద ఎత్తున ప్రజల్లోంచి స్పందన కలిగి ఒక రోజు వేతనం యిచ్చి, 10 లక్షలు డబ్బులు యిచ్చినవారు ఏ ఒక్కరు కూడా మరి రేపు సీట్లు కావాలని అడుగ లేదు· దానిలో పలుకుబడిని కోరడం లేదు· మేము అవసరం అయితే మళ్లీ కొన్ని లక్షల రూపాయలు – కోటిన్నర రూపాయలు కట్టడానికి సిద్ధంగా వున్నాం కాని ప్రైవేట్ యాజమాన్యం అధ్వర్యంలో కళాశాల నడవడం మాకు అక్కర లేదన్నారు· ప్రజల భాగస్వామ్యంతో, ప్రజల ఆర్థిక సహకారంతో ప్రభుత్వంవారే యీ కళాశాల నిర్వహించాలని మా జిల్లాలలో అందరూ కోరుకుంటున్నారు· దానికి డబ్బులు యిస్తున్న వారు కూడా అదేకోరుచున్నారు· ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· జిల్లాలో ప్రజాప్రతినిధులు, ఎంఎల్ఏలు, ఎం·పిలు, జిల్లాపరిషత్ ఛైర్మన్లు ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్లు మరింత ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారు· కొంతమంది అనేక· రకాలుగా ప్రక్కదారులు పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు· జనార్ధన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మేమందరం కూడా స్పష్టంగా వ్యతిరేకించడం జరిగింది· కళాశాల పెట్టి సీట్లు కొనుక్కునే పద్ధతి మాకు ఒక్కరలేదని మనవి చేశాము· నేను మనవి చేసేది ఏమిటంటే, ప్రభుత్వం రూల్సు ప్రకారం 'ఎంసెట్' మెరిట్ ప్రకారం సీట్లు కేటాయించి ఆరకంగా కళాశాలను నిర్వహించాలని కోరుతున్నాము· కాంగ్రెసు పార్లమెంటు మెంబరు శ్రీ అనంత వెంకట రెడ్డిగారు కూడా చెప్పారు· వారు వ్రాసిన లెటర్‌ను చదువుచున్నాను –

"I am extremely happy to note that a Trust has been formed under your Chairmanship. In this connection, it is to inform that the site selected for medical college near engineering college is most suitable considering all the requirements. Further, it is desirable to have the blessings of Sri Bhagwan Satya Sai Baba for establishment of medical college at Anantapur."

ఇది పార్లమెంటు సభ్యులు, సీనియర్ కాంగ్రెసు నాయకులు అయిన అనంత వెంకట రెడ్డిగారు కూడా ట్రస్టు ఛైర్మన్‌గారికి ఎడ్రస్ చేయడం జరిగింది· అది కాకుండా, నిన్న ఉదయం 6 గం·లకు ట్రస్టు మెంబర్లకు అక్కడ ఇంటర్వ్యూవున్నది· కానీ, ఇక్కడ చర్చకు వస్తుందని మేము అనుమతి తీసుకుని వాయిదా వేసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను· సీనియర్ కాంగ్రెసు నాయకులు, మాజీ డిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వై· పుల్లారెడ్డి ఒక రు· 10 లక్షలు యివ్వడానికి యిప్పటికే పత్రికా ముఖంగా ప్రకటించారు· మాజీ పార్లమెంటు సభ్యుడు, సీనియర్ కాంగ్రెసు నాయకులు పుల్లయ్యగారు కూడా దీనికి అనుకూలంగా మద్దతు యిస్తున్నారు· విరాళం ప్రకటించడానికి ముందుకు వచ్చారు· వీరందరు కూడా, అన్ని పార్టీల వారు కూడా సహకరిస్తున్నారు· డిల్లా అభివృద్ధి ఇష్టం లేనివారు ఇందులో కూడా రాజకీయంగా యిది చూడలేనివారు మాత్రం వ్యతిరేకిస్తున్నారని మనవి చేస్తున్నాను· ట్రస్టు వారికి విరాళాలు యివ్వవద్దని డిల్లా ప్లానింగు బోర్డు మీటింగులో చెప్పారు· బ్రోచర్స్ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో వుంటుంది· ఎవరు అయినా చలానా పే చేస్తే వారికి యిస్తారు· యిది పబ్లిక్ డాక్యుమెంటు కాని ఏదో ఎవరికి దొరకకుండా దాచిపెట్టారు· సామాన్యులు చెపితే ఆశ్చర్యం లేదు కాని, ఎంతో తెలివైనవాడు, డిల్లాలో, రాష్ట్రంలో పేరుపొందిన వ్యక్తి శ్రీ జె·సి· దివాకర రెడ్డిగారు చెప్పారు· తెలివైనవాడు, చాకచక్యం కలిగినవాడు కాదు, కాంగ్రెసు అధికారంలో వున్నప్పుడు ఎవరు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటికే తన బుట్టలో వేసుకున్నాడనే పేరు గాంచిన దివాకర్ రెడ్డిగారు బ్రోచర్స్, పబ్లిక్ డాక్యుమెంటు అయితే దొంగలకు కూడా దొరకకుండా దాచారు·

(ఇంటరప్షన్స్)

వీరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? మాకు అర్థంకావడం లేదు· వారు చెపుతున్నారు· యి ట్రస్టులో సభ్యులందరు కూడా ఎంతో అనుభవం కలిగినవారు, గౌరవం కలిగినవార వున్నారు అయనకు కూడా తెలుసు· వీరిపై బురద చల్లుతున్నారు· ఎస్‌సిలపై, బిసిలపై 7 వేలు కడుతున్నారని చెప్పారు· బిసిలపైన, ఎస్‌సిలపైన, ఎస్‌టిలపైన మీ కంటె యి ప్రభుత్వానికి, మాకూ ఎక్కువ ప్రేమ వుందని మనవి చేస్తున్నాను· కాంగ్రెసు వార అధికారంలో వున్నప్పుడు ఏమి చేశారు? మీరంతా కూడా గమనించాలి· బిసిల గురిం చెపుతున్నారు·, ఎక్కడో కాదు, హిందుపురం నియోజకవర్గంలో స్వయంగా ఎఐసి అధ్యక్షులు బిసి క్యాండిడేట్‌కు వున్నది ఏదో విద్యాధికుడు అయనకు టికెట్ ఇస్తే కాద అయన తమ్ముడిని పెట్టడం జరిగింది· బిసి క్యాండిడేట్‌కు గోరంట్లలో టికెట్ ఇసే ఫైనల్‌చేసి కొట్టి ఆరు నెలలపాటు, ఎలక్షన్ జరగకుండా చేసిన ఘనత మీకే దక్కింది కపట ప్రేమ నటిస్తున్నారు అనే ఘనత చరిత్ర వారికి కలదని మనవిచేస్తున్నాను· అందుక యిప్పుడు రాజకీయాలు అక్కరలేదు· ఇది డిల్లా డెవలప్‌మెంటుకు సంబంధించింది· వేల ప్రజలందరు కూడా కోరుచున్నారు· ట్రస్టులో వీరంతా శాశ్వతంగా సభ్యులుగా వుండాల కోరడం లేదు· అసెంబ్లీలో చర్చకు వచ్చింది· ట్రస్టు సభ్యులు యివాళ పంపడం జరిగింది

(పత్రాన్ని స్పీకరుగారికి పంపారు·)

12.40 | వారు కాలేజ్ ప్రారంభించవలసిందిగా కోరుతున్నారు. ఇష్టం వచ్చిన వారితో
మ. | ప్రభుత్వాన్ని కమిటీ వేయమనండి. ప్రభుత్వం ఏ పద్ధతి ప్రకారం నడుచుకో
మంటే ఆ పద్ధతి ప్రకారం నడపడానికి సిద్ధంగా వున్నారు. కాలేజ్ కావాలనే తాపత్రయం
అందరికీ వుంది. తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి ఈ మెమోరాండం పంపుతున్నాను.
అనంతపూర్ మెడికల్ కాలేజ్ ట్రస్ట్ కమిటీ వారు అందరూ ఐచ్ఛికంగా కాలేజ్ ప్రారంభం
అయ్యేవరకు మాత్రమే ట్రస్టీలుగా వుండి, ఆ తరువాత ప్రభుత్వం ఏ నిర్ణయం
తీసుకున్నా ఆమోదిస్తాము అని పంపిన కాపీని తమ దగ్గరకు పంపుతున్నాను. ఈ
సందర్భంగా స్పీకర్‌గారికి ఒక మనవి చేయదలచుకున్నాను. ఈనాడు జిల్లా ప్రజలందరూ
మెడికల్ కాలేజ్ కావాలని అంటున్నారు. కాలేజ్ ద్వారా డబ్బు సంపాదించాలనేది కాదు.
గతంలో ఆ పద్ధతిలో చేస్తే ఆమోదించలేదు అనే దుగ్ధతో కొంతమంది ఈ కాలేజ్ రాకుండా
ప్రయత్నం చేస్తున్నారు. మేము అప్పుడూ, ఇప్పుడూ ఒకటే చెబుతున్నాము. కాలేజ్‌ని
ప్రభుత్వమే నడిపించాలి. ప్రభుత్వానికి ఆర్థికంగా పెనుభారం వుండడం కోసం ప్రజలు
స్వచ్ఛందంగా ముందుకు వచ్చినప్పుడు వారి నుండి డబ్బు తీసుకొని కాలేజ్ నడపవలసిందిగా
కోరుతున్నాము.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మధ్యలో యింటరప్ట్ చేయకుండా క్లారిఫికేషన్ అడిగే
సందర్భంలో మాట్లాడండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు యింతకుముందు
మాట్లాడుతూ నా పైన కొన్ని వ్యక్తిగత ఆరోపణలు చేశారు. అది సరియగు విధానం కాదు.
వారు ఆరోపణలు చేయదలచుకుంటే ముందుగా నోటీసు యిచ్చి వేసి వుంటే బాగుండేది. ఆ
ఆరోపణలను ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పర్సనల్ ఎలిగేషన్ ఏమీ లేదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా, మరొకమారు స్పష్టంగా చెబుతున్నాను. ఈ
బ్రేలాస్‌కు ఎమెండ్ చేయవలసిన అవసరం వుంది. 'లైఫ్ లాంగ్ ట్రస్టీస్' అనే మాట
వుంది. ఎవరయినా చనిపోతే, లేదా మరేదన్నా అయితే ఆ ప్లేస్ లో వారే ఎన్నుకోవాలి' అనే
మాట కరెక్టు కాదు. ప్రభుత్వానికి' సేవ కావాలి. ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి.
నేను ఎవరికీ డబ్బు యివ్వవద్దని చెప్పడం లేదు. ప్రభుత్వం కాలేజ్ యివ్వడానికి సిద్ధపడితే
స్వచ్ఛందంగా మరింత డబ్బు యివ్వడానికి మేము కూడా ముందుకు రావడానికి సిద్ధంగా
వున్నాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని
అనంతపూర్‌లో ఒక ప్రైవేటు మెడికల్ కాలేజ్ వస్తూ వుంటే దివాకర రెడ్డిగారు
సంతోషించవలసింది పోయి ఈనాడు దాని గురించి శాసనసభలో...

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, Point of Order. Personal allegations were made on Sri J.C. Divakar Reddy by Sri Ramakrishna We know the Rule 281. స్పీకర్ సర్, ఇప్పుడు దివాకర రెడ్డిగారి పైన రామకృష్ణ గారు పర్సనల్ ఎలిగేషన్స్ చేశారు· దాన్ని ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాము· ఆ విషయంలో తమరు ఏమి నిర్ణయం తీసుకున్నారు? I request you to expunge the derogatory remarks made by the Hon'ble Member.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎలిగేషన్స్ ఏమీ లేవు·

శ్రీ జె·సి· దివాకర రెడ్డి:– అధ్యక్షా, వారు పర్సనల్ ఎలిగేషన్స్ చేశారు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇటువంటి సందర్భాలలో, సభ్యుల మీద పర్సనల్ ఎలిగేషన్స్ చేసినప్పుడు ఆ వ్యక్తిని సమాధానం చెప్పుకోవడానికి అవకాశం యివ్వవచ్చు· సభలో లేనప్పుడు ఎక్స్‌పంజ్ సమస్య వస్తుందే తప్ప సభలో వుంటే రిప్లయ్ చెప్పే అవకాశం యిస్తే సరిపోతుంది·

శ్రీ జె·సి· దివాకర రెడ్డి:– ఉదయం జనార్ధన్ రెడ్డిగారు ఎక్సైజ్ మంత్రిగారిపైన మరికొందరి పైన పర్సనల్ ఎలిగేషన్స్ చేసినప్పుడు, వాటిని ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది· ఇప్పుడు తీసుకున్న తీరునే ప్రిసిడెంట్‌గా తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు· నోటీసు ముందుగా యివ్వకుండా పర్సనల్ ఎలిగేషన్స్ చేయవచ్చుననేది ప్రిసిడెంట్‌గా తీసుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బిజినెస్ జరగనీయండి·

శ్రీ సివిచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, దివాకరరెడ్డిగారికి కానీయండి, ఇతర మిత్రులకు కానీయండి సభా సాంప్రదాయాలు, నిబంధనలు తెలియనివి కాదు· కొన్ని సందర్భాలలో ఆవేశం వల్ల వ్యక్తిగత విమర్శలు జరుగుతున్నాయి· గౌరవసభ్యులు రామకృష్ణగారు దివాకర రెడ్డిగారి పైన, వారియొక్క వ్యక్తిగత పాత్ర పైన విమర్శనాత్మకంగా తమ అభిప్రాయం చెప్పారు· పార్లమెంటరీ పద్ధతిలో, పార్లమెంటరీ పరిభాషలో వున్నంతవరకు రికార్డులనుండి ఎక్స్‌పంజ్ చేయనవసరం లేదు వారిని అంతకంటే కఠిన పద్ధతుల్లో సమాచారం వుంటే వ్యతిరేకించమనండి· ఖండించమనండి అవసరమైతే మరొకసారి మాట్లాడడానికి అవకాశం యివ్వడం· మాకు అభ్యంతరం లేదు· ఎక్స్‌పంజ్ చేయడానికి కారణం లేదు·

శ్రీ పి జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, ఒక అవకాశం యివ్వండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వెంకటరెడ్డిగారికి అవకాశం యిచ్చాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, with all my experience I am telling, it is a bad precedent. If it is a precedent, let us follow this in future also. ఎంతో అనుభవం గల రాజేశ్వరరావుగారు మాట్లాడారు· నా మనవి ఒకటే ఇంతవరకు సాంప్రదాయం ఏమంటే, పర్సనల్ ఎలిగేషన్స్, రిమార్క్స్ పాస్ చేసినప్పుడు ఉన్న రూల్ పొజిషన్ కూడా యిన్‌వోక్ చేసిన ప్రిసిడెంట్స్ వున్నాయి· ఇకముందు, గతంలో వున్న ప్రిసిడెంట్స్ తీసివేసి క్రొత్తవి పెడుతున్నాము అంటే నాకు అభ్యంతరం లేదు·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, అధ్యక్షా·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి· పొద్దున నేను కొన్ని ఛార్జెస్ పెట్టినప్పుడు, వారు రూల్ చదవి రికార్డుల నుండి తొలగించాలని చెప్పడం జరిగింది· ఆ మేరకు స్పీకర్‌గారు రూలింగ్ యివ్వడం జరిగింది· కాంగ్రెస్ వారికి ఒక రూల్, మిత్రపక్షాలకు, అధికారపార్టీ వారికి వేరొక రూల్ అంటే ఎలా? నా మనవి ఏమంటే దివాకరరెడ్డి గారిపైన వ్యక్తిగత ఆరోపణలు చేయడం జరిగింది కనుక రికార్డుల నుండి తొలగించవలసిందిగా కోరుతున్నాను· ఆయన మెడికల్ కాలేజ్ రావడానికి వ్యతిరేకం కాదు· మెడికల్ కాలేజ్ పెట్టే విధానానికి మాత్రమే ఆయన వ్యతిరేకం·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ దివాకర రెడ్డిగారు వ్యతిరేకం కాదు అని చెప్పినందుకు సంతోషం·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– ఆ కాలేజ్ తెచ్చే పద్ధతి మంచిది కాదని చెప్పడం జరిగింది·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, వెనుకబడిన రాయలసీమలోని అనంతపూర్ జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ వస్తున్నందుకు నేను ఆనందిస్తున్నాను· ఇది రాష్ట్ర చరిత్రలోనే నూతన విధానం ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రజలు, రాజకీయ పక్షాలు, అక్కడున్న నాయకులు, అందరూ కలిసి సమిష్టిగా ప్రజల తాలూకు వీరాళాలతో, స్వచ్ఛంద సంస్థల నుండి వీరాళాలు సేకరించి ఒక మెడికల్ కాలేజ్ ని ట్రస్ట్ ద్వారా స్థాపించాలనే ఒక వినూత్న ప్రక్రియను ప్రారంభించినందుకు సంతోషంగా వుంది· ఇందుకు అందరినీ అభినందిస్తున్నాను· నేను గత 13 సంవత్సరాలుగా శాసనసభ్యునిగా వున్నాను· ఎన్నో పర్యాయాలు ఈ అంశాన్ని గురించి చర్చించాము· గత 20 సంవత్సరాలుగా అక్కడ మెడికల్ కాలేజ్ కావాలనే ప్రతిపాదన వుంది· 1989లో లింగసెట్టి సూర్యనారాయణ చైర్మన్‌గా వున్నప్పుడు అనంతపూర్ జిల్లాకు వెళ్ళి అక్కడ మెడికల్ కళాశాల కావాలని ప్రభుత్వానికి నివేదిక యిచ్చిన విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను· ప్రైవేటు మెడికల్ కాలేజెస్ విషయంలో ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకున్న వారి విషయం కూడా మనకు తెలుసు· వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని ఎవరూ తప్పుపట్టలేని రీతిలో డబ్బు వసూలు

చేయకుండా, మిస్‌అప్రాప్రియేచే చేయకుండా వుండడం కోసం జిల్లా ఎడ్మినిస్ట్రేటర్‌గా వున్న జిల్లా కలెక్టరును ట్రస్ట్ చైర్మన్ గా పెట్టడం జరిగింది. అందులో తప్పు ఏముందని తమ ద్వారా విమర్శిస్తున్న వారిని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు యిచ్చింది. నాన్‌కాంట్రోవర్షియల్ పర్సన్స్, ఫిలాంత్రఫిస్ట్స్ మొదలైన వారిని కమిటీలో వేసుకొని ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని, ప్రజల నుండి విరాళాలు సేకరించి, పద్ధతి ప్రకారం మెడికల్ కాలేజీని స్థాపించడానికి ప్రభుత్వం ముందుకువస్తూ వున్నప్పుడు ప్రభుత్వాన్ని అభినందించవలసింది పోయి అందులో లొసుగులు వున్నాయంటూ కళాశాల రాకుండా వుండడానికి, ఇంతకుముందు ప్రైవేట్ కళాశాలలు యిచ్చే కుంభకోణంలో కోట్ల రూపాయలు చేతులు మారాయి కాబట్టి, ముఖ్యమంత్రి పదవిని కూడా పోగొట్టుకున్నారు కాబట్టి కొందరు అడ్డు తగలడం జరుగుతోంది. డెమోక్రాటిక్ నార్మ్స్‌లో, సిద్ధాంతపరంగా వెనుకబడిన ప్రాంతంలో కళాశాల పెట్టడం కోసం ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడు ఆ విధానాన్ని విమర్శించడం మంచిది కాదని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గారు యిన్‌స్పెక్షన్‌కు వెళ్లి రిపోర్టు యిచ్చారని గౌరవసభ్యులు చెప్పారు. మెడికల్ కళాశాల స్థాపించాలంటే ఎన్నో రకాల అనుమతులు కావాలి. గవర్నమెంట్ కొన్ని రకాల సర్టిఫికేట్స్ యివ్వవలసి వుంటుంది. మెడికల్ కౌన్సిల్ అనుమతి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి కావలసి వుంటుంది. మొగ్గ దశలోనే ఈ విధంగా వర్ధించుకోవడం భావ్యం కాదు. మెడికల్ కళాశాల వస్తూ వుంటే దివాకరరెడ్డిగారు అత్యంత ప్రాధాన్యత గల విషయంగా 304 క్రింద ఏ విధంగా యిచ్చారో అర్థం కావడం లేదు. నేను ఈ సందర్భంగా కోరేది–అనంతపురంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి మనమందరం సహకరించాలని. ఏవైనా పొరపాట్లు ఉంటే, ప్రభుత్వ దృష్టికి తీసుకొని రండి, వాటిని సరిదిద్దుకొందాం. కాలేజ్ రాకుండా చేయడానికి, అడ్డుకోవడానికి ప్రయత్నం చేయకండి. మీకు ఒక విషయం చెబుతాను – అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అనే పేరు మీద నాకు ఒక లెటర్ వచ్చింది. "అనంతపురంలో మెడికల్ కాలేజ్ రాకుండా మూసేందుకు మా పార్టీ శాసనసభ్యులు అడ్డుపడటానికి చూస్తున్నారు. మా వాళ్లు మంచి కార్యక్రమాలకు అడ్డు పడతారు, తప్పుడు కార్యక్రమాలకు అడ్డు చెప్పరు" అనివారి పార్టీ కార్యకర్తలే లేటర్ వ్రాసారు. దానిని మీరు అవగాహన చేసుకోండి. ఇది ఒక మంచి కార్యక్రమం అని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

12·50 మ.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– మీ వాళ్లు కూడా వ్రాసారు – "మా వాళ్లు ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావును వెన్నుపోటు పొడిచారు"అని దానికేమి చెపుతారు?

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ఉన్న విషయాలు చెపుతున్నాను. కావాలంటే ఆ లేఖ కూడ పంపిస్తాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– అవి అన్నీ డూప్లికేట్ సంతకాలు. మాట్లాడాలంటే మంచిగా మాట్లాడాలి. ఏది పడితే అది కాదు.

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ప్రభుత్వం చిత్తశుద్ధితో రాయలసీమ ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజ్ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నది, కాబట్టి ఇది మంచి విషయం· అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నందుకు వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను· ఇంకా మరింత స్ఫూర్తితో ఆ మెడికల్ కాలేజ్ సత్వరమే ఏర్పాటు కావడానికి మనమందరం సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో అదనంగా మెడికల్ కాలేజీలు ప్రారంభించడం కోసం ఏ విధమైన పద్ధతులు అవలంభించాలో, అదే విధంగా ప్రభుత్వపరంగా మెడికల్ కాలేజీలు ప్రారంభించే అవకాశం ఉన్న సందర్భంలో ఈ ప్రయివేట్ మెడికల్ కాలేజీలు ఎందుకు ప్రారంభించవలసి వస్తున్నదీ అనే విషయంలో ఈ 304వ నిబంధన క్రింద చర్చ వచ్చింది· అందులో భాగంగా, అనంతపురంలో మెడికల్ కాలేజ ఏర్పాటు గురించి ప్రత్యేకంగా ఈ చర్చ వచ్చింది·

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఒకసారి గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ప్రయివేట్ కాలేజీలు ఇచ్చిన తరువాత, అది ఎంతవరకు పోయిందో మనకి తెలుసు· ముఖ్యమంత్రిగారు పదవీ విరమణ చేసే స్థాయి వరకు పోయింది· రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు అదనంగా రావాలని సర్వత్రా అంటున్నారు· కాంగ్రెస్ హయాంలో 300 సీట్లు పెంచుతూ జీ·వో· ఇచ్చారు· అందరూ హర్షం ప్రకటించారు· దానికి గాను కాకర్ల సుబ్బారావు అధ్యక్షతన ఒక కమిటీ వేశారు· వివిధ మెడికల్ కాలేజీల్లో సీట్లు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది· సీట్లు పెంచినంత మాత్రాన సరిపోదు· ప్రయివేట్ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు రావలసిన అవసరం ఉంది· ఎందుకుంటే ప్రభుత్వం దగ్గర నిధులు లేవు· కాలేజీతోబాటు, హాస్పిటల్ ఉండాలి కాబట్టి, రెండూ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం దగ్గర నిధుల్లేవు· ఈ రాష్ట్రంలో ప్రతిభ కలిగిన విద్యార్థినీ, విద్యార్థులకు న్యాయం చేకూర్చలేకపోతున్నాం కాబట్టి, పక్క రాష్ట్రమైన కర్ణాటకకు పోయి, లక్షల రూ·లు డొనేషన్స్ కట్టి, వారి తల్లిదండ్రులు అనేక కష్టనష్టాలకు ఓర్చి, చదివిస్తున్నారు· ఈనాడు మద్యం కొరకు కూడ··· అంటే విద్య, మద్యం రెండింటికి కర్ణాటకకు పోవడం వల్ల కర్ణాటక రాష్ట్రం బాగుపడుతున్నది· కాబట్టి ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలతో, ప్రజలతో సంప్రదించి, ఒక మెడికల్ కాలేజ్‌ను ప్రారంభించవలసిన అవసరం ఉంది· కాని ఈనాడు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం సరైనది కాదు· అనంతపురంలో కాలేజ్ ప్రారంభించడానికి ప్రభుత్వం ఒక వినూత్నమైన విధాన నిర్ణయం తీసుకొన్నది· ప్రయివేట్ పరంగా, ప్రభుత్వపరంగా, ఈ రెండూ కాకుండా, ప్రత్యామ్నాయంగా అటానమస్‌గా కొన్ని కాలేజీలు తీసుకొని రావాలని ఆలోచన చేశారు· The Government have thought if fit to explore a third alternative of enabling autonomous medical colleges to come up which would be managed by a semi-public trust comprising of officials and prominent non-political public persons.

అధ్యక్షా, అనంతపురంలో మెడికల్ కాలేజీ రావడాన్ని మేము వ్యతిరేకించడం లేదు. ఖచ్చితంగా రావాలి. కాని ఈరోజు మెడికల్ కాలేజీ ట్రస్ట్ పేరుతో అనంతపురంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతిస్తే, రేపు ప్రతి జిల్లాలోనూ ఇదే విధంగా ట్రస్ట్‌లుగా ఏర్పడి, "మీరు అనంతపురంలో పర్మిషన్ ఇచ్చారు కాబట్టి మాకు కూడ ఇవ్వండి" అని హైకోర్టుకు వెళ్లితే ఖచ్చితంగా హైకోర్టు డైరెక్షన్ ఇస్తుంది. అనంతపురంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. ఈ ధర్డ్ ఆల్టర్‌నేటివ్ గురించి ఎప్పుడైనా ఏ రాజకీయ పార్టీతోనైనా విస్తృతంగా చర్చించారా? ఏ చర్చ లేకుండా, ఇటువంటి విధానపరమైన నిర్ణయం రాష్ట్ర శాసనసభలో ఎప్పుడూ తీసుకోకుండా, ఆలోచించకుండా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తారా? అనంతపురంలోని ట్రస్ట్ ఇప్పటికే ఏ వంద, రెండు వందల కోట్ల రూ.లు వసూలు చేసుకొని ఉంటే ఫరవాలేదు కాని, ఇప్పుడు బజారున పడి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం చందాలు వసూలు చేస్తామంటే, దానిని నిర్వ్యంద్యంగా ఖండించవలసిన అవసరం ఉంది. ఈ చర్య సరైన చర్య కాదు. ఈ విషయమ్మై ముఖ్యమంత్రిగారు వెంటనే శాసనసభకు వచ్చి సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇది రాష్ట్ర భవిష్యత్‌కు, విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశం. ధర్డ్ ఆల్టర్‌నేటివ్‌ను తీసుకొని రావాలనుకొన్నప్పుడు, శాసనసభలో చర్చించి, పట్టాన్ని తీసుకొని రావడం గాని, అన్ని పార్టీలతో సంప్రదించిగాని జీ.వో. తీసుకొని రావాలే తప్ప, ఈ విధంగా కాదు. కాలేజీలు ప్రారంభించే ముందు ఒక నిర్ణయం తీసుకోండి. అయితే ప్రతి మెడికల్ కాలేజీతోబాటు హాస్పిటల్ కూడ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. దానికి గాను రూల్స్ రూపొందించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఎంసెట్ పరీక్ష విధానం మనం చూస్తూనే ఉన్నాం. విద్యార్థుల ప్రతిభకు ఆధారంగా కోర్సుల అలాట్ చేయకుండా, ఇష్టం వచ్చినట్లు ఆయా కాలేజీలకు పంపుతున్న సంధర్భాలున్నాయి వారిపై ఎవరి అజమాయిషీ లేదు. ముఖ్యమంత్రిగారు, ఎంసెట్ కన్వీనర్‌తో ఒక సమావేశాన్ని ఏర్పరచి, ప్రతిభ కల్గిన విద్యార్థుల భవిష్యత్ సర్వనాశనం కాకుండా చూడవలసిన అవసరం ఉంది. ఎంసెట్ పేపర్స్ రీవాల్యూ చేయమని హైకోర్టు ఉత్తర్వులిచ్చిన సందర్భాలున్నాయి. కాబట్టి ఇటువంటి లొసుగులన్నీ తొలగించాలంటే, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలంటే, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ధర్డ్ ఆల్టర్‌నేటివ్ తీసుకోవడం అన్నది సమంజసమైన పద్ధతి కాదు. అనంతపురంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు వెనుక ఉన్న బ్యాక్‌గ్రౌండ్ సరిగా లేదు. కాబట్టి వెంటనే ముఖ్యమంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేసి–18వ తేది తిరిగి సమావేశం అయ్యే లోపల – అన్నీ పార్టీల వారితో చర్చించి, ఒక నిర్ణయం తీసుకోవాలి. అనంతపురంలో మెడికల్ కాలేజీ కలెక్టరును అఫీషియల్ మెంబర్‌గా పెట్టి ప్రయివేట్ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం చాల విచిత్రమైన విషయం. అనంతపురంలో మెడికల్ కాలేజీ తీసుకొని వస్తాం అని చెప్పారు కాబట్టి, ప్రజలకు కూడ నమ్మకం కల్గించారు కాబట్టి, ప్రభుత్వ పరంగా ఆ కాలేజీ ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నం చేయండి గాని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ ధర్డ్ ఆల్టర్‌నేటివ్ తీసుకొని వచ్చేందుకు ప్రయత్నించకండి. అదే విధంగా ఈ

మెడికల్ కాలేజీల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ సక్రమంగా పాటించి, వాళ్లలోనూ, మెరిటోరియస్ విద్యార్థుల్లోనూ నమ్మకం కల్గించండి· కాబట్టి ఈ విషయాలన్నీ చర్చించడానికి ఒక సమావేశం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను· అంతవరకు ఈ థర్డ్ అల్టర్‌నేటివ్ పేరిట కాలేజీలు ప్రారంభించడానికి వీల్లేదు· అప్పటి వరకు ఈ అనంతపురం మెడికల్ కాలేజ్ విషయాన్ని కూడ అబేయన్స్‌లో పెట్టాలని తెలియచేసుకొంటూ, ముగిస్తున్నాను·

1·00 మ· | శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– స్పీకర్ సార్, ప్రైవేటు మెడికల్ కాలేజీల గురించి 304లో మెడికల్ కాలేజీలు, డెంటర్ కాలేజీలు యిస్తారని స్టేట్‌మెంటులో వున్నది· మహబూబునగర్ జిల్లా జడ్చర్లలో గత 70 ఏళ్లనుండి క్రిష్టియన్ మైనారిటీస్ పెద్ద హాస్పిటల్ నడుపుతున్నారు· దానికి కనీసం ఎసెన్షియాలిటీ సర్టిఫికెట్ కూడా యివ్వలేదు· మైనారిటీస్ గురించి అన్యాయం చేస్తే ఎట్లా? షాదాన్ ఎడ్యుకేషన్ ట్రస్టు వారు కూడా వారు కూడా మెడికల్ కాలేజీ కొరకు అప్లయి చేశారు· ఈ రెండు మెడికల్ కాలేజీలూ యిస్తే బాగుంటుంది· కాకర్ల సుబ్బారావుగారు గవర్నమెంటు కాలేజీలలో 50 సీట్లు ఎనౌన్సు చేస్తే, డక్కన్ మెడికల్ కాలేజీలో 50 మెడికల్ సీట్లు యిచ్చారు· దానిని కొందరు అపోజ్ చేస్తున్నారు· కాలేజీలు లేక బాధ పడుతున్నారు· దక్కన్ కాలేజీలో మైనారిటీలకు ఎడ్మిషన్లు తీసుకుంటున్నారు· దే ఆర్ ఎట్ ఫుల్ లిబర్టీ· ఆర్టికల్ 30 ఎ ప్రకారం లిబర్టీ వుంది· అడ్మిషన్లకు వైడ్ పబ్లిసిటీ యివ్వాలి· అప్లికేషన్లు వచ్చాక వాటిల్లో ఒక కాపీ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు పంపించాలి· ఇంకో కాపీ హెల్త్ యూనివర్సిటీకి పంపించాలి· ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌కి మరొక కాపీ పంపించాలి· 150 సీట్లు యిక్కడ వున్నాయి· సీట్ల కంటే దరఖాస్తులు సుమారు ఏ 500 వరకో వస్తే వాటికి సంబంధించి మెరిటోరియస్ టెస్టు హెల్త్ యూనివర్సిటీ వద్ద వుంటుంది· మీరు మైనారిటీ స్టూడెంట్సు అంటున్నారు· ధనవంతుల పిల్లలకే అడ్మిషన్లు దొరుకుతున్నాయి· మా వాళ్లకు టెస్టులో 700 మార్కులు వచ్చినా తీసుకోరు· ధనవంతుల పిల్లలకు 12000 ర్యాంకు వచ్చినా, మెరిట్ లేకపోయినా, వాళ్లకు యిష్టం అయితే, మనీ మేకింగ్ బిజినెస్‌లో తీసుకుంటారు· ముస్లిం పిల్లలను, పేదవాళ్లను కాపాడటానికి జి·ఓ· యివ్వాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక లెటర్ యివ్వండి అమానుల్లాఖాన్ గారూ·

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– అసెంబ్లీలో చెప్పడానికి లెటర్ అక్కరలేదండీ· ఎంసెట్ పరీక్షల్లో కూడా మైనారిటీలకు చెందిన పేదవాళ్లకు యివ్వకుండా ధనవంతుల కిస్తున్నారు· కనీసం బ్రేండింగ్ చేయండి· ఒక జి·ఓ· యివ్వండి· డక్కన్ కాలేజీలో అప్లికేషన్లు వస్తే ఒక కాపీ ఎ·పి· గవర్నమెంటుకు, మరోకాపీ హెల్త్ యూనివర్సిటీకి, మరో కాపీ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు పంపించాలి· మెరిట్ లిస్టు ఫాలో అవుతున్నాము· కాపిటేషను ఫీజు తీసుకోము· అట్లాగే ప్రైవేటు యింజనీరింగు కాలేజీ వుంది· 50 నుండి 70 శాతం మెజారిటీ నాన్‌ముస్లిమ్సు వున్నారు· మైనారిటీ పిల్లలు ఎం·సెట్· రాసి, సీట్లకు డబ్బు లేక చచ్చిపోతున్నారు బీద ముస్లిమ్సుకు అడ్మిషన్లు దొరకడం లేదు· ఒక రిక్షా పుల్లర్‌కు తన పిల్లవాడికి మెరిట్ వచ్చినా సీటు రాదు·

ఆయనకు రాకపోతే ఆయన వచ్చిపోతాడు· ఒక పోలీస్ కానిస్టేబిల్‌కు హార్ట్ ఎటాక్ వచ్చింది· వాచ్ పెట్టండి· జడ్చర్లలో కాలేజీకి ఎసెన్షియల్ సర్టిఫికేట్ యివ్వండి· మైనారిటీస్ మైనారిటీస్ అంటారు· వాళ్లకు కాలేజీలు యివ్వండి· షాదాన్ మెడికల్ కాలేజీకి, ఈ మెడికల్ కాలేజీకి, రెండింటికీ పరిషన్లు యిస్తే మైనారిటీలకు యిచ్చినట్లవుతుంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, అనంతపురంలో కాలేజీ యివ్వడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు· ఒక మూడవ ప్రత్యామ్నాయాన్ని రూపొందిస్తున్నారు· మూడవ ప్రత్యామ్నాయం మీద విస్తృతమైన చర్యలు జరగాల్సి వుంది· కేంద్రప్రభుత్వ నిర్దేశాలున్నాయో లేదో చూడాల్సిన అవసరం వుంది· అదే విధంగా అన్ని పార్టీల అభిప్రాయాలూ తీసుకుని విస్తృత స్థాయిలో చట్టాన్ని రూపొందిస్తే మంచిది· ఎక్కడైనా మూడవ ప్రత్యామ్నాయాన్ని కాలేజీల విషయంలో అనుమతించి, ఫలానా పద్ధతులు వుండాలని అంటే, చర్చలు జరిపి చట్టాన్ని రూపొందిస్తే మంచిదని నా అభిప్రాయం· అన్ని పార్టీలతో విస్తృతమైన సమావేశం జరిపి ఆ తర్వాత ఒక చట్టాన్ని రూపొందిస్తే వెనుకబడిన ప్రాంతాలకు వర్తించే విధంగా వుంటే మంచిది· అంతే కాని ఆదరాబాదరాగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు· ఒక ఎక్స్‌పర్టు కమిటీని ఏర్పాటు చేయండి· అన్ని పార్టీలతో విస్తృత స్థాయిలో చర్చలు జరపండి· వచ్చే శాసనసభ సమావేశాల్లో చట్టాన్ని పెట్టే ప్రయత్నం చేయండి· అప్పుడు మాత్రమే ఏర్పాటు చేస్తే మంచిదని సూచిస్తున్నాను·అధ్యక్షా కాలేజీ ఏర్పాటు చేస్తే మాకు ఏలాంటి అభ్యంతరమూ లేదు· కాని మూడవ ప్రత్యామ్నాయం వుంటే మాత్రం అది ఏ పద్ధతిలో వుండాలి అనేది ఆలోచించమంటున్నాం·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారికి, మన అఖిలపక్షంవారికి సమాధానం కుదిరే పరిస్థితులు కనబడుతున్నాయి· ఇది చాలా ప్రధానమయినటువంటి, మన రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రప్రజల ఆరోగ్యాన్ని రక్షించడానికి తక్షణం తీసుకోవలసిన చర్య· దీనిని కొద్దిగా గౌరవసభ్యులు, గౌరవ మంత్రివర్యులు సానుభూతితో పరిశీలించవలసినది· మీకు తెలియనిది కాదు· కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి అక్కడ రూ· 60 లేక 70 లక్షలు యిస్తున్నప్పటికీ సీట్లు యివ్వడం లేదు· డొనేషన్లు యిచ్చి సీట్లు తీసుకునే ప్రయత్నాలు కొందరు చేస్తున్నారు· మెడికల్ విద్య ప్రాముఖ్యత అ విధంగా వున్నది· ఆంధ్రరాష్ట్రంలో మనకు అది చాలా అవసరంగా వుంది· ఎవరూ కాదనలేరు· ఇక రెండవది, బిజెపి నాయకులు, సిపిఎం నాయకులు, కాంగ్రెసు నాయకులు చెప్పినట్లు వీటిని ధ్రువపరుస్తున్నాను· ఒక ప్రయోగం చేస్తున్నపుడు, దానిని మూడవ ప్రత్యామ్నాయం అనండి, వేరే పేరు ఏదైనా పెట్టండి, వినూత్నమైన ప్రయోగంగా అనంతపురంలో వచ్చిన అనుభవాన్ని ఉపయోగించుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పక్షాల ప్రజాప్రతినిధులు మరియు విద్యావేత్తలను కోడికరించి, వారితో చర్చించే ఒక స్వరూపాన్ని యిచ్చి తద్వారా ఒక చట్టాన్ని రూపొందించి, అటువంటి విద్యను ప్రవేశపెట్టి, మన రాష్ట్రంలో వైద్య విద్యకు ప్రాముఖ్యతనిచ్చి వందలాది, వేలాది విద్యార్థులకు అందించాల్సిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను; సుప్రీం కోర్టు జడ్జిమెంటు వల్ల గాని, హైకోర్టు జడ్జిమెంటు వల్ల గాని

తరతమ భేదాలు పరిశీలిస్తే 4 అంశాలున్నాయి: 1· నిర్వివాదంగా మెడికల్ విద్యను సాధ్యమైనంత వరకూ విస్తృతపరచాలి· ఈ అవసరాన్ని ఎవరూ కాదనలేరు· మెడికల్ విద్యను విస్తరింపజేయాలన్న నెపంతో, సాకుతో, దానిని అమ్ముకోడానికి, వేలం చేయడానికి, వ్యాపారం చేయడానికి ఎట్టి పరిస్థితులలోనూ అస్కారం వుండరాదు· సిద్ధాంతపరంగా వైద్య విద్యను సాధించవలసివున్నది· విద్య ఉన్నతమైన ప్రమాణం· ఎలాంటి మినహాయింపులు లేకుండా మెరిట్ అనేది దృష్టిలో వుంచుకోవాలి· ఇక రెండవది· రిజర్వేషను పాలసీసులను కాదనలేము· ఈ దేశంలో అది అవసరం· వెనుకబడిన తరగతులు, ఎస్·సి·, ఎస్·టి·లకు ఆర్థికంగా, సాంఘికంగా, విద్యావిషయకంగా బలహీనతలను దృష్టిలో పెట్టుకుని యావత్ దేశం నిర్దుయించిన విధానం కాబట్టి, ఈ మెడికల్ కాలేజీలలో ఎస్·సి·, ఎస్·టి·లకు బి·సి·లకు రిజర్వేషను యిచ్చే పద్ధతి ఉపయోగించాలి· తర్వాత విద్యార్థులు ఫీజు చెల్లించే విషయం· క్యాపిటేషను ఫీజు వుండే అవకాశం వుండకూడదు· నియంత్రించిన న్యాయమైన పద్ధతులలో ఫీజు నిర్ణయించాలి· ఇవన్నీ కూడా విద్యాలయాలు కానీ, కాలేజీలు కానీ
1·10 అటానమస్‌గా వుండాలి· ఏ సమస్య వచ్చినా అదే పరిష్కరించుకొనే విధానంగా,
మ· ఎవరెవరు సహకరిస్తే వారి సహకారాన్ని పొందుతూ, వారి కాళ్లమీద వారే నిలబడేవిధంగా అటానమస్‌గా ఉండాలి· నేను మనవి చేసేది ఏమిటంటే మెడికల్ కాలేజీలను ఎక్స్‌పాండ్ చేయాలి· విద్యతో మెరిట్ అనేది ప్రధానంగా వుండాలి· రిజర్వేషన్ పాలసీస్ అమలుజరపవచ్చు· ఫీజులు అందుబాటులో వుండాలి· కళాశాలలకు అటానమస్ పవర్ ఉండాలి· ఈ 5 సూత్రాలు అమలుపరిస్తే, ప్రజలనుండి ప్రభుత్వోద్యోగుల నుండి, టీచర్ల నుండీ, ధనవంతులు ఉదారంగా ఇచ్చే విరాళాలు ఉపయోగించుకొని, ప్రభుత్వపరంగా కళాశాల లాగా కాకుండా, నలుగురు ముగ్గురు పెట్టుబడిదార్లు కూర్చొని బాగా లక్షలు సంపాదించే ప్రైవేటురంగ కళాశాల అసలే కాకుండా ప్రజల సహకారంతో ఒక పీపుల్స్ కాలేజిగా దుర్వినియోగం జరగకుండా ప్రభుత్వం తరపున కలక్టరు కావచ్చు, ఎవరినయినా ఉపయోగించి, ప్రభుత్వం యొక్క యాజమాన్యం, ప్రజలయొక్క ప్రత్యేక సలహాలతో కాలేజీలు నిర్మిస్తే అది మూడవ ప్రయోగం అవుతుంది· ఇందుకు ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి, అనంతపూర్ విషయం రూపకల్పన చేసేందుకు చర్చించారు· ఇది సూత్రంగా, ప్రధానంగా, ఆచరణ యోగ్యంగా ఉన్నట్లు కనిపిస్తోంది· నేను మనవిచేసే 5 సూత్రాలకు అస్కారం ఉన్నట్లు కనిపిస్తోంది· దానిని ఆచరణలో గట్టిగా అమలుపరిచే లోపల గౌరవసభ్యులు దివాకర రెడ్డిగారు చెప్పినట్లు రాజకీయంగా తీసుకుంటే ఎవరి తరువాత ఎవరు మేనేజ్‌మెంట్ చేయాలి అనే పరిస్థితి వచ్చి, ఒకాయన చనిపోతే మరొకరిని ఎన్నుకోవాలంటే ఏ విధంగా ఎన్నుకోవాలి? దీనిని డెమొక్రటైజ్ చేయడానికి ఎన్·ఆర్·ఐస్ కు ఇవ్వకుండా, డబ్బు ఇచ్చినవాడే సర్వాధికారి అనే పద్ధతి కాకుండా చేయడానికి డెమొక్రటిక్ పద్ధతిలో అవసరమైన మార్పులు చేర్పులు చేసి అనంతపూర్ ప్రయోగం సార్థకం చేద్దాము· అనంతపూర్ ప్రయోగం పనికిరాదనీ, ప్రైవేటు అనీ కొట్టివేయడానికి వీలులేదు· గవర్నమెంట్ కాదు, ప్రైవేటు కూడా కాదు· కోఆపరేటివ్ సెక్టార్‌లో ప్రజలయొక్క పాత్ర ఉంది· డెమొక్రటిక్ పద్ధతులలో దీనిని చేయాలి· ఈ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన ప్రాంతాలలో డబ్బు కలవాళ్లు ఐచ్ఛికంగా కళాశాలలు పెట్టడానికి వస్తే, డెంటర్ కళాశాలలు, మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు గానీ పెట్టడానికి అస్కారం కలిగించేందుకు

అఖిలపక్ష సమావేశం సాధ్యమయినంత త్వరగా పిలిచి, అనంతపూర్ కాలేజీకి సంబంధించిన జి·వో· నిబంధనలు మాకు అందజేసి, అవసరం అయితే మార్పులు చేర్పులకు సిద్ధపడి ప్రభుత్వం ఒక నూతన విధానం రూపొందించాలని కోరుతున్నాను·

ఇందులో అరమరలు లేకుండా, ధైర్యంగా ముందుకువెళ్ళి, రాష్ట్రంలో వైద్యవిద్యను వ్యాపింపజేసే విద్యావిధానాన్ని రూపొందింపజేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీమతి కె· ప్రతిభాభారతి:– అధ్యక్షా,·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 304 తరువాత కాల్ ఎటెన్షన్ ఉంది· మీరు అప్పుడు మాట్లాడండి·

శ్రీమతి కె· ప్రతిభా భారతి:– అధ్యక్షా, సస్పెన్షన్ రివోక్ చేస్తే సభ్యులు వచ్చి మాట్లాడతారు· కాబట్టి సభ్యుల సస్పెన్షన్ రివోక్ చేయమని కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముందు మీరు మాట్లాడండి వెంకట రెడ్డిగారూ·

శ్రీ గాదె వెంకట రెడ్డి:– అధ్యక్షా, మనకు అందరికీ తెలిసిన విషయమే· రాష్ట్రంలో··

శ్రీ పి· నాగేశ్వర రావు:– అధ్యక్షా, మీరు రిగార్డ్స్ ఎక్స్ప్రెస్ చేయమని అన్నారు కాబట్టి వారు అందుకు మాట్లాడుతున్నారేమో? ఏమి చెబుతారో చెప్పమనండి·

శ్రీమతి కె· ప్రతిభా భారతి:– అధ్యక్షా, ప్రజా సమస్యల మీద చర్చించడానికి సస్పెన్షన్ రివోక్ చేయమని కోరడం జరిగింది· ఆరోజు కూడా షర్ట్స్ వేసుకున్నందుకు సస్పెండ్ చేయడం జరిగింది· ఆరోజు కూడా పర్ట్స్ తొస్తే హౌస్‌లోకి రండి అని గౌరవ స్పీకర్‌గారు చెప్పారు· కాబట్టి సస్పెండ్ రివోక్ చేయాలి· ప్రజా సమస్యల మీద చర్చించాల్సిన అవసరం, అవశ్యకత ఎంతైనా ఉంది· సస్పెండ్ రివోక్ చేయమని పదే పదే కోరుతున్నాను· ప్రజా సమస్యల మీద చర్చించాల్సిన ఉద్దేశ్యంతోనే కోరుతున్నాము· ఆ అవకాశం కలిగించనందుకు, సస్పెండ్ రివోక్ చేయనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము·

(కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు·)

1.20 మ· Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I would like to set the records straight. It is not our intention to keep those Members of the House away from work in the

House. Sir, these people have lambasted the Hon'ble Speaker who is the symbol of this House. Sir, it does not matter if they lambast me or our Chief Minister or any one or any floor leader - we can defend ourselves. It is the duty of the august House to defend the Hon'ble Speaker and our intention is not to keep them away from the House. If they apologise to the Hon'ble Speaker, they are welcome to come here and participate in all the democratic processess as a democratic institution. Sir, this autocratic style of functioning deserves condemnation from all and I am the first person to condemn it.

Mr. Depurty Speaker:- They have staged a walk-out already. I permit Sri Raghava Reddy, to speak.

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:- ప్రభుత్వాన్ని ఏ విధంగా విమర్శించినా ఎవరికీ అభ్యంతరం లేదు· కాని గౌరవ స్పీకర్ గారిని విమర్శించిన సందర్భంలో విచారం తెలిపితే వారు రివోక్ చేసుకుంటే ఇబ్బంది ఉండకూడదు· విచారం తెలిపితే రివోక్ చేయడానికి స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేశాము· వారు అంగీకరించారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ నుంచి రిప్లయి రాకపోతే, వారు వాకౌట్ చేశారు·

శ్రీ గాదె వెంకట రెడ్డి:- వైద్య విద్యార్థులకు సంబంధించినంత వరకు మన రాష్ట్రంలో సరియైన అవకాశాలు లేవు· అంటే కాలేజీలు చాలా తక్కువగా ఉన్నాయి· వైద్య విద్య కావాలనుకునే వారు చాలా ఎక్కువగా ఉన్నారు· ప్రైవేటు కాలేజీలు కావాలని అన్ని రాజకీయ పక్షాలూ అడుగుతున్నాయి· ఈ విషయంలో మా పార్టీ కూడా చాలా క్లియర్‌గా చెబుతోంది· వైద్య విద్య కావాలి, మెడికల్ కాలేజీలు కావాలి అనే దాంట్లో అభిప్రాయ భేధాలు ఎవరికీ లేవు· దానికి తోడు ఈనాడు రాష్ట్రంలో నర్సింగ్ హోమ్స్ చాలా పెరిగిపోతున్నాయి· ప్రైవేటు కాలేజీలు పెట్టుకోవాలంటే అక్కడ ఉన్న హాస్పిటల్ సౌకర్యం కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది· ఈ పరిస్థితుల్లో కాలేజీలు ఏ విధంగా పెట్టుకోవాలనేదాని గురించి ఆలోచించాలి·

దురదృష్టవశాత్తు శ్రీ ఎన్· జనార్ధన్ రెడ్డి గారి టైమ్‌లో కొన్ని కాలేజీలు శాంక్షన్ కావడం, ఆనాడు ఉన్న పరిస్థితినిబట్టి కానివ్వండి, మరేదైనా కానివ్వండి, అపోజీషన్ పార్టీలో ఉన్నవారు ముడుపులు పుచ్చుకున్నారనే వాదన చేశారు, ఆ జీ·ఓ· కూడా క్యాన్సిల్

అయిపోవడం జరిగింది· ప్రైవేటు కాలేజీలు పెట్టుకోవాలని ఇపుడు అందరూ అంటున్నారు· వాటికి నియమనిబంధనలు ఉండాలి, పట్టం ఉండాలి, పద్ధతి ఉండాలి· ప్రైవేటు కాలేజీలు పెట్టుకున్నా, నర్సింగ్ హోమ్‌లు పెట్టుకున్నా· రూల్స్ అన్నీ ఫ్రేమ్ చేసి పెట్టుకోవాలి అనే అభిప్రాయం అందరిలో ఉంది· ఇవన్నీ తెలుసుకోకుండా, ఇతర పక్షాలతో చర్చించకుండా, ఒక వినూత్నమైన ప్రయోగం పేరుతో అనంతపురంలో కాలేజీ పెట్టడం జరిగింది· అనంతపురంలో కాలేజీ పెట్టడానికి ఇక్కడ ఉన్న శాసన సభ్యులు 294 మందిలో వ్యతిరేకించే వారు ఎవరూ లేరు· అందుచేత ఒక చోట కాలేజీ ఇచ్చేటపుడు, ఒక ప్రయోగం చేసేటపుడు ఇతరులకు తెలియకుండా నిగూఢంగా చేశారనే అపవాదు ఉండడం మంచిది కాదు·

డీడ్‌లో చాలా 'ఫార్ రీచింగ్ కాన్‌సీక్వెన్సెస్' ఉన్న క్లాజులు పెట్టారు· దీనిని అమెండ్ చేయవలసిన అవసరం ఉంది· పెద్దలు, అన్ని రాజకీయ పార్టీలవారు అందరూ కూడా ముఖ్యమంత్రిగారికి మనవి చేశారు· సమావేశం ఏర్పాటు చేయండి, కూర్చోండి, మాట్లాడండి· ఎలా చేస్తే బాగుంటుందో అందరితో చర్చించి, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను·

ఈ డీడ్‌లో 'లెఫ్ట్ లాంగ్'గా ఉండాలనే ఆలోచనా విధానం మంచిపని కాదని నా అభిప్రాయంగా మనవి చేస్తున్నాను· డీడ్‌లో ఉండే విషయాలు అబ్జెక్షనబుల్‌గా ఉన్నాయి·

The contents of the Deed-what your memorandum says means it is not in the interest of the public and it amounts to "Just like the management by private individual" అనే మాట మనవి చేస్తున్నాను· కలెక్టరుగారి పేరు, ఛైర్మన్‌గారి పేరు తప్పితే, He is called ex-officio Chairman అంటున్నారు· సెక్రటరీ పేరుతో ఉన్నవారు All powers have been vested in the hands of the Secretary-cum-Correspondent. నాన వాలిఐకల ఐయ ఎప్పనెప్పటిక కూడా ఎ లఐకలగా ఇంజంఫయింన్స ఉందన్న మాట వినపడుతున్నది· దీనికి ఆస్కారం లేకుండా చంద్రబాబు నాయుడుగారు రాష్ట్రంలో మెడికల్ కాలేజీ పెట్టాలనే ఆలోచన మంచిది, పద్ధత్తైన ఆలోచన· రూల్స్, రెగ్యులేషన్స్ ఫ్రేమ్ చేసేటపుడు డాట్స్ ఎక్స్‌ప్రెస్ చేయడానికి ఆస్కారం లేకుండా కృషి చేయవలసిందిగా మాట్లాడుతూ, పొలిటికల్ పార్టీలనూ అన్నిటినీ పిలిచి నిర్ణయాలు చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· నాగేశ్వర రావు:– అధ్యక్షా, చాలా కాలంగా చంద్రబాబు నాయుడుగారు ఎక్కడకు మీటింగులకు వెళ్లినా, కొన్ని కాలేజీలు కలెక్టర్లు ట్రస్టీలుగా ఎక్స్ అఫిషియో సెక్రటరీలుగా వచ్చే కాలేజీలు పెడితే మంచిదని చెబుతున్నట్లు అక్కడక్కడ పత్రికలలోవేస్తున్నాము అనంతపురంలో స్పెసిఫిక్‌గా ఒక ఇస్యూ అక్కడ కాలేజీ పెట్టాలన్న గవర్నమెంటు ఇన్‌టెన్షన్ కూడా 304 ద్వారా వచ్చింది· అనంతపురంలో కాలేజీ పెట్టాలి· ఇంకా చాలా చోట్ల కాలేజీలు పెట్టవలసి వస్తే పెట్టవచ్చు, తప్పులేదు· మన ఆంధ్రదేశంలో విద్యార్థులకు బయటకు పోయి

చదవడానికి అవకాశాలు లేక అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదన్న విధానాన్ని గురించి గతంలో చర్చించాము. గతంలో 20 కాలేజీలు ఒకేసారి ఇచ్చేసరికి దాని ఇన్‌టెన్సిటీ అపార్థాలకు దారి తీసింది. ప్యాకోర్ట్ తీర్పు వచ్చింది. దానికి బ్యక్‌గ్రౌండ్ ఉంది. ప్యాకోర్ట్ తీర్పు తరువాత Central Government took cognisance of its seriousness. సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ తయారు చేసింది. ఆ యాక్ట్ పరిధిలోపలే మనం యాక్ట్ చేయాలి. మన ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలు లేదు. నేను అన్నీ చదివాను. చంద్రబాబు నాయుడుగారికి ఎప్పుడు చెబుదామన్నా ఆయనకు ఖాళీ లేదు. ఇప్పుడు ఆయన వినడానికి రెడీగా ఉన్నారు. I am only referring the Act dated 20th September 1993 - పార్లమెంట్‌లో పాస్ అయిన యాక్ట్ ప్రకారం the following organisations shall be eligible to apply for permission to set-up new medical colleges:-

1) Universities and State Governments or Union Territories. They can apply for new Medical colleges.

2) Autonomous bodies promoted by Central and State Governments.

3) Societies registered under the Societies Registration Act, 1860 or corresponding Acts of the State.

4) Public Trust-religious or charitable-registered under Indian Trust Act.

Only these four organisations can apply as per the Central Government Act. ఇదంతా గొడవ వచ్చిన తరువాత the very next day సెంట్రల్‌లో అర్డినెన్సు ఇచ్చారు. తరువాత సెంట్రల్ యాక్ట్ తీసుకొచ్చారు. ఇందులో మన స్టేట్ గవర్నమెంటు పాత్ర అనవసరంగా పెద్దది చేసుకుని చెప్పుకుంటున్నారు. జనార్ధన్ రెడ్డిగారు ఉన్నపుడు జరిగినా దాని వల్ల, దానికి మాగ్నిట్యూడ్ ఇచ్చి, ప్రతివారూ భయపడుతూ ఏదో చెబుతున్నారు. ఏదైనా కానివ్వండి, చర్చ వచ్చింది కాబట్టి ఇప్పటికైనా సరే, అల్ పార్టీ లీడర్స్‌ను పిలిచి మాట్లాడి అంగీకారానికి వచ్చి ఇది తయారు చేయండి, ఫరవాలేదు. మనం కేవలం అంగీకారానికి వస్తే సరిపోదు. ఇందులో స్టేట్ గవర్నమెంటు ఇచ్చే ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ ఒకటి. అంటే ఏమిటో కూడా సెంట్రల్ యాక్ట్‌ను డిఫైన్ చేశారు.

1·30 మ·

పిడీబులిటీ ఉండాలి· ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ అంటే వయబుల్గా, ఫీజిబుల్గా ఉండాలి· Essentiality Certificate in regarding desirability. Here is a desire and also feasibility for having a medical college is the point which the Government has to see and issue Essentiality Certificate. మన గవర్నమెంట్ కాలేజీలు ప్రారంభించడానికి వీలు లేదు· పర్మిషన్ కావాలి· ఇటువంటి మేధావులు ఇష్టం వచ్చినట్లు చేస్తారని· There is evaluation by Medical Council of India. వారికి ఉన్న ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎన్ని ఎకరాలు, ఎలా మెయిన్టెన్ చేస్తారు అనేది మెడికల్ కౌన్సిల్ రికమెండ్ చేయాలి· ఫైనల్గా గ్రాంట్ ఆఫ్ పర్మిషన్· కాపీ పంపిస్తాను· The Central Government, on the recommendation of the Medical Council of India, may issue letter of intent to set up a new medical college on such condition by modification in the original proposal as may be considered necessary. The formal permission will be granted after these modifications are accepted and the performance of bank guarantee for the required sums are furnished by the applicant. సెంట్రల్ గవర్నమెంట్ మాత్రమే పర్మిట్ చేస్తుంది· The Indian Medical Council should recommend. Our business is only to give Essentiality Certificate after satisfying about the desirability and feasibility. ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్ డిజైరబిలిటీ, ఫీజిబిలిటీ ఉందంటే న్యాయబద్ధంగా హేతుబద్ధంగా ఇవ్వడానికి రైట్ ఉంది· ఒక సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ చదివి వినిపిస్తాను· ఆ సమయంలో జనార్ధనరెడ్డిగారి ఎపినోడ్ తరువాత ఒక సొసైటీ సుప్రీం కోర్ట్ని అప్రోచ్ చేసింది· లిమిటేషన్స్ తెలియకుండా ఎవరో ఏదో మాట్లాడితే ఎవరూ ఏమీ చేయలేరు· The Respondent is the Union Government. The order of the Supreme Court is: 'The Solicitor General stated on instructions from the Central Government that the format for giving approval for setting up new medical and dental colleges shall be finalised within three months.' అప్పుడు అనాడు అన్నారు· ' The application of the petitioner shall 'be considered in accordance with law thereafter under the scheme within a reasonable time and the Writ Petition is disposed.' ' తరువాత దానిమేరుకు ఇప్పుడు హైకోర్ట్ జడ్జిమెంట్ ఇచ్చింది· ఒకసారి చదివి వినిపిస్తాను· Having regard to the facts of the case, I direct the first Respondent, the Secretary to Government of A.P., Medical & Health, to place the application already filed by the petitioner for issuing Essentiality Certificate before the Committee constituted for the purpose and the Committee shall consider the claim of the petitioner along with other

applications pending before the Government and pass appropriate orders regarding grant of Essentiality Certificate to the petitioner as early as possible, in any case within three months time from the receipt of this order. ఇప్పుడెదో చాలా ఉబలాట పడుతున్నారు కాలేజీలు పెట్టాలని· వారికి లాభాలు రావు, నష్టాలు వస్తాయి· వారు ఇంత దూరం పోయి ఫీజులు గురించి వెనుకకుపోయారు· సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది· స్వంత హాస్పిటల్ ఉంటే రు· 1,20,000/-లు మెరిట్ ఉన్నా పేమెంట్ చేయవచ్చని 5 మెంబర్స్ బెంచ్ తీర్పు ఇవ్వడం జరిగింది· You are not empowered to restrict anything. 50% seats are free and the rest are guided by the Supreme Court directions, i.e., according to the merit and according to payment. అయినా వీరికి ఏదయినా ఉంటే You say that there is desirability, you say there is essentiality. Have discussions with all party leaders. ఫీజిటిలిటీ ఉన్న తరువాత వారిని పిలిచి ~~ఆంధ్రప్రదేశంలో~~ ఎక్కడెక్కడ మెడికల్ కాలేజీలు పెట్టారో ఇంక్లూడింగ్ అనంతపురం డిస్క్లోజ్ చేయమనండి· అందరి అభిప్రాయం ప్రకారం చేయమనండి· వీరు కాలేజ్ పెట్టడానికి వీలు లేదు· Nobody can set up colleges according to the Central Act. Already the judgement of the Supreme Court is there. వారు బాగా విజిట్స్ చేస్తూ ఉంటారు· ఈవిషయం చెబుదామని అనుకున్నాను· యాక్ట్, జడ్జిమెంట్ కాపీ ఇవ్వాలనుకున్నాను· ఇప్పుడు ఒక కాపీని పంపిస్తాను·

శ్రీ ఎన్· వందిబాబునాయుడు:– అధ్యక్ష, ఇప్పుడు నాగేశ్వరరావుగారు అన్ని వివరాలతో బ్రీఫ్డ్ చెప్పారు· నేను అనంతపురం జిల్లా, ఇతర జిల్లాలకు వెళ్లినప్పుడు చూస్తూ ఉంటాను· మన రాష్ట్రం నుండి ఈ రోజు చాలా మంది మెడిసిన్ చదవడం కోసం వేరే రాష్ట్రాలకు వెళుతున్నారు· అక్కడ సీట్లు పొందడానికి కష్టపడుతున్నారు· ఈనాడు 30 లక్షల రూపాయలు ఇచ్చినా సీట్లు రాని పరిస్థితి ఉంది· అందుకే నేను ఆలోచించాను· ఎటువంటి అవకతవకలకు స్కోప్ ఇవ్వకుండా ఫూల్ప్రూఫ్గా నో లాస్ నో ప్రాఫిట్ క్రింద నడిపిస్తే మనకు బాగుంటుందని నేను ఒక ఐడియా వేయడం జరిగింది· అనంతపురం జిల్లాలో ఆనాడు నేను కమిట్ అయినప్పటి నుండి ఇది పెండింగ్లో ఉంది· వచ్చే అకడమిక్ ఇయర్ నుండి ఇస్తామని చెప్పడం జిగింది· నిజామాబాద్లో ఎప్పటినుండో అడుగుతున్నారు· ఇంతవరకూ ఫుల్ఫిల్ చేయలేదు· నెల్లూరులో ఇలాంటి డిమాండే ఉంది· అంతేకాకుండా ఆలోచించినట్లయితే ఒక్కొక్క డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్లో హాస్పిటల్ ఏర్పాటు చేస్తే, ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది, విద్యార్థులకు చదువుకునేందుకు అవకాశం ఉంటుంది· మన రాష్ట్రంలో డెంటర్ కాలేజీలు చాలా తక్కువగా ఉన్నాయి· అందుకు కూడా నేను ఆలోచించాను, ఓరల్గా అనుకున్నాము· ఆ కలెక్టర్ ఇనీషియేట్ తీసుకొని కాన్స్ట్రక్షన్

ఫ్లేమ్ చేయడం జరిగింది· అది ఫైనల్ కాదు· వీరందరితో మాట్లాడి ఏ విధంగా ఉంటే బాగుంటుందో ఆ విధంగా ఫూల్‌ప్రూఫ్‌గా చేయగలుగుతాము· అన్ని విషయాలు చర్చించుకున్న తరువాత, ఇప్పుడు నాగేశ్వరరావు పంపించిన యాక్ట్ దృష్టిలో పెట్టుకొని ఫైనల్‌గా డెసిషన్ తీసుకోవడం జరుగుతుంది· వచ్చే విద్యా సంవత్సరంలో కనీసం మన రాష్ట్రంలో 3 ప్రాంతాలకు మూడు మెడికల్ కాలేజీలు ప్రారంభం చేయాలనే అద్దేశ్యంలో ప్రభుత్వం ఉందని, దానికిగాను అందరిని పిలిపించి ఫైనలైజ్ చేయడం జరుగుతుందని తెలుపుతున్నాను·

శ్రీ జె సి దివాకరరెడ్డి.– అధ్యక్షా, తమ ద్వారా కోరేదేమంటే, అనంతపురంలో స్థాపించే కళాశాల విషయంలో ఒక్కొక్కరు ఒక్కో విషయం చెబుతున్నారు· వారు ఎవరు ఎన్ని చెప్పినా ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట ఫైనల్‌గా తీసుకోవడం జరుగుతుంది· కలెక్టర్‌గారు ఈనాడు పేపర్‌ద్వారా తమ అభిప్రాయాన్ని తెలిపారు· జిల్లా పరిషత్ సమీక్షా మండలిలో మాట్లాడుతూ అనంతపురంలో స్థాపించే కళాశాల దాదాపు ప్రైవేట్ కళాశాల అని కలెక్టర్ అన్నారు· రెండవ విషయం మా అందరికి అనంతపురంలో కళాశాల కావాలని ఉంది, దానిలో ఎవరికీ అభిప్రాయం లేదు· అనంతపురం జిల్లా కలెక్టర్, కమిటీ మెంబర్స్ ఆమోదించిన బైలాస్ వీరు ఇస్తే అది నూరు శాతం ప్రైవేట్ కళాశాల అవుతుంది, దీనిలో చాలా స్పష్టంగా వ్రాశారు· ఈ పరిస్థితి లైఫ్ లాంగ్ అవుతుంది· If any vacancy arises, only those people will elect another Member. ఆ రకంగా కాకుండా ప్రభుత్వానికి ఈ బైలాస్‌లో ఎక్కడా 'సే' అనే మాట లేదు· ప్రభుత్వానికి అధిపత్యం ఉండాలి· ప్రజలకు ఉండాలి· మాకేమి అభ్యంతరం లేదు· మేము వ్యక్తుల గురించి మాట్లాడడం లేదు· ఈ రకంగా కాకుండా ప్రభుత్వ అధిపత్యం ఉండేటట్లుగా 15 శాతం ఎన్·ఆర్·ఐస్‌కి సీట్లు ఉన్నాయని ఎడ్యుకేషనల్ డైరెక్టర్ చెప్పారు· ముఖ్య
1·40 మంత్రిగారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· ఈ రోజు మన రాష్ట్రములో
మ్ము· ఉన్న కాలేజీలలో ఎన్·ఆర్·ఐ·లకు సీట్లు ఉన్నాయి· ఎన్·ఆర్·ఐ·లతో సీట్స్ భర్తీ కానీ సందర్భంలో ఆ సీట్లు మేనేజ్‌మెంట్ క్రిందకు వెళతాయి· వారు ఆ సీట్లు ఇచ్చి విద్యార్థుల దగ్గర నుంచి ఒకటి, రెండు లక్షల రూపాయలు తీసుకొంటున్నారు· ఆ రకంగా కాకుండా ఫూల్‌ప్రూఫ్‌గా చేయడానికి వీలు ఉంటుందా?

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పాను· కలెక్టర్‌గారు బై లాస్ ని ఫ్లేమ్ చేసినప్పటికీ, ఫైనల్‌గా వారితో మాట్లాడి తిరిగి బై లాస్ ఫ్లేమ్ చేసినవే యింప్లిమెంట్ అవుతాయి· రూల్ పెట్టుకొని నార్మ్స్ ప్రకారమే చేస్తాము· ఎవరికీ అనుమానాలు వద్దు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చదువుతారు·

ముఖ్యమంత్రిగారి ప్రకటనలు

(1) పల్స్ పోలియో ఇమ్యునైజేషను కార్యక్రమాన్ని అమలు పరచే విషయమై:

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మన దేశంలోను, రాష్ట్రంలోను పోలియో కేసులు ఇంకా నమోదు అవుతూవుండడం ఎంతో విచారించదగిన విషయం· 1994లో, ప్రపంచంలో పోలియో వ్యాధి సోకిన కేసులలో 60 శాతం కేసులు భారతదేశంలోనే నమోదయ్యాయి· దేశం అంతటా పోలియో వ్యాధిని నిర్మూలించడానికి 1995, డిసెంబరు 9వ తేదీన, 1996, జనవరి 20వ తేదీన దేశమంతటా పల్స్ పోలియో ఇమ్యునైజేషను కార్యక్రమాన్ని అమలు పరచడమవుతున్నది· మూడు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ రెండు రోజులలో ఓరల్ పోలియో వ్యాక్సిన్‌ను ఇవ్వడమవుతుంది· ఈ రెండు రొజులలో దేశంలోని 75 మిలియన్ల పిల్లలకు, మన రాష్ట్రంలోని 6 మిలియన్ల పిల్లలకు ఓరల్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడమవుతుందని అంచనా·

రాష్ట్రంలో నెలకొల్పుతున్న 45,000 ఇమ్యునైజేషను కేంద్రాలలో కట్టుదిట్టమైన సమర్థవంతమైన సేవలందించడానికి రాష్ట్రప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది· మారుమూల ప్రాంతాలు, చెంచులనివాస ప్రాంతాలలోని పిల్లలకు ఓరల్ పోలియో చుక్కలు వేసేందుకు సంచార బృందాలను ఏర్పాటు చేయడం ద్వారాగాని ఒక మధ్యస్థ ప్రాంతానికి తల్లులను, పిల్లలను, రప్పించడం ద్వారాగాని ప్రత్యేక సౌకర్యాలను కల్పించడమయింది· ప్రయాణాలలో వున్న పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసేటట్లు చూడడానికి పెద్ద పెద్ద రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు, ఓడరేవులలో ఇమ్యునైజేషను కేంద్రాలను నెలకొల్పడమవుతున్నది· ఎంపిక చేసిన సుదూర ప్రాంతాల రైళ్లలోని భోగీలలో పోలియో చుక్కలు వేసేందుకు రైల్వే వైద్యాధికారులు ఏర్పాట్లు చేసారు· ఈ రెండు రోజులలో రాష్ట్రంలోని ఆసుపత్రులు, నర్సింగ్ హోంలన్నింటిలో పిల్లలకు ఓరల్ పోలియో వ్యాక్సిన్ వేయడానికి కూడా ఏర్పాట్లు చేయడమయింది·

పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ రోజులలో సేవలను అందించడానికి, 2 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను, అంతకు సమానమైన లేదా అంతకంటె ఎక్కువ మంది వాలంటీర్లను పంపడం జరుగుతున్నది· జాతీయ అశయం కోసం, ఈ రెండు రోజులలో టి·ఎ· లేదా డి·ఎ·లను క్లెయిము చేయకుండా, సేవలను అందించవలసిందిగా యన్·జి·ఓ·ల సంఘం, తమ సభ్యులందరిని కోరింది· సిబ్బందిని, సామాగ్రిని తరలించడానికి సుమారు 5,500 వాహనాలను వినియోగించడం జరుగుతుంది· ఓరల్ పోలియో వ్యాక్సిన్ శీతలీకరణను నిర్వహించి, దాని పొటెన్సీ కొనసాగేటట్లు చూడడానికి విస్తృతమయిన ఏర్పాట్లు చేయడమయింది· ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరచేటట్లు చూడడానికి జిల్లా పర్యవేక్షణ అధికారులుగా ప్రభుత్వ కార్యదర్శి స్థాయిలోని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది·

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, పిల్లలందరూ, పొల్గొనేటట్లు చూడడానికి వీలుగా, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు 1995, డిసెంబరు 9వ తేదీ, 1996,

ముఖ్యమంత్రిగారి ప్రకటనలు: (1) పల్స్ పోలియో ఇమ్యునైజేషను కార్యక్రమాన్ని అమలు పరచే విషయమై·

జనవరి 20వ తేదీలను సెలవు దినాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది· దీనికి అదనంగా, ఈ రెండు రోజులలో తల్లులు తమ పిల్లలను ఇమునైజేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లడానికి వీలుగా, 1974, ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీలు, దుకాణాలు (జతీయ పండుగలు, ఇతర సెలవు దినాలు) చట్టం క్రింద, అన్ని ఫ్యాక్టరీలు, దుకాణాలు, సంస్థలలో పనిచేస్తూ 3 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులు అందరికీ ఈ రెండు రోజులను వేతనంతోకూడిన సెలవు రోజులుగా ప్రకటించడమయింది·

భారతీయ, వైద్య సంఘం, ప్రయివేటు నర్సింగ్ హోంల సంఘం పిడియాట్రీషియన్ల అకాడమీ, రోటరీ క్లబ్బు, లయన్స్ క్లబ్బు, అసోసియోషన్స్ ఆఫ్ ప్రొఫెషనల్స్, బ్యాంకులు, ట్రేడ్‌యూనియన్లు, ఉద్యోగుల సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, మహిళా సంఘాలు, డ్వాక్రా గ్రూపులు, ఇతర కమ్యునిటీ లీడర్‌షిప్ గ్రూప్‌ల వంటి సంస్థలన్నీ కూడా రాష్ట్రంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో మరుకుగా పాల్గొంటున్నాయి· ఈ కార్యక్రమం కోసం, అనేక మంది పారిశ్రామిక వేత్తలు, తత్వవేత్తలు ప్రజలలో జాగృతిని కల్పించేందుకు, ప్రజలను సమీకరించేందుకు ఉదారంగా విరాళాలను ఇచ్చారు·

రాష్ట్రంలో పోలియో వ్యాధిని నిర్మూలించాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది· 1995, డిసెంబరు 9వ తేదీ, 1996, జనవరి 20వ తేదీన జరిగే పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో మరుకుగాను, మనస్ఫూర్తిగాను పాల్గొని, ఈ రెండు రోజులలో ఇమ్యునైజేషన్ కేంద్రాలకు 3 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలందరినీ తీసుకు వెళ్లవలసిందిగా, ఈ సభలోని ప్రతి ఒక్క సభ్యుడ్ని నేను కోరుతున్నాను· పోలియో నిర్మూలన లక్ష్యాన్ని సాధించాలంటే, ప్రజాప్రతినిధులు చిత్త శుద్ధితో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిన అవసరం ఎంతయినా ఉంది·

మిస్టర్ డెప్యుటీ స్పీకర్:– ముఖ్యమంత్రిగారు మరో స్టేట్‌మెంట్ చదువుతారు·

2· మహిళలకు రిజర్వేషను కల్పించే విషయంపై·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నిన్న నేను ఫేర్ ప్రైస్ షాప్స్ విషయంలో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చెప్పాను· ఈ ప్రభుత్వం మహిళలకు కొన్ని పాలసీలు తీసుకుకొంటోంది· దాని పైన డెసిషన్స్ తీసుకొంటున్నాము· ఈ సందర్భంగా ఈ రోజు మరో స్టేట్‌మెంట్ చదువుతాను· దీంట్లో రెండు తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతోంది· దీనిని మీరు ఎగ్జామిన్ చేయాలని కోరుతున్నాను·

మన దేశజనాభాలో మహిళలు దాదాపు సగభాగం ఉన్నారు. కానీ, చాలాకాలంగా వారిని ఉపేక్షించడం జరిగింది. మానవ వనరులలో దాదాపుగా సగభాగం ఉన్న శ్రీ శక్తిని వినియోగించుకోకుండా సంపూర్ణ దేశాభివృద్ధి సాధ్యంకాదు. మహిళల ఆర్థికాభివృద్ధి ద్వారానే వారికి సామాజిక భద్రతను, సమానత్వాన్ని సమకూర్చగలమని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. శారీరక, విద్యావిషయాల్లో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోరు. అయినప్పటికి చాలాకాలంగా వారు మానసికంగా అణచివేతకు గురై వున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఆర్థికాభివృద్ధిద్వారా మహిళలకు అధికారమివ్వాలనే లక్ష్యసాధనకోసం అనేక చర్యలు తీసుకున్నది. ఆదిశలో, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలోని అన్ని ఉద్యోగాలలో మహిళలకు 30 శాతం రిజర్వేషనును కల్పిస్తూ ఇటీవలనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

అధికార నిర్వహణలో స్త్రీలు కూడా పాల్గొనాలనే లక్ష్యసాధనకు, నిర్ణయాలు తీసుకునేటప్పుడు అన్ని స్థాయిలలో మహిళలు అధికంగా పాల్గొనేటట్లు చేయాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఉదాహరణకు, అఖిలభారత స్థాయిలో 1992 నాటికి ఐ.ఎ.ఎస్. అధికారులలో కేవలం 8.93 శాతం మహిళలు, ఐ.పి.ఎస్. అధికారులలో 1.8 శాతం మహిళలు ఉన్నారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభదృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న 324 మంది ఐ.ఎ.ఎస్. అధికారులలో కేవలం 29 మంది, 170 మంది ఐ.పి.ఎస్. అధికారులలో 5గురు మహిళా అధికారులు ఉన్నారు. అఖిలభారత సర్వీసుల అధికారుల రిక్రూట్‌మెంటు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. అన్ని అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసులు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పదవులలో 33 1/3 శాతం పదవులను మహిళలకు రిజర్వు చేసే విధంగా సంబంధిత కేంద్ర చట్టాలు, నియమావళిలో నిబంధనలు చేసేందుకై కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని ప్రభుత్వం భావిస్తున్నది.

రాజకీయ ప్రక్రియలో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. కానీ, చాలా సంవత్సరాలుగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మహిళల సంఖ్య పెరగలేదు. మహిళా అభ్యర్థులను పోటీలో ఉంచడానికి రాజకీయ పార్టీలకు ధైర్యం లేదు. ఉదాహరణకు, మన శాసనసభలో మహిళా శాసనసభ్యులు 3 శాతం కంటె తక్కువగా ఉన్నారు. అందుచేత, పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభల్లోను మహిళలకు రిజర్వేషను కల్పించడం అవసరమని భావిస్తున్నాను. ఇందుకోసం రాజ్యాంగానికి మరియు సంబంధిత చట్టపరమైన శాసనాలకు కేంద్ర ప్రభుత్వం తగు సవరణలను చేయాల్సి వుంది. మన దేశంలోని స్త్రీజనానికి రాజకీయాధికారాలను సంక్రమింపజేసే ప్రక్రియలో ఈ రిజర్వేషను సదుపాయం మంచి ప్రభావం కలిగి ఉంటుంది. తదనుగుణంగా, నేను ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెడుతున్నాను..

1. అఖిలభారత సర్వీసులు, కేంద్ర ప్రభుత్వ సర్వీసులు మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగాల్లో మహిళలకు 33 1/3 శాతం మేరకు రిజర్వేషను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసేందుకు ఈ సభ తీర్మానిస్తున్నది.

2· పార్లమెంటు ఉభయ సభల్లోను మరియు అన్ని రాష్ట్ర శాసనసభల్లోను నేరు ఎన్నిక ద్వారా భర్తీ అయ్యే మొత్తం సీట్లలో 33 1/3 శాతానికి తక్కువ కాని సీట్లను మహిళలకు రిజర్వు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఈ సభ తీర్మానిస్తున్నది·

1·50 మ· | శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– 50 శాతం పెట్టండి· ఏముంది కోరడమే కదా?

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– మీ అందరూ కోరితే, ఒప్పుకుంటాము అంటే నాకేమీ అభ్యంతరం లేదు·

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయి 100 రోజులు కాబోతున్నది· అయినా పెట్టుబడి లేకుండా వారు బాగా పబ్లిసిటీ తీసుకుంటున్నారు· ఈ రోజు టి·డి·పిలో ఎందుకు ముసలం వచ్చింది? ఎన్·టి· రామారావుగారు అక్కడ లక్ష్మీ పార్వతిని ఎక్కడ, ముఖ్యమంత్రిని చేస్తారోనని·

(అంతరాయం)

జనాభాలో 50 శాతం వున్న మహిళలు, ఇక్కడ ఈ సభలో 50 శాతం మహిళలు లేరు· కనుక మహిళను ముఖ్యమంత్రిని చేసినా సంతోషమే· అసలు ఇప్పుడు యిక్కడ వున్న స్త్రీలందరినీ మంత్రులను చేయండి· తరువాత దాకా ఎందుకు· అలాచేస్తే, ఈ రిజర్వేషను కార్యక్రమం యిక్కడే అమలు జరిపినట్లు వుంటుంది· ముఖ్యమంత్రిగారు రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ విధానం అవలంభిస్తున్నట్లుగా వుంది· ఎన్·టి·ఆర్ గారిని మరిపించాలన్న లక్ష్యంతో వారు యివన్నీ చేస్తున్నారు· వీరు ఎన్·టి·ఆర్‌గారిని మరపించేందుకు కాంగ్రెసు పార్టీని మరపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు· అయితే కాంగ్రెసు పార్టీది 100 సంవత్సరాల చరిత్ర·

(అంతరాయం)

ఇవన్నీ పార్లమెంటు ఎలక్షన్స్ ముందుగా చేసే జిమ్మిక్స్ మాత్రమే· మేము చౌక ధరల దుకాణాల గూర్చి చర్చించడానికి సిద్ధంగా వున్నాము· మీరు ఎలక్షన్స్‌కోసం అన్నీ చేస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు· మీకు చిత్తశుద్ధిలేదు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాసాగర రావుగారిని చెప్పనీయండి· వారు ముందుగా పరిశీషను అడిగారు·

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– ముఖ్యమంత్రిగారు ఒక తీర్మానాన్ని చదివి వినిపించారు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:– అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరందరూ దీనిని యునానిమస్‌గా పాస్ చేసేందుకు ఒప్పుకున్నట్లేనా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– అధ్యక్షా, యిది ఆబ్జెక్టివ్ టెస్ట్‌గా కాకుండా, సర్వేసులో చట్టాల గూర్చి చూసి పర్సెంటేజ్ యిచ్చి, పూర్తిగా పరిశీలించేందుకు చర్చించాలి. అలా చర్చించేందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు 33 1/3 శాతం అన్నారు దీనిని ఏవిధంగా యిస్తున్నారు. బాపిరాజుగారన్నట్లు ప్రజల వద్దకు పాలన...

(అంతరాయం)

మహిళలకు సమాన హక్కులు అంటున్నారు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే ఈ విధానం గూర్చి విశ్లేషిస్తే, వివరిస్తే బాగుంటుంది. తీర్మానం 1, 2 అంటూ చెప్పారు. ఇదేమన్నా ఆబ్జెక్టివ్ టెస్టా? ఎం.సెట్ పరీక్షా? దీని గూర్చి రేపు చర్చ పెట్టండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నాకు ఎటువంటి అబ్జక్షన్ లేదు. రేపు ఉదయం చర్చించుదాము. Yes, agreed.

శ్రీ వి. నాగేశ్వర రావు:– ఎజండాలో వుంది.

శ్రీ వి. పురుషోత్తమ రావు:– ఇది ప్రాముఖ్యత వహించిన విషయం. ఈ విషయంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అందుకే కావలసినంత టైము యివ్వాలి. ఆదరాబాదరాగా చేయవద్దు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నేను చెప్పేదేమంటే. ఈ విషయం మనం ఈ సెషన్‌లోనే తీసుకుందాము. జనార్ధన్ రెడ్డిగారు యిది ఎన్నికలకోసం చేస్తున్నాం. అన్నారు. దీనికి మునుపు కూడా మేము చిత్త శుద్ధితోనే చేస్తున్నాం. మీరు ఆలోచించండి. ఇదివరకు ఎప్పుడూ ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషను స్త్రీలకొరకు అమలు జరుపలేదు. మేము ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషను అమలు జరుపనున్నాం. ఈ విధానం కాంగ్రెసు పార్టీవున్నప్పుడు కానీ, 8 నెలల రామారావుగారి పరిపాలనలోగానీ లేదు. ఇప్పుడు ఆర్.టి.సిలో, పోలీసు డిపార్టుమెంటులోను 30 శాతం లేడీస్‌కు రిజర్వేషను కల్పించడం

జరుగుతోంది· ఎక్కడైనా బ్యాక్‌లాగ్ వుంటే కూడా, వాటినే ఫిలప్ చేయడం జరుగుతుంది· ఫేర్ ప్రైస్ షాప్స్‌లో వాజ్‌మెంట్ వున్నట్లయితే అదే కుటుంబానికి చెంది బినామీ పేరుతో వున్నట్లు అవుతుంది· అందువల్ల జీనియస్‌గా వచ్చే ఆడవారికి యివ్వడం చేస్తే బాగుంటుంది· మనం ఈ విమెన్ పాలసీని ఉపయోగించుకోవాలని చెపుతున్నాను· 50 శాతం పాపులేషన్ వున్న వీరి శక్తిని మనం ఉపయోగించుకోవాలంటే వీరికి 33 శాతం రిజర్వేషను ఖచ్చితంగా యివ్వాలి· మీరన్నది నిజమే· మీరు కూడా ఈ పాలసీని కేంద్రంలో పెట్టమని చెప్పండి· మీకూ లాభం వస్తుంది· ఎన్నికలకు మనం పాలసీలు చేస్తాము· ఎన్నికలకు ముందు మానిఫెస్టో ద్వారా సిద్ధాంతాలను పార్టీలు చెపుతాయి· ఎన్నికలు అయిన తరువాత ఆ సిద్ధాంతాలను అమలు జరుపుతాము· మరి మా పాలసీనే మీరు కూడా అక్కడ కేంద్రంలో అడాప్ట్ చేయండి· ఆల్ ఇండియాలో మీరు చేయండి· లాభం పొందండి·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్ రెడ్డి:– మీరు గతంలో కాంగ్రెసు ప్రభుత్వం చేయలేదు ఎన్·టి· రామరావు ముఖ్యమంత్రిగా వున్నా చేయలేదు అంటున్నారు· మీరు ఈ విధంగా ప్రజలవద్దకు పాలన అంటూ, ఎన్నికలకోసం ప్రజలలోకి పోతున్నారు· యిది కూడా ఒక విధంగా ఎన్నికల మ్యానిఫెస్టోనే· ఈరోజు మీలో కలహాల అనంతరం ఈ టి·డి·పి· ప్రభుత్వం వచ్చింది· అసలు నిజంగా మీకు చిత్తశుద్ధి వుంటే ముందు ఈ అసెంబ్లీని డిసాల్వ్ చేసి ప్రజలలోకి వెళ్లండి· అసెంబ్లీని డిసాల్వ్ చేయండి·

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వర రావు:– ఏప్రెల్ నెలలో పార్లమెంటు ఎన్నికలు ఉన్నాయి·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– నిజమే ఎన్నికలు ఉన్నాయి· ఎన్నికల తరువాత ఎవరు ఏమిటి అన్నది తేలుతుంది· అప్పుడు నేను చేదును·

(అంతరాయం)

Mr. Deputy Speaker:- All papers are deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Amendment to the A.P. Public Service Commission Regulations, 1963 issued in G.O.Ms.No. 101, G.A. (Ser.A) Dept., dt. 28.3.95 are required under proviso to clause (5) of Art. 320 of the Constitution of India.

2. A copy of the amendment issued to A.P. Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1989, vide G.O.Ms.No. 514, G.A.. (Ser C.) Dept., dt. 15.10.1994 and Statement of Reasons as required under sub-section (2) of Section 10 of the A.P. Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31.3.1995, No. 1 (Commercial), Government of Andhra Pradesh, as required under Clause (2) of Art. 151 of the Constitution of India; and

4. A copy of the Consolidated Account and Review of the Audit Reports of Panchayat Samithis, Mandal Praja Parishads and Zilla Praja Parishads for the year 1987-88, as required under Section 36(4) and 65 of the A.P. Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika Abhivrudhi Sameeksha Mandals Act, 1986.

ప్రభుత్వ బిల్లు:
1995 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (రెండవ సవరణ) బిల్లు·

Mr. Dy.Speaker:- I request the Minister for Panchayat Raj to move the motion for leave to introduce the A.P. Panchayat Raj (Second Amendment) Bill, 1995.

Sri K. Vidyadhara Rao (Minister for Panchayat Raj and Rural Development):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1995".

Mr. Dy.Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Second Amendment) Bill, 1995.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

2.00 మ· Mr. Dy.Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m. tommorrow.

(The House was adjourned at 2.01 p.m. to meet on 8.12.1995 at 8.30 a.m.)

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-I)

BOGUS HANDLOOM WEAVERS CO-OPERATIVE SOCIETIES

121-

552(P)-Q- Sarvasri N. Raghava Reddy, B. Venkateswara Rao P. Ramaiah, J. Venkaiah and N. Narasimha Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government is aware of the existance of several bogus Handloom Weavers Co-operative Societies in Chittoor District;

(b) if so, whether any enquiry has conducted to weedout them;

(c) whether the Government is aware of accumulation of huge stocks with Narayanavanam Handloom Weavers Co-operative Society at Narayanavanam and the Lakshmi Handloom Weavers Co-operative Society, Srikalahasthi; and

(d) if so, the steps taken to clear their stocks?

A-

(a) There are allegations of bogus memberships in certain Handloom Weavers Co-operative Societies in the district.

